ప్రజాశక్తి
శనివారం 2 ఆగస్టు 2025
5
శ్రీకాకుళం

నేడు కలెక్టరేట్ వద్ద ఫ్యాప్టో ధర్నా

ప్రజాశక్తి - శ్రీకాకుళం సిటీ

విద్యారంగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోరుతూ కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించనున్నట్లు ఫ్యాప్టో నాయకులు తెలిపారు. ఈ ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఫ్యాప్టో సంఘాల సమావేశాన్ని శుక్రవారం నిర్వహించిన అనంతరం ఇన్‌ఛార్జి డిఇఒ శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేశారు. ఉపాధ్యాయులను బోధనేతర పనులకు కేటాయించకూడదని కోరారు. 12వ పిఆర్‌సితో పాటు మధ్యంతర భృతి 30శాతం ప్రకటించాలన్నారు. కారుణ్య నియామకాల జాప్యంపై లేకుండా చేపట్టాలని, సిపిఎస్ రద్దు, పెండింగ్ బకాయిలు వెంటనే చెల్లించాలని కోరారు. 18 డిమాండ్లపై ధర్నా చేపడుతున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఫ్యాప్టో నాయకులు తంగి మురళీ, పప్పల రాజశేఖర్, పైడి కాశీవిశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

సహజ వనరుల సద్వినియోగంతో సమగ్రాభివృద్ధి

- రౌండ్‌టేబుల్ సమావేశంలో అభిప్రాయపడ్డ వక్తలు
- ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ ప్రత్యేక సంచిక ఆవిష్కరణ

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి, సిటీ

సహజ వనరుల సద్వినియోగంతో జిల్లా సమగ్రాభివృద్ధి చెందుతుందని వక్తలు అభిప్రాయపడ్డారు. ప్రజాశక్తి 45వ వార్షికోత్సవం సందర్భంగా నగరంలోని ఎన్‌జిఒ హోంలో శుక్రవారం నిర్వహించిన 'జిల్లా సమగ్రాభివృద్ధి - అవకాశాలు' అంశంపై రౌండ్‌టేబుల్ సమావేశంలో పలు రాజకీయ పార్టీల నాయకులు, వర్తక, వాణిజ్య, ప్రజా, ఉద్యోగసంఘాల నాయకులు మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రజాశక్తి 45 వార్షికోత్సవ ప్రత్యేక సంచికను ఆవిష్కరించారు. సభాధ్యక్షులు, ప్రజాశక్తి మేనేజర్ పి.కామినాయుడు మాట్లాడుతూ ప్రజాశక్తి చేపడుతున్న సామాజిక సేవా కార్యక్రమాలను వివరించారు. సామాజిక బాధ్యతలో భాగంగానే జిల్లా సమగ్రాభివృద్ధిపై చర్చా కార్యక్రమం నిర్వహించామన్నారు. డెస్క్ ఇన్‌ఛార్జి జి.లక్ష్మణరావు స్వాగతం పలకగా, యాడ్స్ ఇన్‌ఛార్జి టి.బుజ్జిబాబు వందన సమర్పణ చేశారు. సమావేశంలో పలు ప్రజా, రైతు, ఉద్యోగ, పెన్షనర్ల సంఘాల నాయకులు కె.మోహనరావు, కొత్తకోట అప్పారావు, ఎం.గోవర్ధనరావు, ఎం.ఆదినారాయణమూర్తి, ప్రజాశక్తి సమన్వయ కమిటీ సభ్యులు ఎ.సోమశేఖర్, టి.భీమారావు, ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ ప్రత్యేక సంచికను ఆవిష్కరిస్తున్న పలు రాజకీయ పార్టీల, సంఘాల నాయకులు

రాజకీయ చైతన్యం ఉన్నా అభివృద్ధిలో వెనుకబాటు



రాజకీయంగా అత్యంత చైతన్యం కలిగి, పోరాటాల పురిటిగడ్డగా ఉన్న అభివృద్ధిలో వెనుకబడి ఉన్నామని చెప్పక తప్పదు. పైడిభీమవరం మినహా జిల్లాలో ఎక్కడా పరిశ్రమల్లేవు. జిల్లాలో ఇప్పుడిప్పుడే మూలపేట పోర్టు సెప్టెంబరులో షిప్ ట్రయల్ వేసే అవకాశం ఉంది. భోగాపురంలో ఎయిర్‌పోర్టు పనులు శరవేగంగా సాగుతున్నాయని, ఇవన్నీ పూర్తయితే జిల్లా రూపురేఖలు మారుతాయి. మత్స్యకారుల్లో వలసల నివారణకు మినీ జెట్టి ఫిష్ లాండింగ్ సెంటర్ ఏర్పాటుకు ఆలోచన చేస్తున్నాం. గోవా షిప్‌యార్డు సహకారంతో గార మండలం తోనంగి షిప్ బ్రేకింగ్ యూనిట్ నెలకొలిపే ప్రతిపాదన ఉంది. పర్యాటకరంగం పరంగా జిల్లాను అభివృద్ధి చేయడానికి ఉన్న అవకాశాలను ప్రభుత్వం పరిశీలిస్తోంది. అందరి సహకారంతో జిల్లా సమగ్రాభివృద్ధి కృషి చేస్తాను. ప్రజాశక్తి విలువలు కలిగిన పత్రిక అని, దాన్ని కాపాడుకుంటూ 45 ఏళ్లుగా తన పయనం కొనసాగిస్తోంది. ఈ సందర్భంగా ప్రజాశక్తి దినపత్రిక ఉద్యోగులకు సిబ్బందికి ఆయన శుభాకాంక్షలు.

- గొండు శంకర్,
శ్రీకాకుళం ఎమ్మెల్యే

నదీ జలాలను ఉపయోగించుకుంటే సమగ్రాభివృద్ధి

జిల్లాలో నదీ జలాలను సద్వినియోగం చేసుకుంటే సమగ్రాభివృద్ధి సాధ్యపడుతుంది. వంశధార, నాగావళి, బాహుదా, మహేంద్రతనయ నదీ జలాలను వాడుకుంటే రూ.15 వేల కోట్ల ఆదాయం వస్తుంది. ప్రజల ఆదాయం పెరిగితే పరిశ్రమలు, వాటి ద్వారా ఉపాధి లభించి వలసల నిర్మూలన సాధ్యపడుతుంది. ప్రజలకు ఉపయోగపడే ప్రాజెక్టులను నిర్మించకుండా కార్పొరేట్లకు భూములను కట్టబెట్టే కార్గో ఎయిర్‌పోర్టులను నిర్మిస్తున్నారు. పోర్టులు, ఎయిర్‌పోర్టులు వస్తే ఉద్యోగాలు వస్తాయని భ్రమలు కల్పిస్తున్నారు. కొవ్వాడ అణు విద్యుత్కేంద్రం, వంశధార ప్రాజెక్టు నిర్మాణంతో నిరాశ్రయులైన వారిలో ఎంతమందికి ఉద్యోగాలు ఇచ్చారో చెప్పాలి.

- డి.గోవిందరావు,
సిపిఎం జిల్లా కార్యదర్శి

అభివృద్ధికి ఉమ్మడి కృషి అవసరం



జిల్లాలో అన్నిరకాల వనరులున్నా వెనుకబాటుతనం ఉంది. సుదీర్ఘ సముద్రతీరం ఉంది. ఉద్దానం ప్రాంతంలో పీచు, కొబ్బరి పరిశ్రమలు ఏర్పాటు చేస్తే అభివృద్ధికి ఆస్కారం కలుగుతుంది. ప్రభుత్వాలు, ప్రజాప్రతినిధులు వారి వెసులుబాటు మేరకు అభివృద్ధికి కృషి చేస్తున్నా అది చాలదు. జిల్లా అభివృద్ధికి అంతా ఉమ్మడిగా కృషి చేయాలి. జిల్లా ప్రగతిపై ప్రజాశక్తి రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించడం అభినందనీయం.

- హనుమంతు సాయిరాం,
ఎన్‌జిఒ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు

వనరుల వినియోగంతో వలసల నివారణ

స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు గడుస్తున్నా జిల్లా వెనుకబడి ఉంది. జిల్లాలో ఉన్న వనరులను ఉపయోగించుకుంటే వలసలు వెళ్లాల్సిన అవసరం ఉండదు. ప్రాజెక్టులకు నిధులు కేటాయించి వాటిని సకాలంలో పూర్తి చేయాలి.

- పిసిని చంద్రమోహన్,
జనసేన ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు

జిల్లా వెనుకబాటుకు పాలకులే కారణం



జిల్లాలో సమృద్ధిగా వనరులున్నా, వెనుకబడి ఉందంటే అది పాలకుల వైఫల్యమే. రాష్ట్రంలోనే జిల్లా తలసరి ఆదాయం తక్కువ ఉన్న జిల్లాగా శ్రీకాకుళం ఉందంటే ఏం అభివృద్ధి జరిగిందో చెప్పనవసరం లేదు. నేటికీ గిరిజన ప్రాంతాల్లో నేటికీ సరైన రోడ్లు లేవు.

- చాపర వెంకటరమణ, సిపిఐ జిల్లా కార్యదర్శి

ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు

జిల్లా అభివృద్ధిలో ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు. గతంలో కాంగ్రెస్ పార్టీ హయాంలో తీసుకొచ్చిన సాగునీటి ప్రాజెక్టులు తప్ప కొత్తగా ఏమీ నిర్మించలేదు. కష్టపడి పనిచేసే మనుషులున్నా, వారికి తగిన ఉపాధి దొరక్క వలసలు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది.

- కె.వి.ఎల్.ఎస్ ఈశ్వరి, డిసిసి ఉపాధ్యక్షులు

అన్ని రంగాల్లోనూ వెనుకబాటే

వ్యవసాయం, పారిశ్రామిక రంగం, విద్య, వైద్యం ఇలా అన్ని రంగాల్లోనూ జిల్లా వెనుకబడి ఉంది. వంశధార ప్రాజెక్టు, రిమ్స్ మెడికల్ కళాశాల, ఎచ్చెర్లలో యూనివర్శిటీ ఏర్పాటు గతంలో కీ.శే వైఎస్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వచ్చినవే. కొత్తగా జిల్లాకు వచ్చినవి ఏమీ లేవు.

- రౌతు శంకరరావు, వైసిపి గ్రీవెన్స్ సెల్ జిల్లా అధ్యక్షులు

అభివృద్ధిలో నిర్మాణరంగం కీలకపాత్ర

ఒక ప్రాంతం అభివృద్ధి చెందాలంటే నిర్మాణరంగం అత్యంత కీలకం. ప్రభుత్వం ఇటీవల తీసుకున్న నిర్ణయాలతో నిర్మాణ రంగం జోరందుకునే అవకాశాలున్నాయి. జిల్లాలో పారిశ్రామికరంగం విస్తరించాలి. పర్యాటక రంగం కూడా అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉంది.

- కె.ఎన్.ఎస్.వి ప్రసాద్,
శ్రీకాకుళం జిల్లా వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ లైసెన్స్‌డ్ టెక్నికల్‌పర్సన్స్ ఆఫ్ ఎపి

అన్నీ ఉన్నా అభివృద్ధి లేకపోవడమే సమస్య

జిల్లాలో ఉద్యోగ, ఉపాధి అవకాశాల్లేక పేద కుటుంబాలు వలస వెళ్లిపోతున్నాయి. వలసల నియంత్రణకు అభివృద్ధి జరగడంతో పాటు ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడాలి. జిల్లాలో 193 కిలోమీటర్ల సముద్రతీరం, 176 కిలోమీటర్ల జాతీయ రహదారి విస్తరించి ఉన్నా అభివృద్ధిలో వెనుకబాటు ఈ ప్రాంతానికి ప్రధాన సమస్యగా మారింది.

- కొంక్యాన వేణుగోపాల్, ఎపిడబ్ల్యుజెఎఫ్ రాష్ట్ర కార్యదర్శి

పర్యాటకంగా అభివృద్ధి చెందాలి



జిల్లాలో ప్రముఖ ఆలయాలు ఉన్నాయి, 193 కిలోమీటర్ల సముద్రతీరం ఉంది. జిల్లాలో పర్యాటక అభివృద్ధికి అవకాశాలు మెండుగా ఉన్నాయి. పర్యాటక రంగంలో పెట్టుబడులు పెరిగితే ఉపాధి అవకాశాలు కలుగుతాయి.

- వరదా వెంకట ఆనంద్,
శ్రీకాకుళం హోటల్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు

పింఛన్ పంపిణీ చేస్తున్న మంత్రి అచ్చెన్నాయుడు

పెన్షన్ విధానంలో దేశానికే ఆదర్శం

జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కొండపల్లి శ్రీనివాస్

ప్రజాశక్తి - శ్రీకాకుళం రూరల్

దేశంలోనే అత్యుత్తమ పెన్షన్ విధానం రాష్ట్రంలో అమలవుతోందని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. మండలంలోని పాత్రునివలసలో కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎమ్మెల్యే గొండు శంకర్‌తో కలిసి శుక్రవారం ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రతి నెలా ఒకటో తేదీన పెన్షన్లు పంపిణీ చేస్తున్నామన్నారు. ప్రతి నియోజకవర్గానికి ఒక ఎంఎస్ఎంఇ పార్కు ఏర్పాటు చేసి రాష్ట్రాన్ని పరిశ్రమల్లో ముందువరుసలోకి తీసుకెళ్లాలన్నదే ముఖ్యమంత్రి లక్ష్యమన్నారు. ఇప్పటికే పింఛన్ పొందుతున్న భర్త మరణిస్తే, తదుపరి నెల నుంచే భార్యకు వితంతు పెన్షన్ మంజూరు చేస్తామన్నారు. ఎమ్మెల్యే గొండు శంకర్ మాట్లాడుతూ, గ్రామాన్ని మున్సిపాలిటీలో విలీనం చేయడంతో ఉపాధి హామీ పనులు తాత్కాలికంగా నిలిచినప్పటికీ, రూ.40 లక్షలు చొప్పున రెండు రోడ్లకు రూ.80 లక్షలు మంజూరు చేశామని చెప్పారు. కార్యక్రమంలో ఆర్‌డిఒ సాయి ప్రత్యూష, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ప్రసాదరావు, డిఆర్‌డిఎ పీడీ కిరణ్ కుమార్, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

గత ప్రభుత్వం తొలగించిన 1.20 లక్షల పింఛన్లు పునరుద్ధరణ

కోటబొమ్మాళి : గత ప్రభుత్వం 1.20 లక్షల మందికి వితంతు పింఛన్లు తొలగించిందని, కూటమి ప్రభుత్వం వాటిని పునరుద్ధరించిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. పలు కారణాలతో కొన్ని తిరస్కరణ అయ్యాయని, వాటిని పరిశీలించి అర్హత ఉన్న వారికి మంజూరు చేస్తామని చెప్పారు. మండలంలోని తులసిపేటలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.35 నుంచి ప్రారంభమైన పింఛను నేడు రూ.నాలుగు వేలు ఇస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిదన్నారు. ఈనెల రెండో తేదీన అన్నదాత సుఖీభవ, 15వ తేదీ నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తున్నామని తెలిపారు. సంక్షేమంతో పాటు అభివృద్ధిని సమాంతరంగా తీసుకెళ్తున్నామన్నారు. కార్యక్రమంలో ఆర్‌డిఒ ఎం.కృష్ణమూర్తి, పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు కింజరాపు హరిప్రసాద్, తహశీల్దార్ ఆర్.అప్పలరాజు, ఎంపిడిఒ ఫణీంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

'అక్షర ఆంధ్ర'ను విజయవంతం చేయాలి

శ్రీకాకుళం : జిల్లాలో అక్షరాస్యతా శాతం పెంపే లక్ష్యంగా అమలు చేస్తున్న అక్షర ఆంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. అధికారులతో శుక్రవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. జిల్లాలో 1,12,071 మంది నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చే విధంగా కార్యాచరణ రూపొందించామన్నారు. గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా 66 వేల మంది, ఉపాధి హామీ ద్వారా 36 వేల మంది, పట్టణాభివృద్ధి సంస్థ ద్వారా తొమ్మిది వేల మందికి వయోజన విద్య వాలంటీర్లను 1:10 నిష్పత్తిలో ఎంపిక చేయాలని సూచించారు. వారు స్థానిక అంగన్‌వాడీ కేంద్రాలు, సంఘాల భవనాల్లో అక్షరాస్యత తరగతులు నిర్వహించాల్సి ఉంటుందని చెప్పారు. జిల్లా స్థాయిలో జెడ్‌పి సిఇఒ, జిల్లా ప్రణాళిక అధికారి, గ్రామీణాభివృద్ధి పీడీ, డ్వామా పీడీ, పట్టణాభివృద్ధి సంస్థ పీడీ, జిల్లా విద్యాశాఖాధికారి, బాలల అభివృద్ధి సంస్థ అధికారి తదితరులు సమితి సభ్యులుగా ఉంటారు. మండల స్థాయిలో ఎంపిడిఒ, విద్యాధికారి, గ్రామీణాభివృద్ధి సంస్థ, ఉపాధి హామీ, బాలల అభివృద్ధి అధికారులు, వయోజన విద్య పర్యవేక్షకులు సభ్యులుగా ఉంటారని తెలిపారు. వయోజన విద్య ఉప సంచాలకులు ఎం.వెంకటరమణ సభ్య కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తిస్తారని చెప్పారు.

ప్రతిష్టాత్మకంగా డైమండ్ జూబ్లీ వేడుకలు

ప్రజాశక్తి - శ్రీకాకుళం సిటీ

శ్రీకాకుళం జిల్లా ఏర్పడి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఈనెల 13 నుంచి 15వ తేదీ వరకు మూడు రోజుల పాటు డైమండ్ జూబ్లీ వేడుకలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్నట్లు జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వరరావు తెలిపారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో పలు శాఖల అధికారులతో శుక్రవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో మాట్లాడారు. జిల్లా పురోగతిని ప్రతిబింబించేలా ప్రతి కార్యక్రమాన్ని రూపొందించాలని, ప్రజలంతా పాల్గొనాలనిపించేలా ఉత్సవాలు ఉండాలన్నారు. 13న ఉదయం పది గంటలకు మున్సిపల్ హైస్కూల్ మైదానంలో వేడుకలు ప్రారంభమవుతాయని తెలిపారు. 1950 నుంచి 2025 వరకు జిల్లాలో అభివృద్ధిని ఆవిష్కరించే సాంస్కృతిక ప్రదర్శనలు, నాయకుల ప్రసంగాలు ఉంటాయన్నారు. సాయంత్రం 4 నుంచి 7.30 గంటల వరకు ఆర్ట్స్ కాలేజీ రోడ్ నుంచి ఏడు రోడ్ల కూడలి వరకు శోభాయాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆదివాసీల జానపద నృత్యాలు, సంగీతం, వారసత్వ కార్యక్రమాలు ప్రధాన ఆకర్షణగా నిలవనున్నట్లు చెప్పారు. రాత్రి 6 నుంచి 10 గంటల వరకు ఫుడ్ స్టాల్స్, స్థానిక రుచులు, మిల్లెట్ ఫుడ్, తీరప్రాంత వంటకాలు అందుబాటులో ఉంటాయన్నారు. 14న ఉదయం 8 నుంచి సంప్రదాయ క్రీడల పోటీలు, పది గంటల నుంచి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎస్సే, చిత్రలేఖన పోటీలు నిర్వహిస్తామన్నారు. మధ్యాహ్నం 2 నుంచి ఆరు గంటల వరకు థింసా వంటి జానపద నృత్యాలు, స్వాతంత్ర్య పోరాట ఇతివృత్తాల నాటకాలు, సాయంత్రం ఆరు గంటలకు ప్రముఖుల సత్కారం, రాత్రి 10 గంటల వరకు ప్రత్యక్ష వంటల ఫుడ్ ఫెస్టివల్, సాంస్కృతిక సంగీత కార్యక్రమాలు ఉంటాయన్నారు. 15న ఉదయం 9 నుంచి 12.30 గంటల వరకు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు, జెండా ఆవిష్కరణ, దేశభక్తి గీతాలు, ముఖ్యమంత్రి ప్రతినిధి ప్రసంగం, డైమండ్ జూబ్లీ సందర్భంగా ప్రత్యేక పతాకావిష్కరణ చేయనున్నట్లు చెప్పారు. ఈ వేడుకల సందర్భంగా శ్రీకాకుళం నగరాన్ని ప్రత్యేకంగా అలంకరించనున్నట్లు తెలిపారు. అరసవల్లి ఆలయం, రైల్వేస్టేషన్, జాతీయ రహదారి కూడళ్లను ఎల్ఇడి లైట్లతో, పుష్పాలతో వారం రోజుల పాటు ముస్తాబు చేయనున్నట్లు వెల్లడించారు.

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని డిఆర్ఒ అధికారులను ఆదేశించారు. ఈనెల 15న ఆర్ట్స్ కళాశాల మైదానంలో నిర్వహించే వేడుకలు విశిష్టంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి శాఖ కూడా తమ విభాగానికి సంబంధించిన ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టిసారించాలన్నారు.

అక్టోబర్ 2 నాటికి శ్రీకాకుళం ప్లాస్టిక్ రహితం

ప్రజాశక్తి - శ్రీకాకుళం సిటీ

అక్టోబరు రెండో తేదీ నాటికి ఒకసారి వినియోగించే ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధించి, ప్లాస్టిక్ రహిత శ్రీకాకుళం నగరంగా తీర్చిదిద్దనున్నట్లు కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు. ఇప్పటికే కలెక్టరేట్‌ను పూర్తిగా ప్లాస్టిక్ రహితంగా మార్చామని, ప్లాస్టిక్ భూమిలో కలిసేందుకు కనీసం 200 ఏళ్లు పడుతుందని, అందుకే ఇది అత్యవసరమైన చర్య అని చెప్పారు. నగరంలోని డిసిసిబి కాలనీ, చాపురం ప్రాంతాల్లో శుక్రవారం ఆకస్మికంగా పర్యటించి పారిశుధ్య నిర్వహణపై అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. కాలువలు శుభ్రంగా లేకపోవడంపై కలెక్టర్ సిబ్బందిని ప్రశ్నించారు. ప్రతి ఇంటికీ ర్యాంపులు క్రమపద్ధతిలో లేకపోవడాన్ని ప్రణాళికా విభాగం దృష్టికి తీసుకొచ్చారు. రోడ్లపై భవన నిర్మాణ మెటీరియల్, డెబ్రిస్ వేయొద్దని సూచించారు. భారీ వర్షాలు పడితే కాలువలు పొంగి పొర్లే అవకాశం ఉండడంతో ఇప్పటికే పూడిక ఎత్తివేయాలని సిబ్బందికి సూచించారు. రోడ్లపై నీరు నిల్వకుండా చర్యలు తీసుకోవాలన్నారు. సచివాలయ సిబ్బంది, ప్రభుత్వ విభాగాల అధికారులు కలిసి సమన్వయంతో పనిచేయాలని పలు సూచనలు చేశారు. పరిశుభ్రత విషయంలో పట్టణాన్ని పూర్తిస్థాయిలో శుభ్రంగా ఉంచాలని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ప్రసాదరావు, సంబంధిత శాఖల అధికారులు, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

పారిశుధ్య సిబ్బందితో మాట్లాడుతున్న కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

సమావేశంలో మాట్లాడుతున్న తేజేశ్వరరావు

30, 31న సిఐటియు జిల్లా మహాసభలు

- జట్టు కళాసీలకు సమగ్ర చట్టం చేయాలి
- స్కీమ్‌వర్కర్లకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి
- సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి తేజేశ్వరరావు

ప్రజాశక్తి - మెళియాపుట్టి

సిఐటియు జిల్లా 12వ మహాసభలను ఈనెల 30, 31వ తేదీన నిర్వహించనున్నట్లు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పి.తేజేశ్వరరావు, ఉపాధ్యక్షులు కె.సూరయ్య తెలిపారు. ఈ మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. మెళియాపుట్టి మండల కేంద్రంలోని సిఐటియు కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన జట్టు కళాసీ సంఘ విస్తృత సమావేశంలో వారు మాట్లాడారు. జట్టు, ముఠా, కళాసీ కార్మికులు అత్యంత దుర్భర పరిస్థితుల్లో బతుకీడుస్తున్నారని, వారి సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయని విమర్శించారు. హమాలీ, జట్టు, ముఠా, కళాసీ కార్మికులకు పని భద్రత, గుర్తింపు కార్డులు, పిఎఫ్, ఇఎస్ఐ, ప్రమాద బీమా, పెన్షన్ పథకాలతో కూడిన సమగ్ర చట్టం చేయాలని డిమాండ్ చేశారు. సమగ్ర చట్టం అమలు కోసం వెల్ఫేర్ బోర్డు, సంక్షేమ నిధి ఏర్పాటు చేయాలన్నారు. స్కీమ్‌వర్కర్లకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని డిమాండ్ చేశారు.

కార్మికుల ప్రాణ త్యాగాలతో సాధించుకున్న కార్మిక చట్టాలను కార్పొరేట్లకు అనుకూలంగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చిందని, దీనికి వ్యతిరేకంగా ఐక్య పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ధరలు విపరీతంగా పెరిగిన నేపథ్యంలో కనీస వేతనం నెలకు రూ.26 వేలుగా నిర్ణయించి అమలు చేయాలని... పిఎఫ్, ఇఎస్ఐ, బోనస్‌లపై ఉన్న సీలింగ్ ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీ, ఆశా తదితర స్కీమ్ వర్కర్స్‌ను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, కార్మిక చట్టాలు అమలు చేయాలని కోరారు. విఆర్ఎలకు కనీస టైమ్ స్కేల్ అమలు చేయాలని, రాత్రి కాపలా డ్యూటీలు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి పోలాకి ప్రసాదరావు, జట్టు కళాసీ సంఘ మండల నాయకులు దారపు దామోదరరావు, కలమట నారాయణరావు, కె.ఉమామహేశ్వరరావు, ఎస్.ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

దళితుల భూములకు రక్షణ కల్పించాలి

ప్రజాశక్తి - లావేరు

భూములను పరిశీలిస్తున్న సింహాచలం, మోహనరావు

మండలంలోని బుడతవలస దళితుల భూములకు రక్షణ కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగరాపు సింహాచలం, ఎపి రైతుసంఘం జిల్లా కార్యదర్శి కె.మోహనరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుడతవలస గ్రామంలో వివాదాస్పద భూమిని శుక్రవారం పరిశీలించారు, 2006లో అప్పటి ప్రభుత్వం దళితులైన పిన్నింటి లక్ష్మి, పిన్నింటి రమణమ్మ, కుప్పిలి అనసూయ, ఉప్పిలి సింహాచలంకు అప్పటి ప్రభుత్వం సర్వే నంబరు 344-7, 344-8, 344-9, 344-10లో 6.43 ఎకరాలకు ప్రభుత్వం డి-పట్టాలు మంజూరు చేసిందని తెలిపారు. ఆ భూముల్లో నీలగిరి తోటలు వేసుకొని జీవనం సాగిస్తున్నారని చెప్పారు. ఇటీవలి కాలంలో నడుపూరు రాంబాబు, మహంతి రాజులు, రూప వారి బంధువులు వచ్చి నీలగిరి తోటలు నరికినట్లు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. దళితులకు ఇచ్చిన డి-పట్టా భూముల్లో నీలగిరి తోటలు నరికిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. రెవెన్యూ అధికారులు స్పందించి సర్వే చేసి 6.43 ఎకరాల డి-పట్టా భూములను దళితులకు అప్పగించాలని డిమాండ్ చేశారు లేకుంటే తహశీల్దార్ కార్యాలయం వద్ద సోమవారం ధర్నా చేపడతామన్నారు. కార్యక్రమంలో పిన్నింటి సూర్యనారాయణ, పిన్నింటి అప్పారావు, కుప్పిలి రమణ, కుప్పిలి గోపాలరావు ఉన్నారు.

కూలిన కల్వర్టు

రాకపోకలకు అంతరాయం

ప్రజాశక్తి - సంతబొమ్మాళి

మండలం లోని బోరుభద్ర, మేఘవరం ప్రధాన రహదారిలోని చిదపానవానిపేట కూడలి వద్ద శుక్రవారం రాత్రి కల్వర్టు కుప్పకూలింది. వంశధార సాగునీటి తరలింపునకు దశాబ్దాల కిందట నిర్మించిన ఈ కల్వర్టు వందల టన్నుల బరువు ఉండే రొయ్యలు, పోర్టు లారీలు తరచూ నడిచే మార్గంగా మారింది. ఈ నేపథ్యంలో బరువు మోయలేని స్థితికి వచ్చి కూలిపోయిందని స్థానికులు చెప్తున్నారు. ఈ మార్గం ద్వారా బోరుభద్ర, నౌపడ, మేఘవరం, పాత మేఘవరం, మరువాడ, లక్కివలస, కొల్లిపాడు వంటి గ్రామాల ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. ముఖ్యంగా మత్స్యకారులు రోజువారీగా రొయ్యలు తరలించే సమయంలో ఈ రహదారిని ఎక్కువగా ఉపయోగిస్తున్నారు. కల్వర్టు కూలిపోవడంతో ఆ మార్గంలో వాహనాల రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. పాఠశాలలు, జూనియర్ కళాశాలకు వెళ్లే వందలాది మంది విద్యార్థులు ఆటోలు, ఆర్‌టిసి బస్సులపై ఆధారపడే పరిస్థితిలో ఉండగా, ఇప్పుడు ప్రయాణాలపై తీవ్ర ప్రభావం పడుతోంది. ప్రత్యామ్నాయ మార్గాల్లేక స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం తక్షణమే తాత్కాలిక ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయాలని, కొత్త కల్వర్టు నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఫిర్యాదుదారులతో మాట్లాడుతున్న ఎస్‌పి మహేశ్వర్ రెడ్డి

ఫిర్యాదులు సత్వరమే పరిష్కరించాలి

ప్రజాశక్తి - పలాస

ప్రజా ఫిర్యాదులు సత్వరమే పరిష్కరించాలని జిల్లా ఎస్‌పి కె.వి మహేశ్వర రెడ్డి పోలీసు అధికారులకు ఆదేశించారు. కాశీబుగ్గ పోలీసు స్టేషన్‌లో శుక్రవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల నమోదు పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా స్వీకరించిన ఫిర్యాదులను ప్రాధాన్యత క్రమంలో చట్ట ప్రకారం విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలని, ఆయా ఫిర్యాదులు పెండింగ్ లేకుండా చూడాలన్నారు. అనంతరం అర్జీలు స్వీకరించారు. ఫిర్యాదారుల అర్జీలు, వారి వివరాలు కాశీబుగ్గ సబ్ డివిజన్ పరిధిలో సంబంధిత పోలీసు అధికారులకు తక్షణమే తెలియజేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు.

రోడ్డును పరిశీలిస్తున్న డిఇఇ కృష్ణమూర్తి

కొటారింగ్ తాళభద్ర రోడ్డు పరిశీలన

'ప్రజాశక్తి' కథనానికి స్పందన

ప్రజాశక్తి - పలాస

మండలం కొటారింగ్ తాళభద్ర గ్రామ రహదారి అస్తవ్యస్తంగా ఉండడంతో గ్రామానికి చెందిన గిరిజన గర్భిణీ సవర శ్యామల అవస్థలపాలు పడుతూ పలాసలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి చేరిన సంఘటనపై ఐటిడిఎ డిఇ కృష్ణమూర్తి రోడ్డును పరిశీలించారు. ప్రజాశక్తి దినపత్రికలో శుక్రవారం ప్రసవ వేదన శీర్షికతో వెలువడిన కథనానికి ఐటిడిఎ అధికారులు స్పందించారు. సీతంపేట ఐటిడిఎ డిఇ కృష్ణమూర్తి గ్రామానికి చేరుకొని గ్రామ రహదారిని, గ్రామ సౌకర్యాలను పరిశీలించి గ్రామస్తులతో మాట్లాడారు. ఇప్పటికే గ్రామ రహదారి దుస్థితి అంశాలు పత్రికల్లో ప్రచురితం కావడంతో ఉన్నతాధికారుల దృష్టిసారించారని, ఆగస్టు నెల మూడో వారంలో పనులు ప్రారంభించి రహదారి పనులు పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. రోడ్డు దుస్థితి, వాహనాలు వెళ్లేందుకు కూడా వీలు లేని స్థితిలో ఉండడం, గ్రామ వీధులను ఆయన పరిశీలించి గ్రామస్తులతో కష్టాలపై చర్చించారు. ప్రతిసారి ఈ విధంగానే అధికారులు చెబుతున్నారని, తమ దుస్థితిని పరిశీలించి న్యాయం చేయాలని గ్రామస్తులు సవర చంటి, మహిళలు ఆయన దృష్టికి తీసుకెళ్లగా పనులు త్వరలో ప్రారంభించి ఇబ్బందులను తొలగించడం జరుగుతుందని తెలిపారు.

కాటాల మరమ్మతుల ఫీజు రూ.900

ప్రజాశక్తి - శ్రీకాకుళం సిటీ

జిల్లాలో గల చౌక ధరల దుకాణాల్లో ఉన్న ఎలక్ట్రానిక్ తూనిక యంత్రాలు సరిచూసి ముద్రలు వేయుటకు అనేక ఏళ్లుగా జరుగుతుందని తూనికలు, కొలతల శాఖ ఇన్‌స్పెక్టర్ ఎ.బలరామకృష్ణ ప్రకటనలో తెలిపారు. అందులో భాగంగా లీగల్ మెట్రాలజీ సంచాలకుల ఆదేశాల మేరకు ప్రభుత్వ నిబంధనలను అనుసరించి తూనిక యంత్రాలను మరమ్మతులు, టెస్టింగ్, క్యాలిబ్రేషన్ కోసం రూ.600 ప్రభుత్వ ఫీజు కింద మరో రూ.300 కలిపి మొత్తం రూ.900 మాత్రమే సంబంధిత డీలర్లు, వ్యాపారులు చెల్లించాలని, అంతకంటే ఎక్కువ చెల్లించరాదని ఆయన స్పష్టం చేశారు. ఎవరైనా అధిక ఫీజులు వసూలు చేసినా, అవక తవకలకు పాల్పడినా తూనికలు, కొలతల శాఖ సహాయ కమిషనర్‌కు ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. అధిక ఫీజులు వసూలు చేస్తున్నట్లు వస్తున్న వార్తల్లో వాస్తవం లేదని, నిబంధనల ప్రకారమే పౌర సరఫరాల ఉప తహశీల్దార్ పర్యవేక్షణలో కాటాలను పరీక్షించి సీలు వేయడం జరుగుతుందని వివరించారు.

ప్రజలను మోసాలతో ముంచిన చంద్రబాబు

వజ్రపుకొత్తూరు : ప్రజలకు వివరిస్తున్న వైసిపి నాయకులు

వజ్రపుకొత్తూరు: సిఎం చంద్రబాబు ప్రజలను మోసాలతో ముంచేసారని జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రతినిధి పాలిన శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం పూండిలో నిర్వహించిన బాబూ ష్యూరిటీ - మోసం గ్యారంటీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. బాబు మోసాలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. బాబు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని ప్రజలు నిలదీయాలని కోరారు. కార్యక్రమంలో నియోజకవర్గ వైసిపి బిసి సెల్ అధ్యక్షుడు మద్దిలి హరిణారాయణ, మండల ఉపాధ్యక్షుడు దున్న బాలరాజు, కార్యదర్శి గొరకల విశ్వనాథం, సర్పంచ్‌లు కర్ని శ్రీను, అట్టాడ గోపి, బచ్చలి ధర్మారావు, పాలిన ఉమా మహేశ్వరరావు, ఎంపిటిసి సౌదాల వెంకన్న, మహిళా నాయకులు జల్లు ఉషారాణి, నాయకులు కె.వాసు, సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

పొందూరు: మండలంలోని లైదాం, కొంచాడ గ్రామాల్లో బాబూ ష్యూరిటీ - మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని ఆమదాలవలస వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి చింతాడ రవికుమార్ నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ఎన్నికల్లో హామీలు ఇచ్చి అమలు చేయని హామీలతో కూడిన పోస్టర్లను పంపిణీ చేశారు. జెడ్‌పిటిసి లోలుగు కాంతారావు, వైసిపి మండల అధ్యక్షుడు కొంచాడ రమణమూర్తి, వైసిపి నాయకులు చింతాడ సత్య ప్రసాద్, గాడు నాగరాజు, వండాన సూరపునాయుడు, గుడ్ల మోహన్, కిల్లాన సూర్యారావు తదితరులు పాల్గొన్నారు.

పింఛన్ల పంపిణీ

ప్రజాశక్తి - నరసన్నపేట

మండలం, కొత్తపోలవలస, లుకలాం పంచాయతీలో బగ్గు అర్చన స్థానిక నాయకులు కార్యకర్తలతో కలిసి కొత్తగా మంజూరు చేసిన వితంతు పింఛన్లను అందజేశారు. 34 పంచాయతీల పరిధిలో 154 వితంతు పింఛన్లు మంజూరయ్యాయని తెలిపారు. కార్యక్రమంలో ఎంపిడిఒ వెంకటేశ్వర ప్రసాద్, ఇఒ ప్రభావతి, ఇఒపిఆర్‌డి ఎం.రేణుక, పిఎసిఎస్ అధ్యక్షులు ఇసాక్ అప్పారావు, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి అడపా చంద్రశేఖర్, సర్పంచ్‌లు పట్ట ప్రకాశరావు, నాగేన సూర్యనారాయణ, మరిశల సూర్యనారాయణ, సూర్యనారాయణ, ఆనందరావు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

లావేరు: కూటమి ప్రభుత్వంలో సంక్షేమం, అభివృద్ధి సాధ్యమని ఎచ్చెర్ల ఏఎంసి మాజీ చైర్మన్ యినపకుర్తి తోటయ్యదొర అన్నారు. లావేరులో నూతనంగా మంజూరైన ఎన్‌టిఆర్ పోష్ ఫించన్లు లబ్ధిదారులకు అందజేశారు. అలాగే తాళ్లవలసలో టిడిపి మండల అధ్యక్షులు ముప్పిడి సురేష్, మాజీ సర్పంచ్ ముప్పిడి మురళీమోహనరావు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మాకన శంకరరావు, నాయకులు లంకలపల్లి శ్రీనువాసరావు, యినపకుర్తి రమణ, గురిజా శ్రీనువాసరావు, సర్పంచ్ ఉర్లాపు లక్ష్మీ, ఎంపిటిసి డి.రాధ, మాజీ జెడ్‌పిటిసి ఎన్.త్రినాథరావు పాల్గొన్నారు.

సంతబొమ్మాళి: మండలంలోని మేఘవరం సచివాలయం పరిధిలో నూతనంగా మంజూరైన స్పౌజ్ కోటా పింఛన్లను పంపిణీ చేశారు. మరువాద సర్పంచ్ సూరాడ ధనలక్ష్మి దాసురాజు, మత్స్యకార సొసైటీ అధ్యక్షుడు గంట లోకేష్, మాజీ సర్పంచ్‌లు పరపటి రెడ్డి రాజశేఖర్, కర్రి రామిరెడ్డి చేతులమీదుగా పెన్షన్లు లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో వెల్ఫేర్ అసిస్టెంట్ మనోజ్ కుమార్, సెక్రటరీ మెట్ట తిరుపతిరావు, కార్యకర్తలు సూరాడ రాయుడు, మెరుగు నరసింహులు, మైలపల్లి మహేష్ పాల్గొన్నారు. అలాగే కాపుగోదాయవలసలో కొత్తగా మంజూరైన 7 పింఛన్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కార్యదర్శి ఉమాపతి, సర్వేయర్ జగదీశ్ బాబు, గ్రామస్తులు కుత్తుమ శివప్రసాద్, దున్న చంద్రయ్య, సిఎఫ్ రోజా పాల్గొన్నారు.

కొత్తూరు: జిల్లా టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణ మూర్తి మాతలలో లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. మండల కేంద్రంలో వైస్ ఎంపిపి లోతుగెడ్డ తులసీ వరప్రసాదరావు పింఛన్లు పంపిణీ చేశారు. గూబాధ్రి ఆర్‌అండ్‌ఆర్ కాలనీలో టిడిపి మండల కన్వీనర్ ఆగతముడి మాధవరావు, టిడిపి నాయకులు, మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు అరుణ్ కుమార్‌లు పంపిణీ చేశారు.

ఆమదాలవలస: పట్టణంలోని 16వ వార్డు డాబాల వారి వీధిలో నిర్వహించిన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తమ్మినేని రవి పాల్గొన్నారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గుడ్ల రాజ్యలక్ష్మి, టిడిపి నాయకులు జిడి ప్రసాద్, శిల్లా గురునాధరావు, పెళ్లూరి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



లావేరు : పింఛన్లు అందజేస్తున్న తోటయ్యదొర, నాయకులు

రణస్థలం రూరల్: మండల కేంద్రం జె.ఆర్.పురంలో వితంతవులకు నూతన పింఛన్లను ఎమ్మెల్యే ఎన్.ఈశ్వరరావు పంపిణీ చేపట్టారు. కార్యక్రమంలో చౌదరి అవినాష్, డిజిఎం శ్రీను, గురజాపు రాము, కొప్పుశెట్టి లక్ష్మణరావు, నారాయణశెట్టి శ్రీనివాసరావు, దన్నాన చిరంజీవి, దన్నాన మహేష్, దన్నాన లక్ష్మణరావు, తిప్పాన బాబురావు, గుగ్గిళపు స్వప్న, దాసరి బలరాం, సుంకరి రమణ, గంగి హరి, మాతా మహేష్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం సిటీ: నగరంలోని 23వ డివిజన్ మండల వీధిలో ఎన్‌టిఆర్ పింఛన్ భరోసా పథకంలో భాగంగా సచివాలయ సిబ్బందితో కలిసి టిడిపి నాయకులు పింఛన్లు పంపిణీ చేపట్టారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు ప్రియా మాధవి, ప్రియా బాలాజీ పాలిశెట్టి మల్లిబాబు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మిగులు సీట్ల భర్తీకి స్పాట్ అడ్మిషన్

శ్రీకాకుళం రూరల్: మండలంలోని పెద్దపాడు డా. బి.ఆర్. అంబేద్కర్ గురుకుల విద్యాలయం (సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల, కళాశాల) లో 2025-2026 విద్యా సంవత్సరానికి 5 నుంచి 8వ తరగతి వరకు, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం (ఇంగ్లీష్ మీడియం)లో మిగిలి ఉన్న సీట్లు భర్తీకి అర్హత గల బాలికల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ శ్రీనివాస్ దేవి ఒక ప్రకటనలో తెలిపారు. 5వ తరగతిలో ఎస్‌సి 8, ఎస్‌టిలో ఒకటి, బిసి (సి) పది ఖాళీలు ఉన్నాయన్నారు. 6వ తరగతిలో ఒసిలో ఒకటి, 7వ తరగతిలో ఎస్‌సిలో ఒకటి, 8వ తరగతిలో ఎస్‌టిలో ఒకటి, ఇంటర్‌లో ఎస్‌సి ఐదు, ఎస్‌టి రెండు, ఒసి ఒకటి ఖాళీలు ఉన్నాయని తెలిపారు. ప్రవేశానికి ముందుగా వచ్చిన వారికి ప్రాధాన్యం ఇచ్చి కేటగిరీ వారీగా సీట్లు కేటాయించడం జరుగుతుందన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులు తమ విద్యార్థి ఆధారిత డాక్యుమెంట్లతో కలిసి పని దినాల్లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల లోపు పెద్దపాడు గురుకుల పాఠశాల, కళాశాలకు రావాలని, సీట్లు పరిమితమై ఉన్నందున, అర్హత కలిగిన విద్యార్థులు త్వరగా హాజరై తమ ప్రవేశాలను ఖరారు చేసుకోవాలని కోరారు.

చెక్కు అందజేత

పోలాకి: మండల కేంద్రంలో గల సత్య సాయి మందిరం ప్రాంగణంలో గతంలో మరణించిన ఆటో కార్మికుడు బైరి జయరాం భార్య ఈశ్వరమ్మకు విశాఖ గామీణ బ్యాంక్ మేనేజర్ కోటేశ్వరరావు రూ.2 లక్షల చెక్కును స్థానిక సర్పంచ్ ప్రతినిధి మజ్జి లక్ష్మీనారాయణ, టిడిపి మండల అధ్యక్షులు మిరియపల్లి వెంకట అప్పల నాయుడు సమక్షంలో పంపిణీ చేశారు. తమ బ్యాంకులో మృతుని పేరిట ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా యోజన కింద వారు ప్రీమియం కట్టడం వల్ల ఈ ఇన్సూరెన్స్ లభించిందని బ్యాంకు పరిధిలో గల ఖాతాదారులందరూ తప్పనిసరిగా ఇన్సూరెన్స్ నమోదు చేసుకోవాలని ఆయన కోరారు.

పేదరికం నిర్మూలనకు పి-4

టెక్కలి రూరల్: పేదరికం నిర్మూలనకు ప్రభుత్వం కృషి చేస్తుందని టిడిపి మండల అధ్యక్షులు బగాది శేషగిరిరావు అన్నారు. శుక్రవారం టెక్కలి పంచాయతీ కార్యాలయ ఆవరణలో పి4లో గ్రామ సభను నిర్వహించారు. డిప్యూటీ మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె.సింహాద్రి పి4పై అవగాహన కల్పించారు. కోల లవకుమార్, దల్లి ప్రసాదరావు, బహర కాని, మామిడి రాము, కోరాడ రాంప్రసాద్, గ్రామపెద్దలు, పంచాయతీ సిబ్బంది, సచివాలయ ఉద్యోగులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

సేవలే గుర్తింపునిస్తాయి

నరసన్నపేట: విధి నిర్వహణలో సేవలే గుర్తింపునిస్తాయని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. శుక్రవారం సిహెచ్‌సిలో పరిపాలన అధికారిగా విధులు నిర్వహించిన రమణమూర్తి ఉద్యోగ విరమణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రమణమూర్తి దంపతులను దుశ్శాలువతో సత్కరించారు. ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో పరిశీలకులు కల్యాణ్, సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనుబాబు, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఐసిడిఎస్ పిఒగా రాజేశ్వరి

ఇచ్ఛాపురం: స్థానిక ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిగా ఎం.రాజేశ్వరి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. నర్సీపట్నం నుంచి పదోన్నతిపై ఇక్కడకు వచ్చారు. కొత్తగా బాధ్యతలు చేపట్టిన పిఒకు కార్యాలయ సిబ్బంది అభినందనలు తెలిపారు.

ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు

మెళియాపుట్టి: మండలంలో ఎరువులు అమ్ముతున్న ఐదుగురు డీలర్ల షాపులను తహశీల్దార్ బడే పాపారావు, మండల ఎఒ దానకర్ణుడుతో కలిసి శుక్రవారం తనిఖీ చేశారు. రైతులకు ఎరువులను అధిగ ధరలకు అమ్మరాదని తెలియజేశారు. ఎవరైనా అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులకు ఇబ్బంది కలగకుండా మొదటి విడత అవసరమైన ఎరువులను అందించాలని సూచించారు.

కొత్త పెన్షన్ డబ్బులు ఎవరి జేబుల్లోకి..?

వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి రవికుమార్

ప్రజాశక్తి - ఆమదాలవలస

ఈ నెల కొత్తగా మంజూరైన పింఛన్లు ఎవరి జేబులోకి వెళ్లాయంటూ వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త చింతాడ రవికుమార్ ప్రశ్నించారు. శుక్రవారం పట్టణంలోని బొడ్డేపల్లి పేటలో ఉన్న వైసిపి కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటి వరకు అర్హులైన వారికి ఎటువంటి పింఛన్లు ఇవ్వకుండా నేడు పింఛనుదారుడు మరణిస్తే భార్యకు మాత్రమే ఈ నెల మంజూరైన పింఛన్లుకు సంబంధించిన వారితో బయోమెట్రిక్ వేయించి వారికి డబ్బులు ఇవ్వలేదని పలువురు తమ దృష్టికి తీసుకువచ్చారని, ఈ డబ్బులు ఎవరి జేబుల్లోకి వెళ్లాయంటూ రవికుమార్ ప్రశ్నించారు.

కూటమి ప్రభుత్వం వచ్చి 14 నెలల కాలం పూర్తయినప్పటికీ ఇంతవరకూ ఏ ఒక్క పింఛన్ మంజూరు చేయకుండా ఇప్పుడు భర్త మరణించిన మహిళలకు ఆ పింఛన్ 14 నెలల తర్వాత ఇప్పుడు వారి భార్యకు ఇవ్వడం అనేది ఏదో కొత్తగా వారికి పింఛన్లు ఇస్తున్నట్లు ఆర్భాటాలు చేసి చివరికి ఈరోజు వారికి ఇవ్వాల్సిన డబ్బులు ఇవ్వకుండా వారిని అయోమయానికి గురిచేయడం సరికాదన్నారు. బయోమెట్రిక్ వేసి డబ్బులు తీసుకోని వారంతా ఆందోళన చెందుతున్నారని, తక్షణమే వారి డబ్బులు వారికి ఇవ్వాలని లేనిచో ఆ డబ్బులు ఎవరి జేబుల్లో ఉన్నా రేపు చట్టం ముందు దోషులుగా నిలబడాల్సి వస్తుందని రవికుమార్ హెచ్చరించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు మూడడ్ల రమణ, గురుగుబెల్లి కృష్ణ, బాలసుందరం, అన్నెపు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రవికుమార్

మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంకర్

క్రీడా వసతుల కల్పనకు కృషి

శ్రీకాకుళం సిటీ: జిల్లాలో క్రీడా వసతుల కల్పనకు కృషి చేస్తానని ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. స్థానిక కోడి రామ్మూర్తి స్టేడియంలో జిల్లా పిఇటి, పీడీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండురోజుల వర్క్‌షాప్ కమ్ సెమినార్ శుక్రవారం ప్రారంభ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ నిర్లక్ష్యం, కొన్ని ప్రత్యేక కారణాల రీత్యా జిల్లాలో క్రీడావసతుల కల్పనలో జాప్యం జరిగింద న్నారు. కలెక్టర్‌తో చర్చించి జిల్లాలో క్రీడల నిర్వహ ణకు అవసరమైన నిధులను సమకూర్చుతానని హామీ ఇచ్చారు.

సెమినార్‌తో వృత్తి నైపుణ్యాభివృద్ధి ...

సెమినార్, వర్క్‌షాప్ నిర్వహణ వృత్తి నైపుణ్యాభివృద్ధితో పాటు, వృత్తిపరమైన సమస్యలు పరిష్కారానికి అవకాశం కలుగుతుందని ఉప విద్యాశాఖ అధికారి ఆర్. విజయ కుమారి అన్నారు. ఉన్నతాధికారుల నిబంధన మేరకు జిల్లాలో క్రీడలు నిర్వహణకు తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తామన్నారు. టెక్కలి విద్యాశాఖ అధికారి పి.విలియమ్స్ జిల్లాలో పాఠశాల క్రీడల నిర్వహణ సందర్భంగా తలెత్తిన సమస్యలను తమ దృష్టికి తీసుకొస్తే వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు. అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎం.వి రమణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో స్కూల్ గేమ్ ఫెడరేషన్, గ్రిగ్స్ అసోసియేషన్ల జిల్లా, డివిజన్, నియోజకవర్గం స్థాయి ప్రతినిధులు వివిధ స్థాయిల్లో క్రీడల నిర్వహణ, తలెత్తుతున్న సమస్యలను వివరించారు. కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి ఎం.సాంబమూర్తి, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ సలహాదారు పి సుందరరావు, ఎస్‌జిఎఫ్ సెక్రెటరీ బి.వి రమణ, గ్రిగ్స్ సెక్రెటరీ మాధవరావు, విజయనగరం జిల్లా అసోసియేషన్ కార్యదర్శి వెంకట్ నాయుడు, కవిటయ్య, రాజారావు, శేఖర్ బాబు, సాదు శ్రీనివాసరావు, సంపతరావు సూరిబాబు, మెట్ట తిరుపతరావు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యవంతమైన సమాజానికి తల్లిపాలు దోహదం

ప్రజాశక్తి - శ్రీకాకుళం

ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి తల్లిపాలు దోహదపడతాయని ప్రముఖ గైనిక్ వైద్యులు డాక్టర్ దానేటి శ్రీధర్ అన్నారు. తల్లిపాల వారోత్సవాల సందర్భంగా నగరంలోని మెడికవర్‌లో బాలింతలు, గర్భిణులకు తల్లిపాల ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిశువు పుట్టిన దగ్గర నుంచి రెండేళ్ల వయసు వరకు తల్లిపాలు పట్టించాలన్నారు. తల్లిపాలు బిడ్డ మానసిక, శారీరకంగా ఎదుగుదలకు ఉపయోగ పడతాయన్నారు. డా.శ్రీరంగ, నర్సింగ్ సూపరింటెండెంట్ చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

సంతబొమ్మాళి: మర్రిపాడు పంచాయతీ సెలగపేట అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. జిల్లా ప్రథమ కో-ఆర్డినేటర్ శివాజీ, అంగన్వాడీ కార్యకర్త సమతి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో తల్లిపాల ప్రాముఖ్యత, శిశువుల పోషణపై

సంతబొమ్మాళి: తల్లిపాల వారోత్సవంలో పాల్గొన్న బాలింతలు

శ్రీకాకుళం : మాట్లాడుతున్న వైద్యులు శ్రీధర్

అవగాహన కల్పించారు. చిన్నపిల్లల తల్లులకు పోషకాహార పదార్థాలు పంపిణీ చేశారు. శిశువుల ఆరోగ్య రక్షణలో తల్లిపాల పాత్రపై అంగన్వాడీ సిబ్బంది వివరించారు. బాలింతలు, మహిళలు పాల్గొన్నారు.

వజ్రపుకొత్తూరు: తల్లిపాలతో బిడ్డలకు రోగనిరోధక శక్తి పెరుగుతుందని సూపర్‌వైజర్ లత అన్నారు. బాతూపురం అంగన్వాడీ కేంద్రంలో ప్రపంచ తల్లిపాలు వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బెస్ట్ ఫీడింగ్ మదర్ అవార్డు జోగి రూపకు అందజేశారు. ఎంపిటిసి బత్తిని మోహనరావు, గ్రామస్తులు, అంగన్వాడీలు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం: మండలంలో తల్లిపాల వారోత్సవాలు రత్తకన్న, జగన్నాధ పురం, పురుషోత్తపురం, కేంద్రాల్లో నిర్వహించారు. ఇన్‌ఛార్జి పిఒ సుజాత ఆధ్వర్యంలో తల్లిపాల ఆవశ్యకతను వివరించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సుభద్ర, జ్యోతి, రాణి, చంద్ర, స్వాతి, సంధ్య, సీత, గంగ, రషీమిత పాల్గొన్నారు.

గుర్తుతెలియని మృతదేహం లభ్యం

ప్రజాశక్తి - టెక్కలి రూరల్

టెక్కలి మేజర్ పంచాయతీ గట్టుపై శుక్రవారం గుర్తుతెలియని మృతదేహం లభ్యమైనట్టు ఎస్ఐ రాము తెలిపారు. స్థానికుల సమాచారం మేరకు గట్టు దగ్గరకి వెళ్లి చూసేసరికి ఎటువంటి ఆధారాలు లేవన్నారు. గ్రీన్ టీ షర్ట్ వేసుకున్నాడని, మద్యం సేవించి ఉన్నాడని తెలిపారు. మృతదేహాన్ని స్థానిక జిల్లా ఆస్పత్రికి తరలించారు. మృతిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

టిడిపి కార్యకర్త మృతి

ప్రజాశక్తి - ఆమదాలవలస

సిమ్మయ్య (ఫైల్)

పురపాలక సంఘంలోని ఐదవ వార్డు అక్కివలసకు చెందిన టిడిపి కార్యకర్త బండి సిమ్మయ్య (72) శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందారు. పార్టీ ఆవిర్భావం నుంచి టిడిపి కార్యకర్తగా ప్రత్యేక గుర్తింపు పొందిన సిమ్మయ్య మృతిపై పట్టణ టిడిపి నాయకులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ తమ్మినేని గీత, టిడిపి నాయకులు రమేష్, సంపదరావు మురళి, బి.వి రమణమూర్తి, తంగి గురయ్య, గోవిందరావు, మురళీధర్ యాదవ్ తదితరులు సంతాపం తెలిపారు.

మత్స్యకారుడు మృతి

వజ్రపుకొత్తూరు: మండలంలోని పల్లివూరు పంచాయతీ హుకుంపేటకు చెందిన మత్స్యకారుడు కారి రాజులు (44) గోవాలో శుక్రవారం చేపల వేటకు వెళ్లి మృతి చెందాడు. స్థానికులు, బంధువుల కథనం మేరకు మృతుడు రాజులు స్థానికంగా వేట సాగకపోవడంతో గోవాకు వలసపోయాడు. అక్కడ శుక్రవారం సాయంత్రం 3.30 గంటల సమయంలో వేటకు బయలు దేరి వెళ్తుండగా అలల ఉధృతికి బోటు బోల్తా పడడంతో బోటు కిందే రాజులు ఉండిపోయి ప్రాణాలు విడిచినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. మృతుని తల్లిదండ్రులు రాజులు బాల్యంలోనే చనిపోగా, భార్య నాగమ్మ, ఇద్దరు కుమార్తెలు స్వాతి, స్వప్న ఉన్నారు. విషయం తెలియడంతో భార్య, బంధువులు కన్నీరు మున్నీరుగా రోధిస్తున్నారు. పొట్ట కూటి కోసం వెళ్లిన భర్త సముద్రంలో చనిపోవడంతో ఆ కటుంబం రోడ్డున పడింది. ప్రతిఏటా ఈ సీజన్‌లో హుకుంపేట నుంచి 30 మంది వరకు మత్స్యకారులు వేటకు వెళ్తుంటారు. కాగా గోవా పోలీసులు పోస్టుమార్టం పూర్తి చేసి మృత దేహన్ని పంపిస్తారని స్థానికులు తెలిపారు.

అకడమిక్ మోనటరీ ఫోరం ఏర్పాటు

నరసన్నపేట: విద్యాశాఖ జిల్లా పథక సంచాలకులు ఆదేశాల మేరకు శుక్రవారం ఎంఆర్‌సిలో ఎంఇఒ ఇ.శాంతారావు ఆధ్వర్యంలో మండలం మోనటరీ ఫోరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మోనంటరీ కమిటీలో ఉన్న సభ్యులు వారికి అప్పజెప్పిన పాఠశాలల్లో జరిగిన అకాడమిక్ కార్యక్రమం పరిశీలిం చాలని, క్లస్టర్ హెచ్‌ఎంలతో వారాంతపు సమావేశంలో పాల్గొనాలని, జిల్లాలో జరిగే కార్యక్రమంలో పాల్గొని మండల ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఇఒ-2 దాలినాయడు, హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పూర్తిస్థాయిలో ఎరువులు అందించాలి

ఇచ్ఛాపురం: నియోజకవర్గంలో నాలుగు మండలాలు, మున్సిపాలిటీలో రైతులకు ఇప్పటికే అందాల్సిన ఎరువులు కనీస స్థాయిలో కూడా సరఫరా జరగకపోవటం దురదృష్టకరమని మాజీ సీడ్ ఎపి చైర్మన్ సాడి శ్యామ్ ప్రసాద్ రెడ్డి అన్నారు. మండలం, మున్సిపాలిటీలో సుమారు 7,734 ఎకరాల్లో వరి పంటకు సుమారు 195 టన్నుల యూరియా, 150 టన్నుల డిఎపి అవసరం కాగా కేవలం 100 టన్నులు మాత్రమే అందుబాటులో ఉందని తెలిసిందన్నారు. కంచిలి మండలంలో 8,500 ఎకరాలకు 200 టన్నులు యూరియాకు 120 టన్నులు మాత్రమే అందుబాటు ఉందని, సోంపేట మండలంలో 9 వేల ఎకరాలకు 200 టన్నులు అందుబాటులో ఉందన్నారు. కవిటి మండలం డేటా అందుబాటులో లేదన్నారు. ఇప్పటికైనా రైతులకు పూర్తిస్థాయిలో ఎరువులు అందించాలని డిమాండ్ చేశారు.

లక్ష్మణరావు మృతికి సంతాపం

ఆమదాలవలస: రణస్థలం మండల నాయకునిగా ప్రత్యేక గుర్తింపు పొందిన మాజీ జెడ్‌పిటిసి గొర్లె లక్ష్మణరావు మృతికి మాజీ ఎమ్మెల్యే బొడ్డేపల్లి సత్యవతి సంతాపం తెలుపుతూ ప్రకటన విడుదల చేశారు. రాజకీయాలతో పాటు న్యాయవాదిగా సేవలు అందించిన లక్ష్మణరావు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయాలపాలై గురువారం తుదిశ్వాస విడవడం దురదృష్టకరమని పేర్కొన్నారు. రాజకీయాల్లో ప్రత్యేక గుర్తింపు పొందిన వ్యక్తి అకాల మరణం పొందడం తీరని లోటని ఆమె దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

స్వాధీనం చేసుకున్న వాహనాలతో ఎస్ఐ, పోలీసులు

కృష్ణాపురంలో కార్డాన్‌సెర్చ్

పొందూరు: మండలంలోని కృష్ణాపురంలో ఎస్ఐ వి.సత్యనారాయణ ఆధ్వర్యంలో శుక్రవారం కార్డాన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇళ్లల్లో, బహిరంగ ప్రదేశాలు, దుకాణాల్లో ఆకస్మికంగా సోదాలు నిర్వహించారు. గ్రామాల్లో అనుమానిత వ్యక్తులు సంచరిస్తే తమకు సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు. అలాగే గ్రామంలో ద్విచక్ర వాహనాలను తనిఖీ చేసి వాహన యజమానుల వివరాలను నమోదు చేశారు. ఎటువంటి అనుమతి పత్రాలు లేని ఐదు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకుని స్టేషన్‌కు తరలించారు. గ్రామాల్లో ప్రజల భద్రతే లక్ష్యంగా ఎటువంటి నేరాలు జరుగకుండా ఉండేందుకు కార్డాన్‌సెర్చ్ చేపట్టినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

టిడిపి విస్తృతస్థాయి సమావేశం

నరసన్నపేట: టిడిపి కార్యాలయంలో పార్టీ సంస్థాగత బలోపేతంలో భాగంగా పోలాకి మండల కమిటీ, పార్టీ అనుబంధ కమిటీ నియామకం నియోజకవర్గ అబ్జర్వర్ కోయిలాడ వెంకటేష్ సమక్షంలో శుక్రవారం నిర్వహించారు. నాయకులకు కార్యకర్తలకు ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి దిశానిర్దేశం చేశారు. నూతనంగా ఎన్నికైన టిడిపి మండల అధ్యక్షులు వెంకట ప్పలనాయుడుకు శుభాకాంక్షలు తెలిపారు. బగ్గు అర్చన, కళింగ కార్పొరేషన్ చైర్మన్ రోణంకి కృష్ణం నాయుడు, పిఎసియస్ చైర్మన్ బైరి భాస్కరరావు, సూరపునారాయణ దాసు, రమేష్ బాబు, గొండు చైతన్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

ప్రజాశక్తి - పలాస

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలని టిడిపి పలాస నియోజకవర్గ సమన్వయకర్త యార్లగడ్డ వెంకన్న చౌదరి అన్నారు. ముత్యాలమ్మ కోనేరు ఆవరణలో శుక్రవారం వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. అనంతరం పార్క్ ప్రాంతాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు నాటడం ద్వారా ప్రాణవాయువు లభిస్తుందన్నారు. ప్రతిఒక్కరూ శుభకార్యాలు, వర్ధంతిలు, పండగల సమయాలను పురస్కరించుకొని మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు. పార్క్ చుట్టూ మొక్కలు నాటడం ద్వారా అహ్లాదంగా ఉంటుందన్నారు. పార్కులో సమస్యలు ఉంటే తక్షణమే పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఆస్పత్రి అభివృద్ధి కమిటీ మెంబర్ దడియాల నరసింహులు, రాజేంద్ర, వాకర్స్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పలాస: మొక్కలు నాటుతున్న వెంకన్న చౌదరి

ఇచ్ఛాపురం: అమ్మ పేరుతో ప్రతిఒక్కరు మొక్కలు నాటాలని నెహ్రూ యువ కేంద్ర వాలంటీర్ హంగర్ బెహరా అన్నారు. శుక్రవారం స్థానిక డిగ్రీ కళాశాలలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఒక్కరూ అమ్మ పేరుతో మొక్కలు నాటాలని, మొక్కలు నాటడం వలన ప్రకృతి బాగుంటుందని, కాలుష్యాన్ని జయించవచ్చున్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డి.శ్రీనివాసరావు, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం రూరల్: రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో మండలంలోని శాస్త్రుల పేట, అంపోలులో జ్యోతిబా పూలే రెసిడెన్షియల్ పాఠశాలలో వనమహోత్సవం, సిపిఆర్ కార్యక్రమాలను నిర్వహించారు. గ్రో గ్రీన్ నినాదంతో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం సిపిఆర్ నిర్వహణపై ప్రత్యేక అవగాహన కల్పించారు. విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కానిస్టేబుళ్లుగా యువకుల ఎంపిక

ప్రజాశక్తి - కంచిలి

ప్రభుత్వం శుక్రవారం విడుదల చేసిన కానిస్టేబుల్ రాత పరీక్ష ఫలితాల్లో కంచిలి ఉద్దానంకు చెందిన యువకులు మంచి ప్రతిభ చూపారు. కొక్కిలి పుట్టుగ పంచాయతీ పెద్ద ఆముదాల పుట్టుగకు చెందిన హేమంత్ సాహు, శాలినపుట్టుగకు చెందిన సాలిన ప్రవీణ్ కుమార్ కానిస్టేబుళ్లుగా ఎంపికయ్యారు. ప్రవీణ్ కుమార్ తండ్రి పాల కేంద్రం నడుపుతుండగా, తల్లి గృహిణి. కానిస్టేబుళ్లుగా ఎంపికైన యువకులను తల్లిదండ్రులతో పాటు గ్రామపెద్దలు అభినందనలు తెలియజేశారు.

పొందూరు: ఎపి పోలీస్ కానిస్టేబుల్ రిక్రూట్‌మెంట్ 2025 ఫలితాల్లో మండలంలోని రాపాక గ్రామానికి చెందిన ఇ.రాము ఎపిఎస్‌పి, కండాపు తేజ సివిల్ కానిస్టేబుల్‌గా ఎంపికయ్యారు. అలాగే బురిడికంచరాంకు చెందిన వండాన రాజశేఖర్, గొర్లె వంశీ ఎపిఎస్‌పి, వండాన ఉపేంద్ర సివిల్ కానిస్టేబుల్‌గా ఎంపికయ్యారు. వీరిని ఆయా గ్రామాల ప్రజలు, బంధువులు, స్నేహితులు అభినందనలు తెలిపారు.

సంతబొమ్మాళి: నౌపడ పంచాయతీ పాలవానిపేటకు చెందిన గిన్ని ఢిల్లేశ్వరరావు, ఆకాశలకవరం పంచాయతీ సీరపువాని పేటకు చెందిన సీరపు గోపాల్, లింగూడు పంచాయతీ ఎం.సున్నాపల్లి యోగేశ్వరి కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించారు. పేద కుటుంబాలకు చెందిన యువకులు పట్టుదలతో ఉద్యోగాలు సాధించడంపై పలువురు ప్రశంసిస్తున్నారు.

కవిటి: మండలంలోని ఇద్దివానిపాలెంకు చెందిన వంక ప్రకాష్, కర్రి దిలీప్, బట్టివానిపాలెం గ్రామానికి చెందిన చీకటి లక్ష్మణమూర్తి ప్రభుత్వ కొలువు సాధించారు. వీరిని గ్రామ పెద్దలు, గ్రామస్తులు అభినందించారు.

రణస్థలం: మండలం వల్లభరావుపేటకు చెందిన వాయిలపల్లి సన్యాసినాయుడు కానిస్టేబుల్ తుది ఫలితాల్లో 162 మార్కులు సాధించి జిల్లాలోనే రెండో స్థానంలో నిలిచారు. అలాగే అదే గ్రామానికి చెందిన పక్కి సూరిబాబు 140 మార్కులు సాధించారు. వీరిద్దరు సివిల్ కానిస్టేబుళ్లుగా ఎంపికయ్యారు.

లావేరు: మండలంలోని మురపాక పంచాయతీ కొత్తపేటకు చెందిన ప్రగడ బాలకృష్ణ ఎపిఎస్‌పి కానిస్టేబుల్‌గా, మజ్జి సూర్యనారాయణ, వెంకటాపురానికి చెందిన సేనపతి లోకేష్ సివిల్ కానిస్టేబుళ్లుగా ఎంపికయ్యారు. అలాగే బెజ్జపురం, పెదరొంపివలస, లక్ష్మీపురం తదితర గ్రామాల్లో పదిమందికి పైగా యువకులు ఎంపికయ్యారు. వీరి ఎంపికపై టిడిపి మండల అధ్యక్షులు ముప్పిడి సురేష్, యువనాయకుడు కడుపుకుట్ల రమణనాయుడు తదితరులు అభినందించారు.

నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులు

ఉమ్మడి సర్వీస్ రూల్స్ అమలు చేయాలి

ప్రజాశక్తి- రణస్థలం

ఉపాధ్యాయుల ఉమ్మడి సర్వీస్ రూల్స్ అమలుకు ప్రభుత్వం వెంటనే చొరవ చూపాలని, ఒకే డిఎస్‌సి ద్వారా వచ్చిన వారికి ఒకే నిబంధన వర్తింపచేయాలని, అలాగే వివక్ష చూపకుండా అందరికీ పదోన్నతుల్లో సమాన అవకాశాలు కల్పించాలని మండలంలోని నారువా పాఠశాల ఉపాధ్యాయులు శుక్రవారం భోజనాల సమయంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం ఎస్.శివశంకర్ మాట్లాడుతూ పాఠశాల విద్యలో ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు ఉపాధ్యాయులకు ఉమ్మడి సర్వీసు నిబంధనలు లేకపోవడమే ప్రధాన కారణమన్నారు. ఉమ్మడి సర్వీసు నిబంధనలు అమలు చేయడం వల్ల రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు ఒకే విధమైన నిబంధనలు వర్తింపజేస్తే దీనివలన ఉద్యోగుల మధ్య సమానత్వం, న్యాయమైన బదిలీలు, ప్రమోషన్లు, ఇతర సర్వీస్ సంబంధిత విషయాల్లో పారదర్శకత ఏర్పడతాయన్నారు. అనేక పాఠశాలల్లో బోధనేతర సిబ్బంది లేకపోవడంతో హెచ్‌ఎంలు తీవ్ర ఒత్తిడికి లోనవుతున్నారన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎస్.కె.రహీమ్, టి.సురేష్, బి.జి.హరనాథ్, కె.కె.ఈశ్వరరావు, జి.చిన్నికృష్ణంనాయుడు, వై.ప్రమీల, పి.శ్రీదేవి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ సూర్యచంద్రరావు

స.హ చట్టంపై అవగాహన అవసరం

ప్రజాశక్తి- శ్రీకాకుళం సిటీ

సమాచార హక్కు చట్టంపై యువతకు అవగాహన అవసరమని ప్రభుత్వ మహిళ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సూర్యచంద్రరావు అన్నారు. సమాచార హక్కు చట్టం అమల్లోకి వచ్చి 20 ఏళ్ల పూర్తయిన సందర్భంగా కళాశాలలో శుక్రవారం ఆమదాలవలస, రాజాం, పాలకొండ, తొగరాం, సీతంపేట, వీరఘట్టం, స్థానిక ప్రభుత్వ పురుషుల కళాశాల, మహిళా కళాశాల విద్యార్థులకు వ్యాసరచన, డిబేట్, ఎలక్యూషన్, క్విజ్ వంటి పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఆర్‌టిఐ యాక్ట్ 2005 ప్రవేశపెట్టి 20 ఏళ్లుఅయిన సందర్భంగా ప్రభుత్వం ఈ పోటీలు నిర్వహించాలని ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.చిన్నారావు, ఐక్యుఎసి కో-ఆర్డినేటర్ ఎస్.పద్మావతి, అకడమిక్ కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎం.మౌనిక, బాటని శాఖ అధిపతి ఎస్.రుద్రమ రాణి, వివిధ కళాశాలల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నివాళ్లర్పిస్తున్న విద్యార్థులు

ఘనంగా తిలక్ వర్ధంతి

కవిటి: మండల కేంద్రంలోని కళ్యాణి ఇంగ్లీష్ మీడియం పాఠశాల ఆవరణంలో బాలగంగాధర్ తిలక్ వర్ధంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ప్రిన్సిపాల్ బిందు మాధవి, ఎఒ రాణి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. అనంతరం ఉపాధ్యాయుడు సంతోష్ మాట్లాడుతూ తిలక్ స్వాతంత్ర్య పోరాటంలో కీలక పాత్ర పోషించారని, లాల్-బాల్-పాల్ త్రయంలో భాగంగా బ్రిటిష్ సామ్రాజ్యానికి గడగడలాడించిన మహా నాయకుడిగా తిలక్‌కు ప్రత్యేక స్థానం ఉందన్నారు. తిలక్ ఆశయాలు గుర్తుచేస్తూ విద్యార్థులు దేశ భవిష్యత్ కోసం కృషి చేయాలని ప్రిన్సిపాల్ బిందు మాధవి పిలుపునిచ్చారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం: స్థానిక శాంతి నికేతన ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో చైర్మన్ డి.కృష్ణమూర్తి రెడ్డి బాలగంగాధర్ తిలక్ చిత్రపటానికి పూలమాలతో నివాళ్లర్పించారు. కార్యక్రమంలో స్కూల్ మేనేజర్ కె.సి.పూరి, ఉపాధ్యాయులు సురేఖ, పద్మజ, రవి, శాంతి, యశోధ, జయలక్ష్మి, మీనా, సరోజిని, పార్వతి, ఇంటరాక్ట్ క్లబ్ ప్రెసిడెంట్ మోహన్ ప్రియ, సెక్రటరీ డి.హర్షవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వీధిదీపాలు వెలగక ఇబ్బందులు

సంతబొమ్మాళి: మండలంలోని నౌపడ పంచాయతీలో పలు ప్రాంతాల్లో వీధి దీపాలు పని చేయకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నౌపడలో మెయిన్ రోడ్‌లోనే కొన్నిచోట్ల లైట్లు మరమ్మతులకు గురయ్యాయి. పంచాయతీ పరిధిలోని కూర్మనాథ పురం, సీతానగరం, పల్లిపేట, నౌపడలో టెక్కలి వీధి, పాత పోలీస్ స్టేషన్ వీధి వద్ద వీధిలైట్లు లేక ప్రజలు చీకట్లో మగ్గాల్సిన పరిస్థితి ఏర్పడింది. పంచాయతీలో వీధిలైట్ల నిర్వహణను ప్రజా ప్రతినిధులు పట్టించుకోవడం లేదని పలువురు విమర్శిస్తున్నారు. స్థానికులు రాత్రి సమయాల్లో చీకటిలో నడవడం ప్రమాదకరంగా మారింది. ముఖ్యంగా వృద్ధులు, విద్యార్థులు, మహిళలు రాత్రి బయటకు రావడానికే భయపడుతున్నారు. పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పందించకపోవడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు తక్షణమే వీధి దీపాలు మరమ్మతు చేయాలని కోరుతున్నారు.

నౌపడ సచివాలయం వద్ద వెలగని వీధి దీపాలు

సంక్షేమం ప్రారంభించిందే టిడిపి

ప్రభుత్వ విప్ బెందాళం అశోక్

ప్రజాశక్తి- కవిటి

రాష్ట్రంలో సంక్షేమ పథకాలు ప్రారంభించిందే ఆంధ్రుల అభిమాన నటుడు నందమూరి తారక రామారావు అని, 80వ దశకంలోనే రెండు రూపాయలకే కిలో బియ్యంతో పాటు రూ.30 పింఛన్ అందించి బడుగు, బలహీన వర్గాలకు పట్టెడు అన్నం పెట్టిన ఘనత టిడిపికి దక్కిందని ప్రభుత్వ విప్, ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్ అన్నారు. వితంతు (ఫౌజ్) పింఛన్ల పంపిణీ కార్యక్రమం మండలంలోని రామయ్యపుట్టుగలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్యే అశోక్ వైసిపి నాయకులు, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసిపి పథకాలనే కాపీ కొడుతున్నారని కొందరు పనిలేని వాళ్లు, పనికిరాని వాళ్లు మాట్లాడుతున్నారని, వాస్తవానికి జగన్మోహన్ రెడ్డి చెడ్డీలు వేసుకునే సమయంలోనే టిడిపి ప్రభుత్వం సంక్షేమ పథకాలు ప్రారంభించిందని ఎమ్మెల్యే అశోక్ అన్నారు. మరోవైపు మోసం గ్యారంటీ అంటూ ఓ పదిమంది అక్కడక్కడా తిరుగుతున్నారని, ఎవరు ఎవరికి మోసం చేసారో ఒకసారి గమనించాలని ఎమ్మెల్యే హితవు పలికారు. వెయ్యి రూపాయలు పింఛను అని చెప్పి ఐదేళ్ల గడిపిన మీ ప్రభుత్వం మోసం చేసిందా? మూడు నెలలు బకాయిలతో సహా వచ్చిన వెంటనే ఇచ్చిన తాము మోసం చేశామా చర్చకు రావాలని ఎమ్మెల్యే సవాల్ చేశారు. అందరికీ అమ్మఒడి అంటూ ప్రగల్భాలు పలికి ఇంట్లో ఒక్కరికే అంటూ మాట మార్చింది మీరు కాదా అని ఎమ్మెల్యే ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే పెంచిన పింఛన్లు, ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతుంటే అంతమందికి తల్లికి వందనం, మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, అన్నదాత సుఖీభవతో పాటు తొందరలోనే ఉచిత బస్సు పథకం కూడా అమలు చేస్తామని, ఇంకా మిగిలింది కేవలం మహిళలకు నెలకు రూ.1500 పథకం మాత్రమేనని అది కూడా తొందరలోనే అమలు చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. వీటితో పాటు ప్రతి గ్రామంలో సిసి రోడ్లు, పలు అభివృద్ధి కార్యక్రమాలు కూటమి ప్రభుత్వం అమలు చేస్తుంటే, దొంగలను దోపిడీదారులను పరామర్శల పేరుతో జగన్మోహన్ రెడ్డి రెచ్చగొడుతూ రాష్ట్రాన్ని రావణకాష్టంలా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యంగా గతంలో భర్త చనిపోయిన వెంటనే మరుసటి నెల భార్యకు పింఛను అందించే సంప్రదాయం ఉండేదని, గత వైసిపి ప్రభుత్వం దానికి కూడా మంగళం పాడి ఆరు నెలలకు ఒకసారి పింఛన్ అనడంతో వితంతువులకు సమస్యలు మొదలైనట్టు ఎమ్మెల్యే తెలిపారు. వారి సమస్యలు గుర్తించిన ప్రభుత్వం ప్రస్తుతం ఫౌజ్ పింఛన్లు అందిస్తోందని, మరి కొద్ది రోజుల్లోనే రాష్ట్రంలోని వితంతువులందరికీ పింఛన్లు అందిస్తారని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన ఇన్‌ఛార్జి దాసరి రాజు, నాలుగు మండలాల ఎంపిడిఒలు, నాలుగు మండలాల టిడిపి అధ్యక్షులు, ఎఎంసి, పిఎసిఎస్‌తో పాటు పలు కార్పొరేషన్ల చైర్మన్లు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే అశోక్

నోట్ పుస్తకాలు అందజేస్తున్న నేతాజీ దంపతులు తదితరులు

విద్యార్థులకు పుస్తకాలు అందజేత

ప్రజాశక్తి- కంచిలి

మండలంలోని బొగాబెనీ పాఠశాల విద్యార్థులకు శుక్రవారం గ్రామానికి చెందిన నేతాజీ, గాయత్రి దంపతులు ఉచితంగా నోట్ పుస్తకాలతో పాటు డ్రాయింగ్ మెటీరియల్‌ను అందజేశారు. తమ కుమార్తె నైసా మొదటి పుట్టినరోజు సందర్భంగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ పొందర లిలిథ, హెచ్‌ఎం రమణారావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలకు దాతల సహకారం ఉంటే మరింత అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మదన్ మోహన్, శరత్ చంద్ర పాల్గొన్నారు.

కమ్యూనిటీ భవనాన్ని ప్రారంభిస్తున్న శిరీష, వెంకన్న చౌదరి

కమ్యూనిటీ భవనం ప్రారంభం

ప్రజాశక్తి- పలాస

ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటకు కట్టుబడి గ్రామంలో కమ్యూనిటీ భవనం నిర్మాణం చేపట్టి గ్రామానికి అంకితం చేస్తున్నామని ఎమ్మెల్యే గౌతు శిరీష, గౌతు లచ్చన్న బడుగు బలహీన వర్గాల సంస్థ (గ్లో సంస్థ) కార్యదర్శి, టిడిపి నియోజకవర్గ సమన్వయకర్త యార్లగడ్డ వెంకన్న చౌదరి అన్నారు. మండలం చిన్న నీలావతిలో గ్లో సంస్థ ఆధ్వర్యంలో గౌతు శిరీష, వెంకన్న చౌదరి సొంత డబ్బులు రూ.15 లక్షలతో కమ్యూనిటీ భవనం నిర్మాణం చేపట్టి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి హయాంలో కమ్యూనిటీ భవనం కోసం ఇబ్బందులు పెట్టడంతో తాము నిర్మాణం చేపట్టి ఇస్తామని చెప్పి పూర్తి చేసి ప్రారంభం చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ మల్లా శ్రీనివాసరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి పి.విఠల్‌రావు, ఎంపిడిఒ వసంత కుమార్, కుత్తుం లక్ష్మణ్ కుమార్, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న డైరెక్టర్ నాగేశ్వరరావు

నూతన పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి- టెక్కలి రూరల్

టెక్కలి ఆదిత్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ ఇంజినీరింగ్ కళాశాలలో డేటా సైన్స్ విభాగ అధ్యాపక బృందం డాక్టర్ నరేష్ తంగుడు సారథ్యంలో సిహెచ్ అనీల్ కుమార్, ఎ.వి ప్రభాకర్, ఎండిఆర్ శివసంతోష్‌లు రచించిన పైథాన్ ప్రోగ్రామింగ్ అనే నూతన పుస్తకాన్ని కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి.నాగేశ్వరరావు శుక్రవారం తన ఛాంబర్‌లో ఆవిష్కరించారు. ప్రస్తుతం డేటాసైన్స్ రంగంలో అత్యధిక ప్రాధాన్యత సంతరించుకున్న ఈ పైథాన్ ప్రోగ్రామింగ్‌తో పాటు పలు నూతన పరిశోధనలు చేసే విద్యార్థులకు, అధ్యాపకులకు ఈ పుస్తకం ఎంతగానో ఉపయోగ పడుతుందని డైరెక్టర్ నాగేశ్వరరావు పేర్కొన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ఎస్.శ్రీనివాసరావు, ఎంసిఎ విభాగాధిపతి డాక్టర్ ఎస్ విష్ణుమూర్తి, బోధన, బోధనేతర సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

పొందూరు: తొలి అడుగు కార్యక్రమంలో మాజీ ఎంపిపి ప్రమీల

టిడిపితోనే అభివృద్ధి

ప్రజాశక్తి- పలాస

కూటమి ప్రభుత్వ హయంలోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యపడుతుందని ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. మండలం నీలావతిలో సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా ప్రజలకు కలిసి ప్రభుత్వ పాలన తీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం పింఛన్లు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాడిలోనే మెనిఫేస్టోలో ప్రకటించిన విదంగా సూపర్ సిక్స్ 80 శాతం సంక్షేమ పథకాలు ప్రజలకు అందించడం జరిగిందన్నారు. ఎంపిడిఒ వసంత కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి పి.విఠల్ రావు, కుత్తుం లక్ష్మణ్ కుమార్, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నరసన్నపేట: మండలం, కొత్తపోలవలస పంచాయతీలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి పోస్టర్లు పంపిణీ చేసి ఏడాది పాలనలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు ఇసా అప్పారావు, మండల ప్రధాన కార్యదర్శి అడపా చంద్రశేఖర్, సర్పంచ్‌లు పట్ట ప్రభాకరరావు, నాగేన సూరన్నాయుడు, మానికల సూర్యనారాయణ, ఆనందరావు, ప్రసాద్, గండేటి నాగభూషణ్ తదితరులు పాల్గొన్నారు.

పొందూరు: అర్హతే ప్రామాణికంగా పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను ప్రభుత్వం అందజేస్తుందని మాజీ ఎంపిపి కూన ప్రమీల అన్నారు. మండలం తోలాపిలో తొలి అడుగు కార్యాక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం ఏడాది పాలనపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోస్టర్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి పప్పల అప్పలనాయుడు, టిడిపి నాయకులు శ్రీనివాసరావు, గంగాధర్, రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

మీటర్ రీడర్లకు అకౌంటు ద్వారా జీతాలు చెల్లించాలి

ప్రజాశక్తి- పలాస

విద్యుత్ సంస్థలో పని చేస్తున్న మీటర్ రీడర్లకు ఎస్.క్రో అకౌంటు ద్వారానే జీతాలు చెల్లించాలని, వారి సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని పలాస డివిజన్ ఎఐటియుసి ప్రధాన కార్యదర్శి చాపర వేణుగోపాల్ డిమాండ్ చేశారు. శుక్రవారం వేదిక కళ్యాణ మండపంలో జిల్లా మీటర్ రీడర్లతో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ సంస్థలో సుమారుగా 4,500 మంది రీడర్లు 20 ఏళ్ల నుంచి పనిచేస్తున్నారని, వీరందరికీ ఎస్ క్రో అకౌంట్ ద్వారా జీతాలు చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. యాజమాన్యం కొన్ని సమస్యల పరిష్కారానికి ముందుకు వచ్చినా అమలు చేయకపోవడం ఆందోళనకర విషయమన్నారు. మీటర్ రీడర్లపై కాంట్రాక్టర్లు ఒత్తిడి చేసి బిల్లింగ్ 10వ తేదీ నాటికి పూర్తి చేయాలని ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. స్మార్ట్ మీటర్లు రావడంతో మీటర్ రీడర్లు ఉపాధి పోయే పరిస్థితి వచ్చిందన్నారు. కార్యక్రమంలో జిల్లా మీటర్ రీడర్స్ అందరూ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

ఎన్నికైన నూతన కార్యవర్గ సభ్యులు

నూతన కార్యవర్గం

అధ్యక్షులుగా బైపల్లి ఓంకార్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా దూగాన భాస్కరరావు, పలాస డివిజన్ అధ్యక్షులుగా జీరు ప్రేమ్ భూషణ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా శంఖు చంద్రశేఖర్‌లను ఎన్నుకున్నారు.

పలాస : వినతిపత్రం అందజేస్తున్న ఎపి ఎన్‌జిఒ నాయకులు

ఎన్‌జిఒ భవనాన్ని పూర్తి చేయాలి

ప్రజాశక్తి- పలాస

పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ కాశీబుగ్గ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దారిలో గల ఎపి ఎన్‌జిఒ హోం భవనం అసంపూర్ణంగా ఉందని నిధులు లేక నిర్మాణం జరగలేదని నిధులు మంజూరు చేసి పూర్తి చేయాలని ఎపి ఎన్‌జిఒ సంఘం సంఘం అధ్యక్షులు బోనెల గోపాల్ అన్నారు. శుక్రవారం టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే శిరీష గ్రీవెన్స్‌లో ఆమెకు వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఉపాధ్యక్షులు శ్రీనివాసరావు పాల్గొన్నారు. అలాగే శ్రీనివాస్ నగర్ ప్రాంతంలో మాస్టర్ డ్రైనేజీ నిర్మించాలని కాలనీవాసులు కోరారు. కార్యక్రమంలో యవ్వారి.మోహనరావు, రమణమూర్తి నాయుడు, కణితి ఈశ్వరరావు, మోస హరినాథ్, పాఠక్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

ఆమదాలవలస: ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని వెంటనే పరిష్కరించడమే ప్రజాదర్బార్ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని టిడిపి జిల్లా కార్యదర్శి మొదలవలస రమేష్ తెలిపారు. పట్టణంలోని టిడిపి కార్యాలయం వద్ద ప్రజాదర్బార్ నిర్వహించారు. నాలుగు మండలాలు, మున్సిపాలిటీ పరిధి నుంచి వచ్చిన ప్రజలు విభిన్న సమస్యలపై అర్జీలు సమర్పించారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు సంపదరావు మురళీ, నియోజకవర్గ యాదవ సంఘం అధ్యక్షులు మురళీధర్, బి.వి రమణమూర్తి, గురుగుబెల్లి నాగేశ్వరరావు, రీసు చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి- రణస్థలం

మండల కేంద్రంలో ఉన్న కౌముది జూనియర్ కళాశాలలో జె.ఆర్.పురం ఎస్ఐ ఎస్.చిరంజీవి ఆధ్వర్యంలో శుక్రవారం సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రస్తుతం జరుగుతున్న వివిధ రకాల సైబర్ నేరాలు, వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలకు సంబంధించిన వీడియోలు, సైబర్ క్రైమ్‌పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌లను ప్రదర్శించి, సదస్సుకు హాజరైన విద్యార్థులకు అవగాహన కల్పించారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్, స్వీయ రక్షణ, బాల్య వివాహాలు, ఆన్‌లైన్ వేధింపులు, ఈవ్ టీజింగ్ తదితర చట్టాలపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. సైబర్ నేరాలపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలన్నారు. విద్యార్థులంతా నిషేధిత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు ఖచ్చితంగా హెల్మెట్ ధరించాలని సూచించారు.

రణస్థలం : విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ చిరంజీవి

లావేరు: బుడుమూరు ఉన్నత పాఠశాలలో నారీశక్తి కార్యక్రమాన్ని నిర్వహించారు. సోషల్ మీడియా దుష్ప్రభావాలపై, బాల్య వివాహాలపై లావేరు ఎస్ఐ లక్ష్మణరావు వివరించారు. కార్యక్రమంలో జీవశాస్త్ర ఉపాధ్యా యులు పూజారి గోవిందరావు, హెచ్‌ఎం రువ్వ పూర్ణచంద్రరావు ఉన్నారు.

జిల్లాకో పరీక్షల బోర్డు ఏర్పాటు

టెక్కలి: పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్ని రకాల పరీక్షల్లో మార్పులు తీసుకు రానున్నారు. ప్రస్తుతం ఉన్న డిసిఇబిఇలను రద్దు పరిచి వాటి స్థానంలో పరీక్షల బోర్డుని ఏర్పాటు చేయనున్నారు. నూతనంగా ఏర్పాటు కానున్న బోర్డుకు జిల్లా విద్యాశాఖాదికారి చైర్మన్‌గా, సహాయ కమీషనర్‌గా వ్యవహరించగా సార్వత్రిక విద్యాపీఠం నుంచి సమన్వయ అధికారులను కార్యదర్శులుగా నియమించనున్నారు. హెచ్‌ఎంలను అకడమిక్ కార్యదర్శులుగా నియమిస్తారు. 1 నుంచి పదో తరగతి వరకు సంబంధించిన అన్ని రకాల ప్రశ్నాపత్రాలు ఈ బోర్డు ద్వారానే రూపొందిస్తారు. పదో తరగతి పబ్లిక్ ప్రశ్నాపత్రాలు మినహా మిగిలిన అన్ని రకాల ప్రశ్నాపత్రాలు ఈ బోర్డు ద్వారానే తయారుచేస్తారు. ప్రశ్నాపత్రాల ప్రమాణాలను రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణా మండలి నిర్ణయిస్తుంది. రాష్ట్ర పాఠశాల ప్రామాణిక అథారిటీని ఏర్పాటు చేస్తారు. ప్రస్తుత మార్పుల ఆధారంగా విద్యార్థుల సామర్థ్యాలను మదింపు చేస్తారు. పదో తరగతి పరీక్షల విభాగాన్ని స్వయం ప్రతిపత్తి విభాగంగా మార్చనున్నారు. వృత్తివిద్యా కోర్సుల ప్రాక్టికల్స్, పరీక్షలు ఇక నుంచి బోర్డు నిర్ణయిస్తుంది. పాఠశాల స్థాయిలో నైపుణ్యాభివృద్ధి కోర్సులను నిర్వహిస్తారు. వీటిని మదింపు చేసి పదవతరగతి బోర్డు ధ్రువీకరణ పత్రాలు జారీ చేస్తారు. కూటమి ప్రభుత్వ హయాంలో పరీక్షల కోసం బోర్డు ఏర్పడడం పరిశీలిస్తే సుమారు 50 ఏళ్ల తర్వాత కొత్తగా నిర్ణయం తీసుకోనున్నారు.

సన్మానిస్తున్న గ్రామస్తులు

బదిలీ ఉపాధ్యాయులకు సన్మానం

ప్రజాశక్తి- కవిటి

మండలంలోని కొండిపుట్టుగ ప్రాథమిక పాఠశాలలో ఎనిమిదేళ్ల పాటు సేవలందించిన ఉపాధ్యాయులు అశోక్, రవి బదిలీపై వారి సొంత మండలాలకు వెళ్లిన సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో శుక్రవారం వారిని ఘనంగా సన్మానించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నర్తు సోమేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎంఇఒ-2 సనపల రామకృష్ణ, బెలగాం కాంప్లెక్స్ హెచ్‌ఎం ఈశ్వర్ ఆచారి, శిలగాం పాఠశాల హెచ్‌ఎం శ్రీధర్, ఇంటెనుక పాపారావు, మొర్రి గోపి, కొర్రాయి రామారావు, త్రిలోచన బిసాయి, లక్ష్మణమూర్తి, శ్రీరామ్ బిసాయి, మురళి ప్రకాష్, ఆనింగి నాగేశ్వరరావు తదితరులు హాజరై శుభాకాంక్షలు తెలిపారు. పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ పుష్ప, గ్రామ పెద్దలు కూర్మారావు, మాధవరావు, లక్ష్మీ తదితరులు ఉపాధ్యాయుల సేవలను కొనియాడారు.

ధ్రువపత్రాన్ని అందజేస్తున్న విప్ అశోక్

మాలీ పూజారులకు బిసి ధ్రువపత్రాలు

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

మండలంలో కొలిగాం, కీర్తిపురం, పాయతారీ పంచాయతీలో ఉన్న మాలీ పూజారుల సామాజిక తరగతికి ఎట్టకేలకు ప్రభుత్వ విప్ డాక్టర్ బెందాలం అశోక్ కృషితో బిసి సర్టిఫికెట్లు జారీ కావడం సర్వత్రా అభినందనలు తెలిపారు. సర్టిఫికెట్ జారీ సందర్భంగా మండల టిడిపి అధ్యక్షులు లోపింటి పద్మనాభం నిరుపేద కుటుంబాలకు చెందిన మాలీలు ఆలయాల్లో పూజార్లుగా బాధ్యతలు నిర్వహిస్తూ జీనోపాధి పొందుతున్నారన్నారు. రాష్ట్ర విభజన సమయంలో అప్పటివరకు బిసిలో ఉండే మాలీ పూజారులకు ఒసిలుగా నమోదు కావడంతో గత ఐదేళ్లలో బిసి సర్టిఫికెట్లు జారీ కాకపోవడంతో ప్రభుత్వ విప్ దృష్టికి తీసుకురావడంతో విప్ చేసిన కృషితో బిసి సర్టిఫికెట్లు జారీ అయిందని పద్మనాభం తెలిపారు. ఈ సందర్భంగా విప్‌ను గ్రామస్తులు, టిడిపి నాయకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో తహశీల్దార్ వెంకటరావు, పిఎసిఎస్ అధ్యక్షుడు పెద్దిన బాబ్జీ, జనసేన ఇన్‌ఛార్జి దాసరి రాజు, టిడిపి నాయకులు దక్కత ఢిల్లీరావు, ప్రకాష్‌నాయక్, గిన్ని బాలరాజు, దక్కత కామేశ్వరరావు, టౌన్ టిడిపి అధ్యక్షులు పత్రి తవిటయ్య తదితరులు పాల్గొన్నారు.

క్షతగాత్రునికి అండ

ప్రజాశక్తి- కవిటి

రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి జీవన్మరణ పోరాటం చేస్తున్న కర్రి మేఘనాథ్‌కు అదే గ్రామానికి చెందిన పాండవ తారకేశ్వరరావు రూ.10 వేలు ఆర్థిక సాయం చేసి మానవత్వం చాటుకున్నారు. జూలై 24న జరిగిన ప్రమాదంలో మేఘనాథ్ తల, వెన్నెముకకు తీవ్ర గాయాలవడంతో వైజాగ్ అస్పత్రిలో అత్యవసర చికిత్స పొందుతున్నాడు. వైద్యులు రూ.10 లక్షల వరకు ఖర్చవుతుందని చెబుతున్నారు. దీంతో దాతల సాయం కోసం మేఘనాథ్ కుటుంబం ఎదురుచూస్తోంది. ఈ సందర్భంగా రూ.10 వేలు అందించిన తారకేశ్వరరావు మాట్లాడుతూ మనం ఇచ్చే ప్రతి రూపాయి బాధితుడికి ప్రాణం పోసే ఔషధం. దాన్ని దృష్టిలో ఉంచుకుని దాతలు సాయం చేసేందుకు ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బడే రామారావు, తాతారావు, త్రినాథ్, కోటేష్, భాస్కరరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
KKM METALS
MANUFACTURER & SUPPLIER
MANUFACTURING OF ALUMINIUM UTENSILS DEALS A TO Z TENT HOUSE & HOTEL MATERIALS
All kinds of
✦ TENT HOUSE MATERIALS
✦ HOTEL ALUMINIUM UTENSILS
✦ STAINLESS STEEL UTENSILS
✦ MAHARAJA CHAIRS ✦ STEEL SOFAS
✦ WOODEN SOFAS ✦ STEEL CHAIRS
✦ PLASTIC CHAIRS ALL COLOUR
FLOOR CARPETS ETC.,
DEALERS FOR
NATIONAL CHAIRS,
SUNDARAM CARPETS,
OBETEE CARPETS.
KRISHNA KIRAN
KISHORE KUMAR
CELL: 09246636591
SHED NO: F1,F2,F3,F4 & PLOT NO:36, INDUSTRIAL PARK, NAVABHARATJN., SRIKAKULAM-532415, Email: kkm.sklm@gmail.com

ప్రతి అక్షరం - ప్రజల పక్షం
ప్రజాశక్తి
తెలుగు దినపత్రిక
45th Years ANNIVERSARY
ప్రత్యేక అనుబంధం
శ్రీకాకుళం జిల్లా
Advt. Feature
శనివారం 02-8-2025 16 పేజీలు

ప్రజాశక్తికి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
'ప్రతి అక్షరం - ప్రజల పక్షం' అనే నినాదంతో ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతున్న ప్రజాశక్తి దినపత్రికకు 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు...
శ్రీ పోకతోట సింహాచలం గారు
ఛైర్మన్,
రవితేజ డవలపర్స్
గమనిక : మా దగ్గర SUDA,VUDA Plantation Concept Venture లు అందరికీ అందుబాటు ధరల్లో లభ్యం కాగలవు.
8074734241, 9440116404
RAVITEJA DEVELOPERS
2nd Floor, KIMS ROAD, Opp : Vishal Mart, Beside: Medi Cover Hospital, Srikakulam - 532 001
email : ravitejadevelopers5@gmail.com

45 అక్షర ప్రస్థానం

ప్రజాశక్తి - శ్రీకాకుళం

1980 సంవత్సరపు చివరి రోజులు. అఖిలపక్ష రైతు ఉద్యమం రాష్ట్ర రాజకీయాలను ఉర్రూతలూపింది. మూడు నెలల పాటు రకరకాల పిలుపులతో రాష్ట్రం వేడెక్కింది. వారపత్రికగా నడుస్తున్న ప్రజాశక్తి ఉద్యమావసరాలకు సరిపోవడం లేదనే ఆవేదన పెరుగుతోంది. మరోవైపున పత్రికల విస్తరణ ఊపందుకుంది. అలాంటి తరుణంలో సిపిఎం పశ్చిమబెంగాల్ కమిటీ నుంచి అనుకోని ప్రతిపాదన వచ్చింది. 60వ దశకంలో ఆంధ్రప్రదేశ్ కమిటీ తన దినపత్రిక అచ్చు యంత్రాన్ని బెంగాల్ కమిటీకి విక్రయించింది. దానిపైనే అప్పటివరకూ బెంగాల్‌వారు గణశక్తిని సాయంకాలపు పత్రికగా ప్రచురిస్తున్నారు. ఇప్పుడు తాము కొత్త మిషన్ కొంటున్నామని, పాత మిషన్ కావాలంటే అప్పటి ధరకే అందజేస్తామన్నది వారి ప్రతిపాదన. దీనిపై సీనియర్ నాయకులు వెనువెంటనే చర్చించి ఆమోదించారు. ప్రజాశక్తి వారపత్రికను దినపత్రికగా వెలువరించాలని నిర్ణయించారు.

1981 ఆగస్టులో ప్రజాశక్తి వార పత్రిక ప్రచురణ ఆగింది. 'వార పత్రికగా సెలవు...దినపత్రికగా మీ సేవకు సిద్ధం' అంటూ నాటి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి, ప్రజాశక్తి దినపత్రిక ప్రథమ సంపాదకులు మోటూరు హనుమంతరావు వీడ్కోలు సంపాదకీయం రాశారు. దినపత్రిక సన్నాహాలు మొదలయ్యాయి. నిజానికి ప్రజాశక్తికి 60 ఏళ్లకు పైగా చరిత్ర ఉంది. 40వ దశకంలో అది ప్రజల పత్రికగా, శ్రమజీవుల వాణిగా పేరొందింది. భాషా

(మిగతా...2లో)

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
మెడికవర్
హాస్పిటల్స్
శ్రీకాకుళం
మెడికవర్ అంటే కేవలం హాస్పిటల్ కాదు
మీ కుటుంబంలో ఒకరు !
మల్టీ స్పెషాల్టీ వైద్య సేవలు
• కార్డియాలజీ • జనరల్ మెడిసిన్ • పీడియాట్రిక్స్
• కార్డియోథొరాసిక్ సర్జరీ • పల్మనాలజీ • నియోనెటాలజీ
• ఆర్థోపెడిక్స్ • యూరాలజీ • ఎనస్థీషియాలజీ
• జాయింట్ రిప్లేస్‌మెంట్ సర్జరీ • నెఫ్రాలజీ • ఫిజియోథెరపీ
• స్పోర్ట్స్ మెడిసిన్ • జనరల్ సర్జరీ • డెర్మటాలజీ
• న్యూరాలజీ • లాప్రోస్కోపి సర్జరీ • డెంటల్ కేర్
• న్యూరోసర్జరీ • గ్యాస్ట్రోఎంటరాలజీ • క్రిటికల్ కేర్
• స్పైన్ సర్జరీ • గైనకాలజీ • ఎమర్జెన్సీ మెడిసిన్
న్యూ బ్రిడ్జి రోడ్, సింహ ద్వారం దగ్గర, శ్రీకాకుళం 040 6833 4455

DR. B. R. AMBEDKAR UNIVERSITY
ETCHERLA, SRIKAKULAM DIST.
Prof. Dr. K. R. RAJANI
Vice Chancellor, Dr. BRAU.
కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్, కామర్స్, లా ఎడ్యుకేషన్
ఏపీ పీజీసెట్ ద్వారా :
▸ ఎం.కాం.
▸ ఎం.ఎ. (ఎకనామిక్స్)
▸ ఎం.ఎ. (రూరల్ డెవలప్‌మెంట్)
▸ ఎం.ఇడి.
▸ ఎం.ఎల్.ఐ.సి.
▸ ఎం.ఎ. (సోషల్‌వర్క్)
▸ ఎం.ఎ. (ఇంగ్లీష్)
▸ ఎం.ఎ. (తెలుగు)
▸ ఎం.జె.ఎం.సి.
▸ ఎం.ఎ. (తత్వశాస్త్రం)
ఎడ్‌సెట్ ద్వారా :
▸ బి.ఇడి. (ఎస్ఈ-ఎంఆర్)
లాసెట్ ద్వారా :
▸ ఎల్.ఎల్.బి. (మూడేళ్లు)
ఐసెట్ ద్వారా :
▸ ఎల్.బి.ఎ.
జాతీయ ప్రవేశం ద్వారా :
▸ ఐ.టి.ఇ.పి.
కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ :
ఏపీ ఈఏపీసెట్, ఏపీ ఈసెట్ ద్వారా :
▸ బి. టెక్. (సిఎస్ఈ)
▸ బి. టెక్. (మెకానికల్)
▸ బి. టెక్. (సివిల్)
▸ బి. టెక్. (ఈసిఈ)
▸ బి. టెక్. (ఈఈఈ)
ఐసెట్ ద్వారా : ▸ ఎం.సి.ఎ.
కాలేజ్ ఆఫ్ సైన్స్ :
ఏపీ పీజీసెట్ ద్వారా :
▸ ఎం. ఎస్సీ. (బయోటెక్నాలజీ)
▸ ఎం. ఎస్సీ. (మైక్రోబయాలజీ)
▸ ఎం. ఎస్సీ. (ఆర్గానిక్ కెమిస్ట్రీ)
▸ ఎం. ఎస్సీ. (అనలటికల్ కెమిస్ట్రీ)
▸ ఎం. ఎస్సీ. (మేథ్‌మెటిక్స్)
▸ ఎం. ఎస్సీ. (అప్లైడ్ మేథమెటిక్స్)
▸ ఎం. ఎస్సీ. (ఫిజిక్స్)
▸ ఎం. ఎస్సీ. (జియాలజీ)

45 ఏళ్ల అక్షర ప్రస్థానం

మొదటిపేజీ తరువాయి

సంస్కృతి తదితర అంశాల్లోనూ ప్రజా ప్రయోజనాలకు పట్టం కట్టింది. ఇది సహించలేని వాళ్లు 'పెద్ద బాలశిక్ష ఫెయిల్– ప్రజాశక్తి పాస్' అంటూ అక్కసు వెలిబుచ్చేవారు. చదువురాని వాళ్లనూ చైతన్యపరిచేలా పదునైన భాషలో పత్రిక రావడమే వారి ఆగ్రహానికి కారణం.

ప్రజాశక్తి ప్రభుత్వ నిర్బంధానికి గురైన తర్వాత మళ్లీ సాధారణ పరిస్థితులు ఏర్పడి పత్రికను పునరుద్ధరించినా, ఆ పేరుతో గాక విశాలాంధ్ర పేరుతో వచ్చింది. మళ్లీ రాజకీయావసరాల రీత్యా 1968 నుంచి సుమారు 13 ఏళ్ల పాటు ప్రజాశక్తి వారపత్రికగా నడిచింది. వారపత్రిక తేవడానికి అవసరమైనంత మేరకు కంపోజింగ్, ప్రెస్ ఉన్నాయి. దినపత్రికగా తీసుకురావడానికి చాలా సిబ్బంది కావాలి. యంత్రాంగమూ పెరగాలి. మూడు నెలల ముందు సన్నాహాలు మొదలయ్యాయి. సుందరయ్య ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. మోటూరు హనుమంతరావు పత్రికా నిర్వహణ సంబంధమైన ఏర్పాట్లు చూశారు.

ప్రజాశక్తి దినపత్రికగా రాబోతుందన్న వార్త వామపక్ష ప్రగతిశీల వాదులకు ఎంతో ఉత్సాహాన్నిచ్చింది. నాయకుల ద్వారా దాతలు సహాయ సహకారాలు అందజేశారు. పుచ్చలపల్లి సుందరయ్య అధ్యక్షతన నిర్వహించిన సభలో ఎ.ఎం.ఎస్ నంబూద్రిపాద్ పత్రిక తొలి ప్రతిని ఆవిష్కరించారు. ఆ సందర్భంగానే సుందరయ్య... కమ్యూనిస్టులు పత్రికను ఎంత విలువైనవిగా పరిగణిస్తారో వివరించారు. అప్పటివరకూ విశాలాంధ్ర మాత్రమే వామపక్ష దినపత్రికగా వెలువడుతుండేది. కమ్యూనిస్టు పత్రికలంటే అదే నమూనాలో ఊహించేవారు. సాధారణ వార్త ఎంత ముఖ్యమైనదైనా, అంతకంటే పార్టీ సంబంధమైన వార్తకే ప్రథమ ప్రాధాన్యతనివ్వడం, ఉద్యమ సంబంధమైన నాయకుల ప్రకటనలు మొదటిపేజీలో ఇవ్వడం ఇందులో ప్రధానాంశం. అయితే ప్రజాశక్తిని కేవలం వ్యూస్ పేపరుగా కాక న్యూస్ పేపర్‌గా తీసుకురావాలని నాయకత్వం భావించింది. అంటే కేవలం పార్టీ సంబంధిత వార్తలు మాత్రమే కాకుండా, అన్ని రకాలైనవి ఇవ్వాలని నిర్ణయమైంది. ఇదో కొత్త ఒరవడి. అయితే దాన్ని సంపూర్ణం గావించడానికి చాలా కాలం పట్టింది. ప్రజాశక్తి దినపత్రిక పున్నప్రారంభమైన కొద్ది రోజుల్లోనే కారల్ మార్క్స్ శతజయంతి ఉత్సవాలు వచ్చాయి. అ పైన సిపిఎం జాతీయ మహాసభలు విజయవాడలో అపూర్వంగా జరిగాయి. ఇవన్నీ కూడా పాఠకులకు ఆసక్తికరమైన సందర్భాలు కావడంతో పత్రిక చురుగ్గా నడిచింది. ఆదివారం అనుబంధం విభిన్నంగా ఉందని అభినందనలు వచ్చాయి. పెద్ద యంత్రాంగం లేకున్నా ఉత్సాహవంతులైన యువ పాత్రికేయులే శ్రమపడి రాస్తుండేవారు.

ప్రత్యేకతలు... ప్రతిబంధకాలు

1984లోనే తొలిసారిగా పరిశ్రమల సంచిక, స్వాతంత్ర్య దినోత్సవ ప్రత్యేక సంచికలు విడుదలయ్యాయి. ఇవన్నీ పత్రిక స్థాయి పెరిగేందుకు దోహదపడ్డాయి. 1984లో ఇందిరాగాంధీ హత్య జరిగినప్పుడు ప్రజాశక్తి ప్రచురించిన పెద్ద ఫొటో హిందూ దినపత్రిక తర్వాత అత్యుత్తమంగా ఉన్నట్లు ప్రశంసించారు. ఇవన్నీ ఉన్నా న్యూస్ ప్రింట్ వ్యయం, జీతభత్యాలు వగైరాలు పెరగడంతో, పత్రిక నిర్వహణ కష్టంగా మారింది. అడ్వర్‌టైజ్‌మెంట్లు చాలని స్థితి. ఆ దశలో యాజమాన్యం ఆరు పేజీల పత్రికను నాలుగు పేజీలకు తగ్గించాలని నిర్ణయించింది. ఇతర పత్రికల పోటీని తట్టుకోవడమే కష్టంగా ఉన్న తరుణంలో ఉన్న పేజీలను తగ్గించడం, పత్రికల్లో వచ్చే ప్రధాన విషయాలేవీ దెబ్బతినకుండా ముందే తగు ప్రణాళిక తయారైంది. ఏమైనా ప్రజాశక్తి రాజకీయ నిబద్ధత, పాఠకాభిమానం దాన్ని నిలబెట్టాయి. పేజీల తగ్గింపు పత్రిక సర్క్యులేషన్‌ను తీవ్ర ప్రభావితం చేయకపోవడం ఆశ్చర్యకరమైన వాస్తవం. ఒక ప్రధాన దినపత్రిక నాలుగు పేజీలతో వెలువడి నిలదొక్కుకున్న దానికి నిలువుటద్దం. అయితే అది కోరుకున్న పరిస్థితి ఏమీ కాదు. వీలు చిక్కగానే ప్రజాశక్తి తిరిగి ఆరు పేజీలకు పెరిగింది.

ఈ కాలమంతటా సాంకేతికంగానూ, సిబ్బంది దృష్ట్యాను ప్రజాశక్తి హంగులు సమకూర్చుకుంటూనే వచ్చింది. ఉన్నంతలో అదనపు ఆకర్షణలు, శీర్షికలను జత చేసింది. అన్నిటికన్నా ముఖ్యంగా రాజకీయ నైశిత్యాన్ని నిలబెట్టడంలో విశేష కృషి చేసింది. రాష్ట్రంలోని రాజకీయ సీనియర్ నాయకుల్లో ఒకరుగా, కమ్యూనిస్టు వ్యాఖ్యాతల్లో అగ్రగణ్యుడుగా పేరెన్నికగన్న మోటూరు సంపాదకీయం దానికి పెద్ద పెట్టుబడి కాగా, ఉత్సాహం, అంకితభావం గల సంపాదకవర్గం, యాజమాన్యం, సిబ్బంది దాన్ని ముందుకు నడిపే సైన్యంగా పనిచేశారు. అప్పటికే రంగంలో ఉన్న పత్రికలకు ధీటుగా అది ముందుకు సాగింది.

1984 ఎన్నికల పోరాటంలో ప్రజాశక్తి ఇచ్చిన సమాచారం, ప్రత్యేక ఫీచరింగ్ నినాదాలు వంటివి అందరినీ ఆకర్షించాయి. 1985లో కారంచేడులో దళితులపై హత్యాకాండ జరిగింది. ఆ వార్తను ముందుగా ఇచ్చిన వాటిలో ప్రజాశక్తి ఒకటి. తర్వాత కూడా ఆ వివరాలను ప్రత్యేక ప్రాధాన్యతతో ఇస్తూ వచ్చింది. 1985 మే 25న సుందరయ్య కన్నుమూశారు. పత్రిక మొదటి పేజీలో ఆయన పెద్ద ఫోటోతో రాసిన లీడ్ పాఠకులను కదిలించింది. లౌకిక పార్టీల ఆధ్వర్యంలో సాగిన ఉద్యమాలకు ఎప్పుడూ ప్రజాశక్తి వాణిలా పని చేస్తూ వచ్చింది. దానితో పాటు పలు శీర్షికల ద్వారా రాజకీయ, సైద్ధాంతిక చైతన్యం పంచిపెట్టింది.

1988 డిసెంబర్‌లో వంగవీటి మోహనరంగా హత్యానంతరం అల్లర్లు తీవ్ర ఉద్రిక్తతలకు దారితీశాయి. సంయ మనంతో, సమతుల్యతతో వ్యవహరించి వాస్తవాలను వెలికితీసి ప్రచురించింది. 1987 తర్వాత రాజీవ్‌గాంధీ బోఫోర్స్ కుంభకోణం దేశాన్ని కుదిపేసింది. ఆ సమాచారాన్ని తేవడంలో ప్రజాశక్తి ప్రముఖ పాత్ర వహించింది. హిందూ దినపత్రిక సహ సంపాదకునిగా ఉన్న ఎన్.రామ్ బోఫోర్స్ కుంభకోణం తాలూకా కీలక పత్రాలను తమ పత్రికలో ప్రచురించడానికి అప్పటి సంపాదకులు అంగీకరించనందున ఇతర పత్రికల ద్వారా విడుదల చేశారు. తెలుగులో ఆయన ప్రజాశక్తిని ఎంచుకున్నారు. బోఫోర్స్ వార్తల ఫీచరింగ్‌తో వచ్చిన ప్రజాశక్తి మార్కెట్లో పెద్ద సంచలనమైంది. ఆ నేపథ్యంలో 1989లో కేంద్రంలో నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం వచ్చింది. రాష్ట్రంలోని తెలుగుదేశం ఓడిపోయి, కాంగ్రెస్ అధికారం చేపట్టడంతో ప్రజాశక్తి రాజకీయ బాధ్యత పెరిగింది. రాజకీయాంశాలతో పాటు పత్రిక ఆదాయాన్ని పెంచే అడ్వర్‌టైజ్‌మెంట్లు, ఇతర యంత్రాంగాన్ని పెంచుకోవడంపై కేంద్రీకరణ పెరిగింది.

1991లో దశమ వార్షికోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎన్.రామ్ ప్రజాశక్తి సాంకేతిక పద్ధతులను చూసి ఆనందాశ్చర్యాలు వెలిబుచ్చారు. చేతి కంపోజు నుంచి ఒకేసారి పేజినేషన్‌కు వెళ్లారంటే బూర్జువా దశను దాటి సోషలిస్టు దశలోకి ప్రవేశించారన్న మాట అని చమత్కరించారు. సుందరయ్య రాజకీయాలతో పాటు సాంకేతిక అభివృద్ధి గురించి తనతో తరచూ చర్చించేవారని, ప్రజాశక్తిని చూస్తుంటే ఆయన కలలు నిజమైనట్లు అనిపిస్తోందని రామ్ కరతాళధ్వనుల మధ్య అన్నారు. పదో వార్షికోత్సవానికి సోదర పత్రికల సంపాదకులందరూ హాజరై అభినందించారు. తర్వాత కాలంలో పత్రిక అభివృద్ధి వేగం పుంజుకుంది. 1991లో సోవియట్ విచ్ఛిన్నం, 1992లో బాబ్రీ మసీదు విధ్వంసం వంటి సందర్భాల్లో ప్రజాశక్తి నిర్వహించిన పాత్ర దాన్ని ప్రగతిశీల లౌకిక శక్తులకు మరింత దగ్గర చేసింది.

కొత్త పుంతలు

విద్యుచ్ఛక్తి ఉద్యమంతో మొదలెట్టి ప్రజాశక్తి ప్రజా ఉద్యమాలతో, ప్రపంచీకరణ వ్యతిరేక పోరాటాలతో పూర్తిగా మమేకమైంది. పత్రికలో శీర్షికలు పెరుగుదలే కాక మరింత జనరంజకంగా మారాయి. యంత్రాంగం విస్తరించింది. చిరకాలంగా ఉన్న లోగో సహా అనేక మార్పులు జరిగాయి. 2001లో 20వ వార్షికోత్సవంలో తిరుపతి ఎడిషన్ మొదలైంది. ఇక ఆ తర్వాత చకచకా ఎడిషన్లు పెరిగాయి. ఖమ్మం, కర్నూలు, రాజమండ్రి, కరీంనగర్, శ్రీకాకుళం, ఒంగోలు ఎడిషన్లు వచ్చాయి. ఇంతేకాక వందల సంఖ్యలో కంప్యూటర్ కేంద్రాలు వెలిశాయి. జిల్లా సబ్ సెంటర్లు ఏర్పడ్డాయి. 2004 నుంచి జిల్లాల టాబ్లాయిడ్స్ కూడా మొదలయ్యాయి. సిబ్బంది పెరిగారు. పెరిగిన యంత్రాంగం, విస్తరించిన పునాది, మారిన ధృక్పథం ఇవన్నీ కలిసి ప్రజాశక్తిని తెలుగు పత్రికా లోకంలో ఒక విలక్షణ ప్రగతిశీల పత్రికను చేశాయి. ఫలితంగా దాని ప్రతిష్ట, ప్రజాదరణ పెరిగాయి. 1997లో విశాఖ ఎడిషన్ రాష్ట్రంలో మూడో ఎడిషన్‌గా, 2006 నవంబరు 7వ తేదీన శ్రీకాకుళం ఎడిషన్ రాష్ట్రంలో తొమ్మిదో ఎడిషన్‌గా, ఆ తర్వాత ఒంగోలు పది, అనంతపురం 11 ఎడిషన్‌గా ప్రారంభమయ్యాయి. రాష్ట్ర విభజన అనంతరం నవ్యాంధ్రప్రదేశ్‌లో ప్రజాశక్తి కొనసాగుతోంది. తెలంగాణలో 2015 మార్చి 21 నుంచి 'నవ తెలంగాణ' పత్రికగా రూపాంతరం చెందింది.

ప్రజాశక్తి రజతోత్సవ సభలో పాల్గొన్న నాటి ప్రధానమంత్రి మన్మోహన్‌సింగ్

కొత్త యంత్రం... నూతన భవనం

అప్పటికే తెలుగు దినపత్రికల్లో కొత్త పోకడలు ఊపందుకున్నాయి. ఆంధ్రప్రభ స్థానంలో ఈనాడు అగ్రశ్రేణి దినపత్రికగా అవతరించింది. జర్నలిజంలో కొత్త ధోరణులు తీసుకొచ్చింది. పార్టీ సంబంధమైన వార్తలనూ ప్రజాశక్తిని మరపించేలా ఇవ్వాలన్నది దాని వ్యూహం. ఆ విధంగా 1982లో మహాసభ సందర్భంగా నాయకుల ఇంటర్వ్యూలు వగైరాలు ఎంతో విస్తృతంగా ఇచ్చింది. వనరులు, నిపుణులు ఎక్కువ. ఇలాంటి తరుణంలో ప్రజాశక్తి పాఠకుల్లో కూడా మరింత కొత్తదనం కావాలనే ఆకాంక్ష పెరిగింది. ఈలోగా ఎన్‌టిఆర్ రంగప్రవేశం, విజయం ఇవన్నీ రాజకీయాలను, మీడియాను అమితంగా ప్రభావితం చేశాయి. ఈ నేపథ్యంలో బెంగాల్ నుంచి తెచ్చుకున్న పాత మిషన్‌పై పత్రికను ప్రచురించడం ఆచరణ సాధ్యం కాని విషయంగా మారింది. అందుకే ఆఫ్ సెట్ యంత్రాన్ని తెప్పించాలని నిర్ణయమైంది. అప్పటివరకూ మార్క్సిస్టు కార్యాలయంలో ఒక భాగంగా తీసుకుని నడుస్తున్న ప్రజాశక్తికి నూతన భవనం కూడా అవసరమని భావించారు. అలాంటి సమయంలో ఉద్యమ శ్రేయోభిలాషులైన కాట్రగడ్డ శ్రీనివాసరావు.. నవరంగ్ టాకీస్ పక్కన ఉనబ్బై విలువైన స్థలాన్ని ప్రజాశక్తికి ఇచ్చేందుకు ముందుకొచ్చారు. 1983 మే 1న, ఆ రోజు మేడే మాత్రమే కాక సుందరయ్య జన్మదినం కూడా. ఆయనకు మహాభిమాని, సన్నిహితుడు అయిన శ్రీనివాసరావు ఆ రోజునే భవనాన్ని అంకితం చేయాలని నిర్ణయించారు. సీనియర్ నాయకులైన బి.టి రణదివే వచ్చి భవన ప్రారంభోత్సవంతో పాటు ప్రధానోపన్యాసం చేశారు.

ఆఫ్ సెట్‌లో అందంగా ముద్రించిన పత్రికను చూసి పాఠకులు ఎంతగానో మెచ్చుకున్నారు. అప్పట్నుంచీ సాంకేతికం గానూ పత్రికలో నూతన ప్రయోగాలు మొదలయ్యాయి. మిగిలిన వారికున్న హంగులు లేకున్నా, పత్రికలోని యువ మిత్రులు ప్రయోగశీలతతో దాన్ని విభిన్నంగా తేవడానికి ఎప్పటికప్పుడు ప్రయత్నించారు. ఇతర ప్రముఖ పత్రికల వారూ హర్షిస్తూ వచ్చారు. పార్టీ పత్రికే అయినా ప్రజాశక్తి భిన్నంగా ఉంటుందనే వాదన బలపడింది.

1990 ప్రజాశక్తిలో మరో మలుపు. అందులో ఒకటి కంప్యూటర్ల ప్రవేశం. మరొకటి రంగురంగుల ప్రత్యేక సంచికల ప్రారంభం. అప్పటికే పలు దినపత్రికలు కంప్యూటర్లను ప్రవేశపెట్టాయి. కాస్త ఆలస్యమైనా సమగ్రంగా ప్రజాశక్తి కంప్యూటరీకరణను చేపట్టింది. ఉద్యమ శ్రేయోభిలాషి కొండయ్య అందుకు దోహదపడ్డారు. 1999 మే 19 నుంచి కంప్యూటర్ మీద తేవాలనుకుంది.

మరో మలుపు

సిబ్బంది ఉత్సాహం వల్ల మే 1 నుంచే తేగలిగారు. ఇతర పత్రికలు మ్యాటర్ వరకూ కంప్యూటర్‌పై చేసి, లే అవుట్, పేస్టింగ్ చేసేవి. కానీ ప్రజాశక్తి ఒకేసారి పేజీనేషన్ చేయడం విశేషం. కంప్యూటర్ వ్యవస్థను లోతుగా అధ్యయనం చేసిన సిబ్బంది, బాధ్యులు అనేక నూతన ప్రక్రియలను అన్వేషించారు. ఆ విధంగా పత్రిక కొత్త ఆకర్షణ సంతరించుకోవడానికి దోహదపడ్డారు. 1990లో గోదావరి గైడ్ పేరిట పుష్కరాల ప్రత్యేక సంచిక వచ్చింది. ప్రజాశక్తి ప్రత్యేక సంచికలు ప్రతిష్టాత్మకంగా రావడానికి అది నాంది పలికింది.

మరిన్ని ఎడిషన్లు

1994లో హైదరాబాదు ఎడిషన్ ప్రారంభమైంది. ఆ ప్రతిపాదనకు మొదట చాలా మంది భయపడ్డారు. కానీ అధునాతన సాంకేతిక సదుపాయాలతో సులభంగానే ఎడిషన్ ప్రారంభమైంది. జయప్రదంగా నడిచింది. ఇది తెలుగులో వామపక్ష పత్రికల చరిత్రలో కొత్త అధ్యాయం. తర్వాత కాలంలో ప్రత్యేక సంచికలు మరింత ఎక్కువగా వచ్చాయి. పత్రిక ఎనిమిది పేజీలైంది. శీర్షికలు పెరిగాయి. కంప్యూటర్ కేంద్రాలు పెరిగాయి. 1999లో పత్రిక కేంద్ర కార్యాలయం విజయవాడ నుంచి హైదరాబాద్‌కు మారింది.

'ప్రజాశక్తి'కే ప్రత్యేకం

2005 ఆగస్టులో ప్రజాశక్తి రజతోత్సవాలకు అప్పటి ప్రధానమంత్రి మన్మోహన్‌సింగ్ హాజరయ్యారు. దేశ చరిత్రలో ఒక ప్రాంతీయ పత్రిక వార్షికోత్సవానికి ప్రధానమంత్రి హాజరు కావడం అదే ప్రథమం. నేటికీ ఆ ప్రత్యేకత ఏ పత్రికకూ లభించలేదు.

విభిన్న శీర్షికలు

2005 తర్వాత రాష్ట్రంలోని పలు టాబ్లాయిడ్లు రంగుల్లోకి వచ్చాయి. పేజీ మేకర్ నుంచి క్వార్క్‌లోకి మారింది. మెయిన్ 8 నుంచి 10 పేజీలకు, నేడు 12 పేజీలకు పెరిగింది. అందరు పాఠకులను ఆకట్టుకోవడానికి, ఇంటిల్లిపాదీ చదువుకోవడానికి 'జీవన' శీర్షికతో నాలుగు పేజీలు వస్తున్నాయి. జోష్, రూపాయి, డాక్టర్ స్పెషలిస్ట్, నివాసం, దీపిక, సైటెక్, అగ్రిప్లస్, జర్నీ, ఫోకస్ వంటి ప్రత్యేక శీర్షికలతో అన్ని వర్గాల పాఠకులనూ అమితంగా ఆకట్టుకుంటోంది. పత్రికను మరింత నాణ్యతగా తీసుకొచ్చేందుకు సిటిపి మిషన్లను వినియోగిస్తోంది. ఇలా అందుబాటులో ఉన్న నూతన టెక్నాలజీని వాడుకొని ప్రజాశక్తి ముందుకుపోతోంది.

ప్రజా జర్నలిజానికే ప్రతీక

పత్రిక అభిమానులు, శ్రేయోభిలాషులు ఉద్యమ బాధ్యతను ప్రత్యేక క్యాంపెయిన్లతో దాన్ని మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తూనే ఉన్నారు. ఉన్న పరిమితులు నేరుగా చెపుతూనే నైపుణ్యం, సామర్థ్యం పెంచుకోవడానికి సదా కృషి చేస్తూ ప్రజాశక్తి ప్రస్థానం సాగిస్తోంది. ప్రత్యామ్నాయ ప్రజా జర్నలిజానికి ప్రతీకగా వెలుగొందుతోంది. ప్రతి అక్షరం ప్రజల పక్షం అని చాటుతోంది.

ప్రజాస్వామ్య పునరుద్ధరణకు ఊపిరి

ఇంతలో నాదెండ్ల భాస్కరరావు వెన్నుపోటుతో ఎన్‌టిఆర్ ప్రభుత్వం కూలిపోయింది. రాష్ట్రంలో ప్రజాస్వామ్య పునరుద్ధరణకు ఉద్యమం మొదలైంది. ప్రజాశక్తి ఆ ఘట్టంలో ఒక ముఖ్య భాగస్వామి అయింది. ప్రజాస్వామ్య ఉద్యమం విజయవాడ నుంచి ప్రారంభమైన రోజునే ప్రత్యేక సంచిక విడుదల చేయడంతో ప్రతివారి చేతిలోనూ అదే కనిపించింది. అప్పట్నుంచి నెల రోజుల పాటు మోటూరు హనుమంతరావు, ప్రతిరోజూ ఇదే విషయమై సంపాదకీయాలు రాశారు. దానికితోడు కదం తొక్కించే శీర్షికలు, నాదెండ్ల మంత్రివర్గాన్ని విస్తరించినప్పుడు 'కీలుబొమ్మ మంత్రివర్గంలో తోలుబొమ్మలు' అని పెట్టిన హెడ్డింగ్ ఎంతగానో ఆకట్టుకుంది. అలాగే ఆ నెల రోజులూ ప్రజాశక్తి ప్రజాస్వామ్య ఉద్యమాభిమానుల ఆదరణకు పాత్రమైంది. ఎన్‌టిఆర్‌ను తిరిగి ముఖ్యమంత్రిగా ప్రతిష్ఠించిన తరుణంలో అన్నిటికన్నా ముందు ప్రజాశక్తి మార్కెట్లో విడుదలై సంచలనం సృష్టించింది. అలాగే ముఖ్యమైన పరీక్షా ఫలితాలు వంటివి కూడా పోటీ పడి విడుదల చేయడానికి కృషి జరగడంతో పత్రికను సీరియస్‌గా తీసుకోవడం పెరిగింది. పలు ప్రాంతాల్లో ఉత్సాహవంతులైన కార్యకర్తలు విలేకరులుగా వార్తలు పంపించడంతో, కవరేజీ కూడా మెరుగైంది.

జిల్లాలో సహజ వనరులకు కొదవ లేదు. జిల్లాలో మాంగనీస్, మైకా, గ్రానైట్, ఇలిమినైట్, జిర్కాన్, మోనజైట్ తదితర విలువైన ఖనిజాలు లభ్యమవుతున్నాయి. వంశధార, నాగావళి, బాహుదా, మహేంద్రతనయ, సువర్ణముఖి, గోముఖి, వేగావతి, చంపావతి తదితర తొమ్మిది నదులు జిల్లాలో ప్రవహిస్తున్నాయి. జిల్లాలో 193 కిలోమీటర్ల మేర సుదీర్ఘ సముద్రతీరం, విస్తారమైన ఏజెన్సీ ప్రాంతంతో వైవిధ్యమైన భౌగోళిక ప్రాంతం జిల్లా సొంతం. సహజ వనరుల సద్వినియోగానికి చక్కని ప్రణాళికలు రూపొందిస్తే, అన్ని రంగాల్లో జిల్లా అభివృద్ధి చెందడానికి అవకాశాలు మెండుగా ఉన్నాయి. ప్రభుత్వాలు, పాలకులు వారనుకుంటున్నవి చేస్తున్నారు తప్ప, ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రణాళికలు అమలు చేయడం లేదు. పోర్టులు, ఎయిర్‌పోర్టుల నిర్మాణాలనే అభివృద్ధిగా చూపుతూ జిల్లా ఆర్థికాభివృద్ధికి అనుగుణంగా ప్రణాళికలు అమలు చేయడం లేదు. దీంతో అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని అన్న చందంగా అభివృద్ధి అంతంతమాత్రంగానే ఉంది.

అసంపూర్తిగా ఆఫ్‌షోర్ పనులు (ఫైల్)

వనరులు పుష్కలం... ప్రగతి అంతంతమాత్రం

- సాగునీటి ప్రాజెక్టుల పూర్తితో వేలాది ఎకరాలకు సాగునీరు
- వ్యవసాయాధారిత పరిశ్రమల ఏర్పాటుతో ఉపాధి
- ఓడరేవుల అభివృద్ధితో ఆర్థికాభివృద్ధికి దోహదం

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి

జిల్లాలో 70 శాతానికి పైగా వ్యవసాయరంగంపై ఆధారపడుతున్నారు. వ్యవసాయకంగా జిల్లాను అభివృద్ధి చేయాలంటే పుష్కలంగా ఉన్న సాగునీటి వనరులను సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరముంది. జిల్లాలో వ్యవసాయ యోగ్యమైన భూమి 9.22 లక్షల ఎకరాలు ఉంది. ప్రస్తుతం 6.68 లక్షల ఎకరాలు మాత్రమే సాగులో ఉంది. మిగిలిన 2.62 లక్షల ఎకరాల భూమి వృథాగా పడి ఉంది. జిల్లాలో ఐదు లక్షల ఎకరాల పైన వరి సాగవుతోంది. జిల్లాలో ఉన్న మొత్తం భూమిలో వంశధార కుడి, ఎడమ కాలువల ద్వారా 2.11 లక్షల ఎకరాలకు నీరందుతోంది. తోటపల్లి కాలువ ద్వారా జిల్లాలో 68 వేల ఎకరాలకు నీరందుతోంది. నారాయణపురం కాలువ ద్వారా 39,179 ఎకరాలకు సాగునీరు అందుతోంది. నదీ జలాలు అందుబాటులో ఉన్న వాటిని వినియోగించుకోలేని పరిస్థితి నెలకొంది. వంశధార నదీ జలాల్లో జిల్లా వాటా 57.5 టిఎంసిల నీటి లభ్యత ఉన్నా 17.84 టిఎంసిల నీటిని మాత్రమే ఉపయోగించుకుంటున్నాం. నాగావళి ద్వారా 16 టిఎంసిల నీటిని వినియోగించుకునే అవకాశమున్నా 4.5 టిఎంసిల నీటినే వాడుకుంటున్నాం. వీటితోపాటు మహేంద్రతనయ నీటిని, మడ్డువలస రిజర్వాయర్ ద్వారా లభ్యమవుతున్న జలాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోలేని పరిస్థితి నెలకొంది. జిల్లాలో ఉన్న సాగునీటి ప్రాజెక్టులన్నీ పూర్తి చేయాలంటే అవసరమైన నిధులను కేటాయించాల్సి ఉంది. వాటిని సకాలంలో పూర్తి చేయాలన్న చిత్తశుద్ధి పాలకుల్లో ఉండాలి. వంశధార నీటిని పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలంటే నేరడి బ్యారేజీని పూర్తి చేయాల్సి ఉంది. అధికారులు ఇప్పటికే ఇందుకు సంబంధించి రూ.668 కోట్లతో ప్రతిపాదనలు పంపారు. ఒడిశాతో చర్చల ద్వారా సకాలంలో నిధులు కేటాయిస్తే నేరడి కల నెరవేరుతుంది.

ఐటిడిఎ ఏర్పాటుతో గిరిజన ప్రాంతాల అభివృద్ధి

ఏజెన్సీ ప్రాంత అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలను రూపొందించి అమలు చేయాలి. ముఖ్యంగా జిల్లాల పునర్విభజన తర్వాత జిల్లాకు ఐటిడిఎ లేకుండా పోయింది. జిల్లాలో ఐటిడిఎ ఏర్పాటు చేసి ఏజెన్సీ ప్రాంత అభివృద్ధికి గల అవకాశాలను సద్వినియోగం చేసుకోవాల్సి ఉంది. అటవీ ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యం, గిట్టుబాటు ధర కల్పించడం ద్వారా గిరిజనులకు మేలు చేకూరనుంది. అన్నిరకాల ఉత్పత్తులకు సరైన మద్దతు ధర నిర్ణయించి జిసిసి ద్వారా కొనుగోలు చేయాలి. జిసిసిని బలోపేతం చేసి తగినంత మేర నిధులు కేటాయించాల్సి ఉంది. పంట ఖర్చుల కోసం వడ్డీ వ్యాపారులపై ఆధారపడకుండా గిరిజనులకు పరపతి సౌకర్యం కల్పించాలి. ఏజెన్సీ ప్రాంతంలో లభ్యమవుతున్న చింతపండుకు మంచి గిరాకీ ఉంది. దీంతోపాటు పైనాపిల్ పంట బాగా పండుతోంది. వీటి నిల్వ, ప్యాకింగ్ కోసం ప్రాసెసింగ్ యూనిట్లను నెలకొల్పడం ద్వారా గిరిజనులకు గిట్టుబాటు ధర దక్కడంతో పాటు వారికి ఉపాధి అవకాశాలు కలుగుతాయి.

వ్యవసాయాధారిత పరిశ్రమల ఏర్పాటుకు అవకాశాలు

వ్యవసాయాధారిత పరిశ్రమలు నెలకొల్పే దిశగా చర్యలు చేపట్టాల్సి ఉంది. ఉద్దానం ప్రాంతంతో పాటు ఏజెన్సీ, మైదాన ప్రాంతంలో జీడి, కొబ్బరి విస్తీర్ణం సాగుతోంది. జిల్లాలో 1.56 లక్షల ఎకరాల్లో జీడి, 36,920 ఎకరాల్లో కొబ్బరి పంట సాగవుతోంది. జిల్లాలో కొబ్బరి పరిశోధనా కేంద్రం ఏర్పాటుకు ప్రతిపాదనలు చేసి దశాబ్దాలు గడుస్తున్నా, అమల్లోకి రాలేదు. అధిక దిగుబడినిచ్చి తపాన్లు తట్టుకునే తోటల కోసం పరిశోధనలు అత్యంత అవసరం. ఉద్దాన ప్రాంతంలో కొబ్బరి పీచు పరిశ్రమల ఏర్పాటుకు అవకాశాలున్నా, ప్రభుత్వం వైపు నుంచి ప్రోత్సాహం కరువవుతోంది. జీడి పరిశ్రమ అభివృద్ధికి బోర్డును ఏర్పాటు చేయాల్సి ఉంది.

ఎచ్చెర్ల మండలం బుడగట్లపాలెంలో నిలిచిన హార్బర్ పనులు

ఓడరేవులతో ఆర్థికాభివృద్ధికి దోహదం

జిల్లాలో 193 కిలోమీటర్ల మేర సుదీర్ఘ సముద్రతీరం ఉంది. భావనపాడు, కళింగపట్నం ఓడరేవులను అభివృద్ధి చేయడం ద్వారా మత్స్యకారులకు ప్రయోజనం కలగడంతో పాటు జిల్లా అభివృద్ధికి, ఉపాధి అవకాశాలు పెరగడానికి దోహదపడుతుంది. ఓడరేవుల నిర్మాణం, కోల్ట్‌స్టోరేజీలను నిర్మించి మత్స్యకారులకు మరిన్ని మరబోట్లను అందించగలిగితే ఆదాయం రెండు, మూడు రెట్లు పెరిగి వారి జీవితాలు మెరుగుపడే అవకాశముంది. ఎచ్చెర్ల మండలం బుడగట్లపాలెంలో ప్రతిపాదిత ఫిషింగ్ హార్బర్, వజ్రపుకొత్తూరు మండలం మంచినీళ్లపేటలో జెట్టీ నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలి. కళింగపట్నం ఓడరేవులతో శ్రీకాకుళం రోడ్డు నుంచి ప్రత్యేక రైలు మార్గం వేయాలన్న ప్రతిపాదన 20 ఏళ్ల కిందట ప్రతిపాదన వచ్చినా అమలుకు నోచుకోలేదు.

ఓడరేవును (శ్రీకాకుళం రోడ్) రైల్వే లైన్‌తో అనుసంధానిస్తే రవాణా వ్యవస్థ మెరుగుపడి వ్యవసాయం, పరిశ్రమలకు ఊతం వస్తుంది. తద్వారా ఉపాధి, ఉద్యోగావకాశాలు పెరిగే అవకాశముంది. ప్రజలు, ప్రభుత్వ ఆదాయం పెరిగి అంతిమంగా అది జిల్లా ఆర్థికాభివృద్ధికి దోహదపడుతుంది.

పడకేసిన ప్రగతిని పట్టాలెక్కిస్తున్నాం

ఎమ్మెల్యే గొండు శంకర్

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి

వైసిపి ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో పడకేసిన ప్రగతిని పట్టాలెక్కించే పనిచేస్తున్నాం. టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జిల్లా అభివృద్ధి దిశగా అడుగులు వేస్తోంది. వైసిపి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేశామని చెప్తున్నా, అనేక ఆంక్షలతో పేదలను అనర్హులుగా చేశారు. అభివృద్ధి, సంక్షేమం విషయంలో వైసిపి జిల్లాకు చేసిందేమీ లేదు. వైసిపి ఐదేళ్లు ఏం ఒరగబెట్టిందో 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమం పేరుతో ప్రజల మధ్యకు వెళ్తుంటే, సమస్యలపై వారు ఏకరువు పెడుతున్న తీరే అందుకు ఉదాహరణ. రోడ్లు, మంచినీరు, డ్రైనేజీ వంటి సమస్యలపై వినతులు వెల్లువెత్తుతున్నాయి. ప్రస్తుతం మౌలిక వసతుల కల్పనకు నిధులు కేటాయిస్తూ ప్రజల ఇబ్బందులను తీర్చే పనిచేస్తున్నాం. సంక్షేమ పథకాలను అమలు చేస్తూనే మరోవైపు అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నాం. మూలపేట పోర్టును శరవేగంగా పూర్తి చేసేలా ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. అక్టోబరులో తొలి షిప్ వచ్చేలా పనులు సాగుతున్నాయి. పోర్టు పూర్తయితే జిల్లా రూపురేఖలే మారుతాయి. గార మండలం తోణంగి వద్ద షిప్ డిస్మెంటలింగ్ యూనిట్ ఏర్పాటు చేసే ప్రతిపాదన కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో ఉంది. శ్రీకాకుళం మండలం పెద్దగణగళ్లవానిపేటలో జెట్టీ, గార మండలం కళింగపట్నంలో ఫిషింగ్ హార్బర్ నిర్మించే ఆలోచనలో ఉన్నాం. వైసిపి హయాంలో అర్ధాంతరంగా వదిలేసిన కోడి రామ్మూర్తి స్టేడియాన్ని రివర్స్ టెండరింగ్ విధానంలో టెండర్లను పిలిచి పనులు ప్రారంభిస్తాం. శ్రీకాకుళం-ఆమదాలవలస రోడ్డు ఎంత దారుణంగా ఉందో గతంలో చూశాం. ఇప్పుడు దానికి ఒక రూపం తీసుకురావడంతో పాటు ఆర్‌టిసి కాంప్లెక్స్ నుంచి బలగ వరకు 60 అడుగుల రోడ్డుకు మాస్టర్‌ప్లాన్‌ను అమలు చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నాం. సమీకృత కలెక్టరేట్ నిర్మాణాన్ని వైసిపి ప్రభుత్వం పూర్తిగా గాలికొదిలేసింది. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఏడాది కాలంలోనే 95 శాతం పనులు చేసి త్వరలో ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా ప్రారంభోత్సవానికి సిద్ధం చేస్తున్నాం.

కళింగపట్నం-శ్రీకాకుళం-పార్వతీపురం (సిఎస్‌పి), బత్తిలి-అలికాం రోడ్లను స్టేట్ హైవేలుగా మార్చే ప్రతిపాదనలు కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయి. కేంద్రం ఆమోదం తెలిపిన వెంటనే రహదారుల పనులను ప్రారంభిస్తాం. వంశధార ప్రాజెక్టు స్టేజ్-2 ఫేజ్-2లో భాగంగా గొట్టాబ్యారేజీ వద్ద ఎత్తిపోతల పథకాన్ని సాధ్యమైనంత తొందరలో పూర్తి చేసి కరువు పరిస్థితులు తలెత్తినా సాగునీటికి ఇబ్బందులు లేకుండా చేస్తాం. వంశధార కుడి, ఎడమ కాలువల్లో గతంలో ఎన్నడూ లేనివిధంగా కాలువలను బాగు చేయడంతో పాటు చెరువులను నింపడంతో పొలాలకు పుష్కలంగా సాగునీరందుతోంది. టిడిపి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేపడుతున్న అభివృద్ధి పనులతో ప్రజల్లో సంతృప్తి కనిపిస్తోంది. ప్రభుత్వం చేపట్టిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి ప్రజల నుంచి వస్తున్న స్పందనే అందుకు ఉదాహరణ. వచ్చే నాలుగేళ్లలో జిల్లాతో పాటు నియోజకవర్గాన్ని సమగ్రంగా అభివృద్ధి చేసేందుకు శాయశక్తులా కృషి చేస్తాను.



తెలుగు వాడుక భాషా పితామహుడు 'గిడుగు'

ప్రజాశక్తి - శ్రీకాకుళం

తెలుగు భాషాభివృద్ధికి గిడుగు వెంకటరామమూర్తి చేసిన సేవలు ఎనలేనివి. గిడుగు ఉద్యమం వల్ల ఏ కొద్దిమందికో పరిమితమైన చదువు వ్యవహారిక భాషలో సాగి, అందరికీ అందుబాటులోకి వచ్చింది. పండితులకే పరిమితమైన సాహిత్య సృష్టి, సృజనాత్మకశక్తి ఉన్న ప్రతి ఒక్కరికీ వీలైంది. గిడుగు రామమూర్తి 1863 ఆగస్టు 29న పర్వతాలపేటలో జన్మించారు. తండ్రి వీర్రాజు, తల్లి వెంకటమ్మ. తండ్రి పర్వతాలపేట ఠాణాలో సముద్దారు(రెవెన్యూ అధికారి)గా పని చేశారు. 1877 వరకూ ప్రాథమిక విద్యను ఆ ఊరిలోనే కొనసాగించారు. తండ్రికి చోడవరం బదిలీ అయింది. అక్కడ తండ్రి విషజ్వరంతో మృతిచెందడంతో విజయనగరంలోని మేనమామ ఇంట్లో ఉంటూ గిడుగు రామమూర్తి మహారాజా ఇంగ్లీషు పాఠశాలలో చేరారు. 1879లో మెట్రిక్యులేషన్ ఉత్తీర్ణులయ్యారు. ఈ రోజుల్లో గురజాడ అప్పారావు, రామమూర్తికి సహాధ్యాయి. ఆ ఏడే రామమూర్తికి వివాహమైంది. 1880లో రూ.30 జీతానికి పర్లాకిమిడి రాజావారి స్కూల్‌లో చరిత్ర అధ్యాపకునిగా చేరారు. ఒకవైపు ఉద్యోగం చేస్తూ.. కుటుంబాన్ని పోషిస్తూ.. మరో పక్క ప్రయివేటుగా చదువుకునేవారు. 1886లో ఎఫ్ఎ పూర్తి చేశారు. 1894లో బిఎ మొదటి రెండు భాగాలు(చరిత్ర తప్ప) పాసయ్యారు. 1896లో మూడో భాగం ఉత్తీర్ణులై పట్టా పుచ్చుకున్నారు. దీంతో రాజావారి కళాశాలలో పాఠ్యాంశాలను బోధించేందుకు అర్హత సాధించారు. 1911లో స్వచ్ఛందంగా ఉద్యోగవిరమణ పొందారు.

సవర భాషపై పరిశోధనలు- అవార్డులు

ఉద్యోగ విరమణ తరువాత ఖాళీగా ఉన్న గిడుగుకు అడవుల్లో ఉండే సవరల భాష నేర్చుకుని, వారికి చదువు చెప్పాలనే కోరిక కలిగింది. తెలుగు, సవరభాష వచ్చిన ఒక సవర వ్యవహర్తను ఇంట్లోనే పెట్టుకుని, సరవ భాష నేర్చుకున్నారు. అందుకు చాలా పరిశ్రమ చేశారు. సవరభాషలో పుస్తకాలు రాసి, సొంత డబ్బుతో అధ్యాపకులకు జీతాలిచ్చి స్కూల్ పెట్టారు. సవరలకు ఉచితంగా చదువు చెప్పారు. మద్రాసు ప్రభుత్వం గిడుగు కృషికి 1913లో 'రావు బహుదూర్' బిరుదు ఇచ్చింది. 1931లో ఇంగ్లీషు సవరభాష వ్యాకరణాన్ని,

1936లో సవర- ఇంగ్లీషు పద కోశాన్ని నిర్మించారు. మద్రాసు ప్రభుత్వం ఆయన రచించిన పుస్తకాలను అచ్చువేయించింది. 1934లో ప్రభుత్వం గిడుగుకు 'కైజర్-ఇ-హింద్' అనే స్వర్ణ పతకంతో గౌరవించింది. 1938లో ఆంధ్ర విశ్వకళాపరిషత్తు కళాప్రపూర్ణ అవార్డు వచ్చింది.

శాసనాల అధ్యయనం

హైస్కూల్‌లో చరిత్ర పాఠం బోధించే రోజుల్లో సమీపంలోని ముఖలింగ దేవాలయంలోని శాసనాల లిపిని సొంతంగా నేర్చుకుని, చదివారు.

తెలుగు వాడుక భాషాభివృద్ధికి కృషి

పాఠశాల, కళాశాలల్లో గ్రాంథిక భాష పాతుకుపోయింది. కొన్నింటిలో వీరేశలింగం ప్రతిపాదించిన సరళ గ్రాంథికం వచ్చింది. గిడుగు ఊరూరా ఉపన్యాసాలిస్తూ గ్రాంథికంలో ఏ రచయితా నిర్దిష్టంగా రాయలేదని నిరూపించారు. 1919లో 'తెలుగు' మాసపత్రికను స్థాపించారు. తన శాస్త్రీయ వ్యాసాలతో, ఉపన్యాసాలతో అవిశ్రాంతంగా పోరాటం సాగించారు. ఈ పత్రిక ఒక ఏడాది మాత్రమే నడిచింది. వెంకటశాస్త్రి, వీరేశలింగం, ఆదినారాయణశాస్త్రి, చినసీతారామశాస్త్రి వంటి కవులు, పండితులు వ్యవహారిక భాషావాదంవైపు మొగ్గుచూపారు. 1919 ఫిబ్రవరి 28న గిడుగు రామమూర్తి కార్యదర్శిగా, కందుకూరు వీరేశలింగం అధ్యక్షులుగా వర్తమానాంధ్ర భాషా ప్రవర్తక సమాజం స్థాపించారు. 1924లో కాకినాడలోని ఆంధ్ర సాహిత్య పరిషత్తు అధికారికంగా వ్యవహారిక భాషా నిషేధాన్ని ఎత్తివేసింది. ఈ విధంగా గిడుగు వ్యవహారిక భాషాభివృద్ధికి కృషి చేశారు.

విజిబుల్ పోలీసింగ్‌తో నేరాలు తగ్గుముఖం

- సైబర్ మోసాలపై ప్రత్యేక దృష్టి
- మహిళలపై నేరాల అదుపునకు చర్యలు
- ప్రాపర్టీ కేసుల చేధనలో గణనీయమైన పురోగతి
- ఎస్‌పి కె.వి మహేశ్వర రెడ్డి

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి, సిటీ

జిల్లాలో ఏడాది కాలంగా నేరాలు క్రమేణా తగ్గుముఖం పడుతున్నాయని, ఇందుకు విజిబుల్ పోలీసింగ్ (గస్తీ) ఎంతగానో దోహదపడుతోందని ఎస్‌పి కె.వి మహేశ్వరరెడ్డి చెప్పారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా, ప్రాపర్టీ కేసుల చేధన, నేరాలు జరగకుండా ముందస్తు చర్యలు, విజిబుల్ పోలీసింగ్ వంటి అంశాల్లో రాష్ట్రంలో జిల్లా మెరుగైన ఫలితాలు సాధించిందని తెలిపారు. మహిళలపై నేరాలు, సైబర్ మోసాలు, ట్రాఫిక్ నియంత్రణ వంటి విషయాల్లో పనితీరు మెరుగుపరచుకోవాల్సి ఉందన్నారు. జిల్లా మీదుగా గంజాయి అక్రమ రవాణా జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. పోలీసులు అన్నిచోట్లా విధులు నిర్వర్తించలేరని, నేరాల అదుపునకు ప్రజల భాగస్వామ్యం కూడా అవసరమన్నారు. తమకు తెలిసిన సమాచారాన్ని పోలీసులతో పంచుకోవాలన్నారు. బాధితులు పోలీస్‌స్టేషన్‌ను ఆశ్రయిస్తున్నారంటే తమ కష్టాలు, బాధలు విని న్యాయం చేస్తారనే భరోసాతోనే వస్తారని, అటువంటి వారిపై ఓర్పుతో, మర్యాదగా ప్రవర్తించేలా సిబ్బందికి ఎప్పటికప్పుడు దిశానిర్దేశం చేస్తున్నామని చెప్పారు. వీటితో పాటు మహిళల భద్రత, రోడ్డు ప్రమాదాల నివారణ, సైబర్ మోసాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు వంటి అంశాలపై 'ప్రజాశక్తి' వార్షికోత్సవ ప్రత్యేక సంచికకు ఇంటర్వ్యూ ఇచ్చారు.

? పోలీసు శాఖ పరంగా రాష్ట్రంలో మనం ఏయే అంశాల్లో మెరుగ్గా ఉన్నాం. ఇంకా ఏ అంశాల్లో వెనుకబాటును అధిగమించాల్సి ఉంది?

ప్రాపర్టీ కేసుల చేధన, ముందస్తు నేర నియంత్రణ చర్యలు, పోలీసుల గస్తీ, డ్రంక్ అండ్ డ్రైవ్, విజిబుల్ పోలీసింగ్ వంటి అంశాల్లో చాలా మెరుగ్గా ఉన్నాం. ట్రాఫిక్, సైబర్ మోసాలు, మహిళలపై నేరాల విషయంలో అంత ప్రభావంతంగా లేమనే చెప్పాలి. రాబోయే రోజుల్లో ఈ లోపాలను అధిగమించి నేరాల నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకుంటాం.

? గంజాయి మూలాలను ధ్వంసం చేయకుండా కేవలం రవాణాను మాత్రమే అడ్డుకుంటే గంజాయి రహిత జిల్లాగా చూడగలమా?

గంజాయి అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపుతున్నాం. మన ఈగల్ టీం చాలా బాగా పనిచేస్తోంది. గంజాయి అక్రమ రవాణా సాగిస్తున్న వారిపై పీడీ యాక్ట్ నమోదు చేస్తున్నాం. ఒడిశాలో గంజాయి సాగు వల్లే జిల్లా మీదుగా అక్రమ రవాణా సాగుతోంది. దీనిపై రెండు రాష్ట్రాలు సమన్వయంతో పనిచేయాల్సి ఉంటుంది. అందుకు ఒడిశా ప్రభుత్వం కూడా సహకరించాల్సి ఉంది.

? మహిళల భద్రతకు ఎటువంటి చర్యలు చేపడుతున్నారు?

నారీ శక్తి, శక్తి యాప్ వంటి వాటిపై ప్రచారం కల్పిస్తున్నాం. మహిళలకు సైతం భద్రతపై అవగాహన, జాగ్రత్తలు అవసరం. ఇటీవల నరసన్నపేట, టెక్కలి, కోటబొమ్మాళిలో హత్యకు గురయ్యారు. మహిళలు మరీ ముఖ్యంగా ఒంటరి మహిళలు జాగ్రత్తగా ఉండాలి. వ్యక్తుల సంచారం అనుమానస్పదంగా ఉంటే పోలీస్‌స్టేషన్‌కు గానీ మహిళా పోలీసులకు గానీ సమాచారం ఇవ్వాలి.

? మహిళలను ఏమార్చి బంగారం దొంగతనాలకు పాల్పడటం వంటి ఘటనలు ఇటీవల తరచూ చోటుచేసుకుంటున్నాయి? వాటిపై ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు?

దొంగతనం కేసుల్లో 60 శాతం మించి రికవరీ శాతం నమోదైంది. గత ఏడు నెలల కాలంలో నమోదైన 17 కేసుల్లో నాలుగు మాత్రమే పెండింగ్‌లో ఉన్నాయి. మిగతా కేసుల్లో రికవరీలు చేశాం. భారీ దొంగతనాలు తగ్గినా, చిన్న చిన్న నేరాలు ఎక్కువగా నమోదవుతున్నాయి. వీటిపై ప్రత్యేక దృష్టిసారించాం.

? రోడ్డు ప్రమాదాల నియంత్రణకు ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు?

నిరంతరం వాహన తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్నాం. ప్రధానంగా ద్విచక్ర వాహన చోదకులు హెల్మెట్ వాడకపోవడం వల్ల ప్రమాదాల్లో మృతి చెందుతున్నారు. ఈ జిల్లాలో హెల్మెట్ వాడకం తక్కువగా ఉంది. ఫైన్ వేయాలంటే పేదరికం కోణంలో ఇబ్బంది పెట్టలేకపోతున్నాం. హెల్మెట్ వాడకంపై అవగాహన పెంచుతున్నాం. గతంతో పోలిస్తే గత ఏడు నెలల్లో 60 శాతం నుంచి 70 శాతం తగ్గాయి.

? జిల్లాలో అత్యంత సున్నిత (హైపర్ సెన్సిటివ్) గ్రామాలపై ఎటువంటి దృష్టి పెట్టారు?

నేర చరిత్ర, ప్రస్తుతం జరుగుతున్న నేరాల ఆధారంగా జిల్లాలో పది వరకు అత్యంత సున్నిత గ్రామాలను గుర్తించాం. నేర చరిత్ర గల వ్యక్తులు, అనుమానాస్పద నేర స్వభావం గల వ్యక్తులపై ప్రత్యేక దృష్టిసారించాం. ఒక జాబితా సిద్ధం చేశాం. నేరస్తులపై కఠినంగా వ్యవహరిస్తాం.

? సైబర్ నేరాలపై ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు?

సైబర్ నేరాలకు ప్రధాన కారణం అత్యాశ. కష్టపడితేనే డబ్బులు వస్తాయి. ఊరకనే డబ్బులు ఇస్తామని చెప్తే నమ్మడం వల్లే సైబర్ మోసాలకు గురవుతున్నారు. నేరం జరిగిన గంటలోపు ఫిర్యాదు చేస్తే కోల్పోయిన నగదు వెనక్కి వచ్చే అవకాశాలు ఉన్నాయి. సైబర్ నేరాల్లో నిందితులను పట్టుకోవడం అంత తేలిక కాదు. సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన అవసరం.

? ప్రతి జిల్లాలో సైబర్ స్టేషన్ ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం గతంలో ప్రకటించింది. అది ఎంత వరకు వచ్చింది?

జిల్లాకు సైబర్ స్టేషన్ అయితే మంజూరైంది. రాష్ట్రవ్యాప్తంగా స్టేషన్ల మంజూరుకు ప్రభుత్వం నిధులు కేటాయించింది. త్వరలో అది కార్యరూపం దాల్చవచ్చు.

? ప్రార్థనా మందిరాల్లో ఎవరో ఆకతాయిలు, మద్యం మత్తులో విగ్రహాలను ధ్వంసం చేస్తుంటే, వాటిని ఆధారంగా చేసుకుని మత విద్వేషాలు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్న వారిపై ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు?

ప్రార్థనా మందిరాల్లో ఇటువంటి ఘటనలు గతంలోనూ చోటుచేసుకున్నాయి. పోలీసు యంత్రాంగం ఇప్పుడు అప్రమత్తంగా ఉండడం వల్లే కొద్దిరోజుల్లోనే కేసులను చేధించి నిందితులను పట్టుకుంటున్నాం. అన్ని ప్రార్థనా మందిరాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించాం. హుండీలకు భద్రతతో కూడిన లాకర్లు, తాళాలు ఏర్పాటు చేసుకోవాలని చెప్పాం. గ్రామాల్లో శాంతి కమిటీలు ఏర్పాటు చేసుకోవాలి. ఆలయాల భద్రతపై నిర్వహణ కమిటీలే ప్రత్యక్ష పర్యవేక్షణ చేయాలి. మత విద్వేషాలు రగిల్చేలా సోషల్ మీడియాలో పోస్టింగ్‌లు పెడితే కఠిన చర్యలు తీసుకుంటాం.

? పోలీసు శాఖ నిర్వహిస్తున్న గ్రీవెన్స్‌కు ఎక్కువగా భూ ఆక్రమణ, ఆస్తి తగాదాలే వస్తున్న నేపథ్యంలో వాటి పరిష్కారానికి ఎటువంటి చర్యలు చేపడుతున్నారు?

భూ ఆక్రమణ తగాదాలకు సంబంధించి అడంగల్, పట్టా ఎవరి పేరు మీద ఉన్నాయో రెవెన్యూ శాఖ తేల్చాలి. ఇరు పక్షాల మధ్య గొడవలు జరగకుండా మాత్రం పోలీసు శాఖ చూడగలదు. కుటుంబ సభ్యుల మధ్య ఆస్తి తగాదాలు కూడా పెరుగుతున్నాయి. వాటిని మధ్యవర్తుల సమక్షంలో పరిష్కరించుకోవాలి.

? పోలీసులు, వారి కుటుంబాల సంక్షేమానికి ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు?

పోలీసుల ఆరోగ్యానికి ప్రాధాన్యతనిస్తున్నాం. ఎస్‌పి నుంచి హోంగార్డు వరకు ఆరోగ్య రక్ష, ఆరోగ్య భద్రత కింద వైద్య సేవలు పొందుతున్నారు. సందర్భాన్ని బట్టి వారికి అధికారికంగా సెలవులు ఇస్తున్నాం. విధి నిర్వహణలో మృతి చెందిన వారికి ప్రభుత్వపరంగా రావాల్సిన ప్రయోజనాలతో పాటు కారుణ్య నియామకాలు చేపడుతున్నాం.

అమలు కాని హామీలతో బాబు వెన్నుపోటు

- సూపర్ సిక్స్‌తో కూటమి ప్రభుత్వం మోసం
- వైసిపి జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్

ప్రజాశక్తి - నరసన్నపేట

గతంలో ముఖ్యమంత్రి అనుభవం ఉండి, రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు తెలిసి కూడా ఆచరణసాధ్యం కాని హామీలను సూపర్ సిక్స్ అని పేరుతో ప్రజలకు వెన్నుపోటు పొడిచి ఎన్నికల్లో గెలిచారని వైసిపి జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్ అన్నారు. 'ప్రజాశక్తి'తో కూటమి ప్రభుత్వం ఏడాది పాలనపై మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పాటు అయ్యిందన్నారు. ఎన్నికల ముందు ఆచరణకు సాధ్యం కాని హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేసి ఎన్నికల్లో గెలుపొందారని పేర్కొన్నారు. 50 ఏళ్లకే వృద్ధాప్య పింఛను ఇస్తామన్న హామీ ఇప్పటికీ అమలు కాలేదన్నారు. అలాగే ఇంట్లో ఉన్న ప్రతి మహిళకూ రూ.1500 చొప్పున ఇస్తామని, రైతులకు అన్నదాత సుఖీభవ రూ.20 వేలు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి చంద్రబాబుకు తెలియకుండా హామీలు ఇచ్చారా? అని ప్రశ్నించారు. అలాగైతే ఆనాడు మాజీ సిఎం వై.ఎస్.జగన్మోహన్ రెడ్డికి 2014లో రైతు భరోసాతో పాటు రైతులకు రూ.లక్ష రుణమాఫీ ఇవ్వాలని మేము అందరం సూచించామని గుర్తు చేశారు. అయినా జగనన్న మన ఆర్థిక పరిస్థితిని బట్టి రుణమాఫీ ఇవ్వలేమని మాకు చెప్పారని అన్నారు. ఆరోజే జగన్ రుణమాఫీ చేస్తామని అబద్ధం ఆడితే అప్పుడే ముఖ్యమంత్రి అయ్యేవారని తెలిపారు. నాయకుడు అంటే ఒక నిబద్ధత, చెప్పింది ఆచరించగలిగే సద్గుణం ఉండాలన్నారు. మరి

ఇప్పుడు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేదని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి లోకేష్ చెప్పడం సరికాదన్నారు. 40 ఏళ్ల అనుభవం ఉన్న చంద్రబాబుకు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ముందు తెలియదా? అని ప్రశ్నించారు. కానీ, ఎన్నికలు ముందు ఈ హామీలను అన్నిటిని అమలు పరచలేమని, అయినా ప్రజలను అత్యాశపరిచి ఎన్నికల్లో ప్రజలను మోసం చేసి ఓటు బ్యాంకు రాజకీయాలను చేసి ప్రభుత్వాన్ని గెలిచారని విమర్శించారు. ప్రజలకు ఉన్న ఆశ అతను అలుసుగా తీసుకొని అత్యాశ చూపించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నారని అన్నారు. ఏదేమైనా ప్రతిపక్ష పాత్రలో జగన్మోహన్‌రెడ్డి నాయకత్వంలో ప్రజల తరఫున మేము పోరాడుతామని స్పష్టం చేశారు. కూటమి అధికారంలోకి వచ్చినప్పటి నుంచే వైసిపి నాయకులపై కేసులు పెట్టి జైలుకు తరలిస్తున్నారని, అయినా మేము ప్రజల పక్షమే ఉంటామని అన్నారు. ఏవైతే ఎన్నికల హామీలు ఉన్నాయో అవి ఆచరణలో పెట్టేవిధంగా మా వంతు పోరాటం చేస్తున్నామన్నారు. వైసిపి స్థాపించినప్పటి నుంచీ జగన్ ప్రజల పక్షాన పోరాటం చేశారని అన్నారు. సంక్షేమ పథకాలు అర్హులందరికీ బ్యాంకు అకౌంట్ నేరుగా వేయడం వల్ల కార్యకర్తలు కొంత అసంతృప్తికి గురయ్యారన్న మాట వాస్తవమన్నారు. అయినా ప్రజల ఆశీర్వాదం మాత్రం మాకు ఉందని, మళ్లీ జగనే రావాలని ప్రజలు కోరుతున్నారని ఆశాభావం వ్యక్తం చేశారు. వైసిపి పాలనలో సంతబొమ్మాళి మండలం మూలపేట పోర్టు నిర్మాణానికి శంకుస్థాపన చేశామన్నారు. అలాగే కిడ్నీ వ్యాధులతో ఉద్దాన ప్రాంతం అట్టుడికిపోతే పలాసలో కిడ్నీ ఆస్పత్రి కట్టించామని తెలిపారు. రూ.750 కోట్లతో వంశధార నీటిని తీసుకెళ్లి తాగునీటి సరఫరా చేసి ప్రజలకు అందించామన్నారు. గ్రామ స్వరాజ్యంలో భాగంగా సచివాలయ వ్యవస్థ, రైతు భరోసా కేంద్రాలు, వెల్నెస్ సెంటర్లు కట్టించామన్నారు. చట్టబద్ధమైన రక్షణ కల్పించే విధంగా దిశా చట్టాన్ని తీసుకొచ్చామన్నారు. ఇవన్నీ కూటమి ప్రభుత్వం తుంగలో తొక్కేసి నిర్వీర్యం చేస్తుందన్నారు.

జిల్లా సమగ్రాభివృద్ధికి సమరశీల పోరాటాలు

సిపిఎం జిల్లా కార్యదర్శి
డి.గోవిందరావు

వ్యవసాయాధారిత శ్రీకాకుళం జిల్లాలో వంశధార, నాగావళి, మహేంద్రతనయ నదీ జలాలతో పాటు వాగులు, గెడ్డలపై నిర్మించిన మినీ రిజర్వాయర్లు పుష్కలంగా ఉన్నాయి. వంశధార నది నేరడి వద్ద బ్యారేజీ నిర్మాణం చేసి రిజర్వాయర్‌కి నీరు ఇవ్వగలిగితే జిల్లాలో రెండు పంటలకు పుష్కలంగా నీరు ఇవ్వవచ్చు. తద్వారా జిల్లాలో పంటలు పండడం ద్వారా వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు వచ్చి స్థానికులకు ఉపాధి లభిస్తుంది. ప్రజల ఆదాయం పెరిగి కొనుగోలు శక్తి పెరుగుతుంది. మరిన్ని చిన్న, మధ్యతరహా పరిశ్రమల ఏర్పాటుకు దోహదపడుతుంది. తద్వారా మరింత మందికి ఉపాధి అవకాశాలు కలిగి వలసలు నివారించవచ్చు. కార్పొరేట్ సంస్థలు వస్తే సహజ సంపదని కొల్లగొడతాయి. కార్మికుల శ్రమ దోపిడీ జరుగుతుంది. చిన్న, మధ్య తరహా వ్యాపార సంస్థలు మూతపడతాయి. వ్యవసాయ ఆధార పరిశ్రమలు రావడం ద్వారా ఒకవైపు వ్యవసాయ పంటలకు గిట్టుబాటు ధరతో పాటు మరోవైపు ఉపాధి అవకాశాలు స్థానికంగా దొరుకుతాయి. నదీ జలాలు ఉపయోగించుకోవడం ద్వారా జిల్లా అభివృద్ధి చెందుతుంది. కానీ, మన పాలకులు నదీ జలాలు వినియోగించడంలో పూర్తిగా విఫలమయ్యారు. వంశధార నిర్మించి 50 ఏళ్లు కావస్తోంది. వంశధార ఆధునికీకరణకు రూ.వెయ్యి కోట్లు అవసరమని నిపుణులు చెప్తున్నారు. ఆధునికీకరణ చేస్తే శివారు భూములకు సాగునీరు అందుతుంది. 2009 షట్టర్ల కుంభకోణం తర్వాత ఇప్పటివరకు వంశధార ఎడమ కాలువకు షట్టర్లు బిగించకపోవడంతో నీరు శివారు భూములకు వెళ్లే పరిస్థితి లేదు. వైసిపి, టిడిపి ప్రభుత్వాలు పదేళ్లుగా వంశధార మరమ్మతులకు కనీస నిధులు కేటాయించకపోవడంతో కాలువలు పూర్తిగా పాడయ్యాయి. ఇటీవల కురిసిన వర్షాలకు కాలువలు గండి పడి వేల ఎకరాలు నీటమునిగియాయి. మరోవైపు మహేంద్రతనయ, ఆఫ్‌షోర్ రిజర్వాయరు 2007లో ప్రారంభించినా ఇప్పటికీ 40 శాతం పనులు కూడా పూర్తి కాలేదు. 17 ఏళ్ల నుంచి రిజర్వాయరుకు 13 కిలోమీటర్లు కాలువను తవ్వకపోవడం పాలకుల నిర్లక్ష్యానికి అద్దం పడుతోంది.కళింగదళ్, డబార్సింగి, పైడిగాం, బొమ్మిక రిజర్వాయర్లు, నారాయణపురం ఆనకట్టు మరమ్మతుల్లేక కునారిల్లుతున్నాయి. పాలకుల నిర్లక్ష్యమే జిల్లా అభివృద్ధికి శాపంగా మారింది. నదీ జలాలు వినియోగానికి పాలకులు నిధులు కేటాయించకపోవడంతో నీరు సముద్రంలో కలిసిపోతున్నాయి.

జిల్లాలో 190 కిలోమీటర్ల సముద్ర తీర ప్రాంతం ఉంది. తీరప్రాంతంలో హార్బర్ల నిర్మాణం చేసి మత్స్య సంపదని పెంచవచ్చు. కానీ, పాలకులు తీరప్రాంతాన్ని కార్పొరేట్లకు కట్టబెట్టడానికి ఉత్సాహం చూపిస్తున్నారు. సర్వం త్యాగం చేసిన వంశధార, ఆఫ్‌షోర్ నిర్వాసితులకు 2013 భూసేకరణ చట్టం అమలు చేయకుండా పాలకులు మోసం చేశారు. నిర్వాసితుల సమస్యలు నేటికీ పరిష్కారం కాలేదు. ఉద్దానం గిరిజన ప్రాంతాల్లో జీడి విస్తారంగా పండుతుంది. వీరికి గిట్టుబాటు లేక రైతాంగం తీవ్ర దోపిడీ గురవుతుంది. జీడికి గిట్టుబాటు ధర ప్రకటిస్తే రైతాంగం విస్తారంగా పంటలు పండిస్తారు. దీని ద్వారా జీడి పరిశ్రమలు విస్తారంగా అభివృద్ధి చెందుతాయి. తద్వారా వేలాది మంది కార్మికులకు ఉపాధి దొరుకుతుంది. జీడికి గిట్టుబాటు ధర ఇవ్వడం ద్వారా ఉపాధి అవకాశాలు పెరిగి ప్రజల కొనుగోలు శక్తి పెరిగి ఆ ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయి.

ఇచ్చిన హామీల జాడ లేదు

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి చేసుకుంది. ఇచ్చిన హామీలు ఏవీ అమలు చేయలేదు. జిల్లాలో ఐటిడిఎ ఏర్పాటు చేస్తామని, జీడికి గిట్టుబాటు ధర కల్పించి, జీడి బోర్డు ఏర్పాటు చేస్తామని గత ఎన్నికల్లో హామీనిచ్చింది. పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేసి శివారు భూములకు నీరిస్తామన్న హామీ నేటికీ అమలు కాలేదు. వంశధార నిర్వాసితులకు స్పెషల్ ప్యాకేజీ హామీలు ఏ ఒక్కటీ నెరవేర్చలేదు. వాగ్దానాల అమలుకు ఉద్యమాలు చేస్తాం.

కార్గో ఎయిర్‌పోర్టు పేరిట బలవంతపు భూసేకరణ

రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలో కార్గో ఎయిర్‌పోర్టు పేరుతో బలవంతపు భూసేకరణకు పాల్పడుతోంది. దీనికి వ్యతిరేకంగా ఎనిమిది నెలలుగా పోరాటం కొనసాగుతోంది. కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు బలవంతపు భూసేకరణ ఎందుకు చేయిస్తున్నారు?. ప్రజల భూములను కార్పొరేట్లకు ఎందుకు కట్టబెడుతున్నారు?. కార్గో ఎయిర్‌పోర్టు పేరుతో ఉద్దాన ప్రాంత విధ్వంసాన్ని రాష్ట్ర ప్రభుత్వం కోరుకుంటుందా?. ఎయిర్‌పోర్టు ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలి.

స్మార్ట్‌మీటర్లకు వ్యతిరేకంగా ఉద్యమాలు

రాష్ట్ర ప్రభుత్వం స్మార్ట్ మీటరు పేరుతో అదానీ మీటర్లు పెడుతోంది. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు స్మార్ట్ మీటర్లు బద్దలు కొట్టండని నారా లోకేష్ ప్రజలకు పిలుపునిచ్చారు. అధికారంలోకొచ్చాక అవే స్మార్ట్ మీటర్లు పెట్టి ప్రజలను తీవ్రంగా దోపిడీ చేయడానికి సిద్ధమవుతున్నారు. ప్రజలపై పెను భారం మోపే స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా భవిష్యత్‌లో ఉద్యమాలు చేస్తాం.

విద్య, వైద్యరంగాలపై నిర్లక్ష్యం

జిల్లా అభివృద్ధి చెందాలంటే విద్య, వైద్యరంగాలు అభివృద్ధి చెందాలి. విద్య, వైద్య రంగాలపైనా పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. స్వాతంత్రం వచ్చి 75 ఏళ్లు కావస్తున్నా... ఇప్పటికీ జిల్లాలో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి లేదు. వైద్య రంగానికి సంబంధించి ఏ సమస్య వచ్చినా విశాఖపట్నం కెజిహెచ్‌కి తరలించాల్సి వస్తోంది. వైద్య రంగంపైన పాలకుల నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనం. జిల్లాలో వంద పడకల ఇఎస్ఐ ఆస్పత్రి నిర్మించాలని గత 14 ఏళ్లుగా కార్మికుల పోరాటం చేస్తుంటే... పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. కార్మికులకు వైద్య అవసరాల కోసం విశాఖపట్నం వెళ్లాల్సి వస్తోంది. సుదీర్ఘ పోరాటం చేసి అంబేద్కర్ యూనివర్సిటీ తెప్పించినా.. నిధులు కేటాయింపు లేవు. పూర్తిస్థాయి ప్రొఫెసర్లను నియమించలేదు. నిధులు లేక, పరిశోధన లేక యూనివర్సిటీ పేరుకు మాత్రమే ఉంది.

గిరిజనుల సమస్యలపై నిర్లక్ష్యం

జిల్లాలో ఐటిడిఎ లేకపోవడంతో గిరిజనులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గిరిజన భూములను గిరిజనేతరులు తప్పుడు పట్టాలు సృష్టించి ఆక్రమించుకుంటున్నారు. ఒడిశా సరిహద్దు గ్రామాల్లో భూముల సమస్యను పరిష్కరించకుండా రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోంది.

బిజెపి ప్రభుత్వం గుజరాత్‌లో మితివిర్ధి వద్ద అణుపార్కును వ్యతిరేకిస్తే, దాన్ని తీసుకొచ్చి రణస్థలం మండలం కొవ్వాడలో ఏర్పాటు చేస్తున్నారు. అణుపార్కు నిర్మించడమంటే అణు బాంబు పెట్టడమే. అభివృద్ధి చెందిన దేశాల్లో అణు విద్యుత్కేంద్రాలు మూసివేస్తుంటే... మన దేశంలో కార్పొరేట్ ప్రయోజనాల కోసం ఉత్తరాంధ్రకు మరణ శాసనం రాస్తున్నారు. కొవ్వాడ అణు పార్కుకు వ్యతిరేకంగా 14 ఏళ్లుగా జిల్లా ప్రజలు ఆందోళన చేస్తున్నారు. అయినా పాలకులు మొండిగా వ్యవహరిస్తున్నారు. వినాశకర కొవ్వాడ అణుపార్కును రద్దు చేయాలని ప్రజలు కోరుతున్నారు. టిడిపి, వైసిపి ప్రభుత్వాలు నిధులు కేటాయించకపోవడంతో ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన క్రీడాకారులు అందించిన కోడిరామ్మూర్తి స్టేడియం ప్రస్తుతం పందుల దిబ్బగా మారిపోయింది. స్విమ్మింగ్‌ఫూల్, బ్యాడ్మింటన్, క్రికెట్ ఇలా అన్నీ ప్రయివేటీకరణ చేయడంతో అధిక ఫీజుల వల్ల సామాన్య క్రీడాకారులు క్రీడలకు దూరమవుతున్నారు. శ్రీకాకుళం నగరంలో అండర్‌గ్రౌండ్ డ్రెయినేజీ విధానం లేకపోవడంతో ఏ కొద్దిపాటి వర్షం కురిసినా నాగావళి ఉప నదిగా మారిపోతుంది. నగరం మొత్తం జలమయమై, తాగునీరు కలుషితమై ప్రజలు వ్యాధుల బారిన పడుతున్నారు. రకరకాల పన్నుల పేరిట కోట్లాది రూపాయల ఆదాయం వస్తున్నా... అండర్ గ్రౌండ్ డ్రైనేజీని నిర్మించడం లేదు. నగరంలో మురుగునీరు, ఆస్పత్రుల వ్యర్థాలు శుద్ధి చేయకుండా నాగావళిలో విడిచిపెడుతున్నారు. దీంతో నాగావళి నది కాలుష్యమవుతోంది. సమస్యల పరిష్కారానికి, జిల్లా సమగ్రాభివృద్ధికి సమరశీల పోరాటాలే శరణ్యం.

కార్గో ఎయిర్‌పోర్టుకు వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహిస్తున్న సిపిఎం నాయకులు, ఎయిర్‌పోర్టు ప్రభావిత గ్రామస్తులు

విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దడమే 'ఐతమ్' లక్ష్యం

ప్రజాశక్తి- టెక్కలి రూరల్

ఒక తల్లి తన బిడ్డకు ప్రేమతో క్రమశిక్షణతో విద్యాబుద్ధులు నేర్పించి సమాజం మెచ్చే వ్యక్తిగా తీర్చిదిద్దినట్టు టెక్కలి ఆదిత్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ ఇంజినీరింగ్ కళాశాల సైతం 23 ఏళ్లుగా వేలాది మందికి సాంకేతిక విద్య అందిస్తూ దేశ, విదేశాల్లో ఉద్యోగాలు చేసేలా ప్రోత్సహిస్తూ ప్రత్యక్షంగా వ్యక్తుల అభివృద్ధికి, పరోక్షంగా సమాజాభివృద్ధికి తనదైన శైలిలో పాటుపడుతుంది. మారుమూల ప్రాంతమైన టెక్కలి మండలం కె.కొత్తూరులో 50 ఎకరాల విస్తీర్ణంలో 2001లో ఆదిత్య ఎడ్యుకేషనల్ సొసైటీ ద్వారా మూడు కోర్సుల్లో 180 సీట్లతో ప్రారంభమైంది ఐతమ్. ప్రస్తుతం డిప్లొమో, బిటెక్, ఎంబిఎ, ఎంటెక్, బిటెక్ హానర్స్ కోర్సుల ద్వారా 1800కు పైగా ఏటా సీట్లు భర్తీచేసుకొనే సామర్థ్యానికి అంచెలంచెలుగా ఎదుగుతూ సాంకేతిక విద్యాకుసుమాలను వెదజల్లుతుంది. వంద అధునాతన తరగతి గదలు, 94 పరిశోధనాలయాలు (లేబొరేటరీలు), 8 సమావేశ మందిరాలు, 63 వేలకుపైగా వాల్యూమ్స్ గల పుస్తకాలు, 'ఈ' బుక్స్, డిజిటల్ గ్రంథాలయం నిరంతరం నైపుణ్యతలను అభివృద్ధి చేసే 'సిఎంస్' ఎక్సెన్స్ ట్రైనింగ్ సెంటర్, బాలికలకు, బాలురుకు ప్రత్యేక వసతిగృహాలు, 40కు పైగా బస్సులతో రవాణా సౌకర్యం వంటి మౌలిక వసతులు కలిగి ఉంది. జెఎన్‌టియుజివి విజయనగరం యూనివర్సిటికీ అనుబంధంగా ఉంటూ అటానమస్ స్థాయి కలిగి జాతీయ స్థాయిలో విద్యాప్రమాణాలను అంచనావేసే విభాగాలైన ఎన్‌బిఎ, నాక్ 'ఏ ప్లస్', వాషింగ్టన్, ప్రమాణాల్లో భాగంగా టైర్-1 వంటి గుర్తింపు పత్రాలను జారీ చేశాయి. రాష్ట్ర ఉత్తమ ఇంజినీరింగ్ కళాశాలల్లో 5వ ర్యాంకు, ఇండియాలో 77వ ర్యాంకు ఐతమ్ టైమ్స్ మేగ్జెన్ నిర్వహించిన ఒక సర్వే ప్రకారం గుర్తించింది. ఈ కళాశాలలో అపార అనుభవం ఉన్న 300 మంది అధ్యాపక బృందం ఉండగా, వారిలో వంద మంది పిహెచ్‌డి చేసిన వారు ఉన్నారు. ఎప్పటికప్పుడు మారుతున్న సాంకేతికతను దృష్టిలో ఉంచుకొని అధ్యాపకులకు, విద్యార్థులకు శిక్షణ ఇచ్చేందుకు ఎఐసిటిఇ, యుజిసి, డిఎస్‌టి వంటి విభాగాల ద్వారా నిధులు సమకూరుతున్నాయి. అలాగే పిహెచ్ఐ, ఎంటెక్ విద్యార్థులు పరిశోధన చేసుకొనేందుకు వీలుగా జెఎన్‌టియుజివి విజయగనరం ఐతమ్‌ను పరిశోధనా కేంద్రంగా గుర్తించింది. వీటితో పాటు ఇండస్ట్రీ ఇనిస్టిట్యూట్ పార్టనర్షిప్ సెల్ (ఐఐపిసి), ఐడియా ఇన్నోవేషన్ సెల్, ఎంటర్ పెన్యూర్ సెల్, ఇంకుబేషన్ హబ్, స్టూడెంట్ యాక్టివిటీ సెంటర్ (శాక్), సీడ్ ఫండింగ్ ఫర్ స్టార్టప్స్, పలు పరిశ్రమలతో అవగాహనా ఒప్పందాలను టెక్కలి ఆదిత్య కుదుర్చుకుంది. ఐతమ్ క్వాలివాన్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ రూ. 2.25 కోట్లు కేటాయించి స్టార్టప్ పరిశోధనా కేంద్రాన్ని ఏర్పాటు చేసింది. కళాశాలలో ఉన్న ప్రత్యేక ప్లేస్‌మెంట్ సెల్ ద్వారా ఉద్యోగాల కల్పనకు అవసరమైన ప్రత్యేక శిక్షణలు ఇవ్వడం ద్వారా విద్యార్థి కళాశాలలో చేరిననాటి నుంచే ఉద్యోగం ఎలా సంపాదించాలన్న అంశాలపై దృష్టిసారించి అందుకు అనువైన ప్రణాళికలను రచించి అమలు చేస్తుంది. ఈ చర్యల వల్ల ప్రముఖ సాఫ్ట్‌వేర్ దిగ్గజాలైన టిసిఎస్, హెచ్‌సిఎల్, విప్రో, కాగ్నిజెంట్, హేక్స్వేర్ వంటి సంస్థలు ఆన్‌లైన్ ద్వారా నమునా పరీక్షలు, ఇంటర్వ్యూలు నిర్వహించి విద్యార్థులకు తర్ఫీదిస్తున్నాయి. ఫలితంగా 2024-25 విద్యాసంవత్సరం పూర్తిచేసుకున్న పలు బ్రాంచీలకు చెందిన 650కు పైగా ఐతమి విద్యార్థులు 37 కంపెనీల్లో ఆకర్షనీయమైన వేతనాలతో ఉద్యోగాలను చేజిక్కించుకున్నారు. దశాబ్ధకాలం నుంచి నేపాల్, జమ్మూ-కాశ్మీర్ వంటి ప్రాంతాల నుంచి విద్యార్థులు చేరి ఐతమ్‌లో విద్యాభ్యాసం చేయడం వల్ల ఇమేజ్ ఎంతవరకు వ్యాప్తి అయిందన్న విషయం చెప్పకనోచెబుతుంది. విదేశీ విద్యలో భాగంగా జిఆర్, ట్రోఫిల్, గేట్ వంటి ఉన్నత విద్యలో తర్ఫీదు ఇచ్చి ఏటా వందల సంఖ్యలో విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్టు కృషిచేస్తుంది. విద్యార్థి దశనుంచే పారిశ్రామిక అవగాహన పెంచుకోడానికి ఇడిసి, ఎంఎస్ఎంఇ, ఇంకుబేషన్ సెంటర్ల ద్వారా పలువురు విద్యార్థులు లబ్ధిపొందుతున్నారు. విద్యార్థులకు చదువుతో పాటు క్రమశిక్షణ, సామాజిక బాధ్యత, దేశభక్తి క్రమశిక్షణ, నైతిక విలువలు, సాంస్కృతిక, క్రీడలు, వ్యాయామం వంటి అంశాల్లో శిక్షణ ఇచ్చేందుకు విశాలమైన క్రీడా మైదానం, ఆధునాతన ఇండోర్, ఔట్ డోర్ వ్యాయామశాలలు, ఎన్ఎస్ఎస్, ఎన్‌సిసి వంటి విభాగాల ద్వారా విద్యార్థులకు ఎంతో మేలు కలుగుతుంది. ఒక్కమాటలో చెప్పాలంటే ఐతమ్ విద్యాభ్యాసం కోసం చేరిన వారంతా బంగారు భవిష్యత్ బాట వేసుకున్న వారేనని పలువురు విద్యార్థుల తల్లితండ్రులు అభిప్రాయపడుతున్నారు.

మత్స్యకారుల్లో ఆగని వలసలు

- ఫిషింగ్ హార్బర్ అంటూ ఊరింపు
- ఒట్టిమాటగానే మిగిలిన జెట్టీల నిర్మాణం
- సువిశాల తీరంలో కోల్డ్‌స్టోరేజీకి నోచని వైనం

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి

జిల్లాలో 193 కిలోమీటర్ల మేర విశాలమైన సముద్రతీరం మనకే ప్రత్యేకం. ఖనిజ తవ్వకాలు, అణుపార్కు, పోర్టు నిర్మాణం పేరుతో తీరంలో ఒక్కో ప్రాంతం కార్పొరేట్ పరమవుతోంది. దీనికితోడు రసాయనిక, కాలుష్య కారక పరిశ్రమలు సముద్రంలోకి విడుదల చేసే వ్యర్థాలతో మత్స్య సంపద క్షీణిస్తోంది. ఇది చేపల వేటపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఇది మత్స్యకారుల్లో వలసలకు దారితీస్తోంది. కార్పొరేట్లకు తీర ప్రాంత భూములను కట్టబెడుతున్న ప్రభుత్వం... జెట్టీలు కడతాం, హార్బర్లు నిర్మిస్తామంటూ మత్స్యకారులను ఊరిస్తోంది. చేపలను నిల్వ చేసుకునే కోల్డ్ స్టోరేజీకి జిల్లాలో దిక్కు లేకుండా పోయింది. మూలపేట పోర్టు పనులు చకచకా సాగుతుంటే, హార్బర్ ఊసే లేదు. మత్స్యకారుల సంక్షేమంపై ప్రభుత్వ చిత్తశుద్ధికి ఇది అద్దంపడుతోంది.

జిల్లాలో 11 తీర ప్రాంత మండలాల పరిధిలో 104 గ్రామాలు ఉన్నాయి. జిల్లాలో 1,46,192 మంది మత్స్యకార జనాభా, 46,580 కుటుంబాలు ఉన్నాయి. మూడు దశాబ్దాల కిందట వరకు 80 శాతం కుటుంబాలు చేపల వేటపై ఆధారపడి బతకగా, మిగిలిన 20 శాతం కుటుంబాలు వ్యవసాయం, ఇతర వృత్తులు, కూలి పనులు చేసుకునేవారు. ప్రస్తుతం మత్స్యకారుల జీవన స్థితిగతులన్నీ తారుమారయ్యాయి. చేపల వేటకు వెళ్తున వారి సంఖ్య 13 వేల నుంచి 15 వేలు మాత్రమే ఉంది. చేపల వేట సరిగా సాగక వేలాది మంది మత్స్యకారులు గుజరాత్, తమిళనాడు, మహారాష్ట్ర, గోవా, కేరళ ఇతర రాష్ట్రాలకు వలస వెళ్తున్నారు. అక్కడ బోటు యజమానుల వద్ద కూలీలుగా పని చేస్తున్నారు. గుజరాత్‌లోని ఒక్క వీరావల్ ప్రాంతంలోనే జిల్లాకు చెందిన మత్స్యకారులు సుమారు మూడు వేల మంది ఉన్నారు. జిల్లాలోని తీర ప్రాంతంలో చేపలు దొరక్కపోవడంతో వేలాది మంది మత్స్యకారులు ఏకంగా చేపల వేట మానుకుని ఇతర వృత్తుల్లోకి వెళ్లిపోయారు. రోడ్డు వెంబడి టోపీలు, ఊయలలు అమ్ముకుని బతుకుతున్నారు. మరికొందరు పెయింటింగ్ పనులు చేస్తున్నారు. కొంతమంది గ్రామాల్లోనే ఉంటూ ఆటోలు, ప్రయివేట్ వాహనాలకు డ్రైవర్లుగా వెళ్తున్నారు. ఇలా వేలాది మంది మత్స్యకారులు చేపల వేటకు దూరమవుతున్నారు

ఫిషింగ్ హార్బర్ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే

కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన సాగరమాల ప్రాజెక్టుల్లో భాగంగా ఎచ్చెర్ల మండలం బుడగట్లపాలెంలో ఫిషింగ్ హార్బర్ నిర్మించాలని 2020లో నిర్ణయించారు. ఇందుకోసం రూ.365.81 కోట్లు ఖర్చవుతుందని అంచనా వేశారు. కేంద్ర ప్రభుత్వం రూ.120 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం మిగిలిన డబ్బులను ఖర్చు చేయాల్సి ఉంటుంది. హార్బర్ నిర్మాణానికి 42 ఎకరాలు అవసరమవుతుందని అధికారులు గుర్తించారు. 2020లోనే భూసేకరణ పూర్తి చేశారు. అదే సంవత్సరం గ్రామంలో పర్యావరణ మదింపు కూడా చేశారు. హార్బర్ నిర్మాణ వ్యవహారాలను ఎపి మారిటైం బోర్డు పర్యవేక్షిస్తోంది. రెండేళ్ల కిందట టెండర్లను పిలిచిన ప్రభుత్వం విజయవాడకు చెందిన విశ్వ సముద్ర ఇంజినీరింగ్ లిమిటెడ్‌కు నిర్మాణ బాధ్యతలను అప్పగించింది. ఈ ఏడాది మే నాటికి మొదటి దశ పూర్తి చేస్తామని టెండర్లను ఖరారు చేసిన సమయంలో ప్రభుత్వం ప్రకటించింది. ఇప్పటివరకు నిర్మాణానికి సంబంధించి ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు.

జెట్టీలు ఒట్టిమాటేనా ?

జిల్లాలో మత్స్య సంపదను నిల్వ చేసేందుకు ఎక్కడా కోల్డ్ స్టోరేజీలు లేవు. ఎచ్చెర్ల మండలం డి.మత్స్యలేశం, రాళ్లపేటలో జెట్టీ, కవిటి మండలం ఇద్దివానిపాలెంలో జెట్టీ, సోంపేట మండలం బారువలో జెట్టీ, వజ్రపుకొత్తూరు మండలం నువ్వలరేవు-మంచినీళ్లపేట జెట్టీ నిర్మాణం పనులు ముందుకు కదలడం లేదు. గతంలో బారువ, నువ్వలరేవు తదితర తీరాల్లో ఏర్పాటు చేసిన ఫిష్ ల్యాండింగ్ సెంటర్లు అభివృద్ధికి నోచుకోవడం లేదు.

45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
నిత్య నూతనం ... సత్య కేతనం ...
ప్రతి అక్షరం ప్రజల పక్షాన నిలుస్తూ...
'ప్రజాశక్తి' దినపత్రికకు 45వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
కంచరాన లోకేశ్వరరావు (చంటి)
టి.డి.పి నాయకులు, నెల్లిమెట్ట గ్రామం
దూసి పంచాయితీ,
ఆమదాలవలస మండలం.

45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
45th ప్రజాశక్తి తెలుగు దినపత్రిక ANNIVERSARY
డి. సూర్యచంద్రరావు
పంచాయితీరాజ్ - జె.ఇ,
ఎచ్చెర్ల మండలం.
ప్రజానీకానికి,
ప్రజాప్రతినిధులకు,
అధికారులకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు,
ప్రజాశక్తి
45వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
శుభాకాంక్షలు
మరియు కార్యాలయ సిబ్బంది

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
45TH ANNIVERSARY ప్రజాశక్తి తెలుగు దినపత్రిక
కార్మికులు, కర్షకులు, శ్రామిక వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం
అక్షర సమరం చేస్తున్న ప్రజా అభ్యుదయ పత్రిక
ప్రజాశక్తి దినపత్రిక 45వ వార్షికోత్సవం
జరుపుకుంటున్న సందర్భంగా
ఇవియే శుభాకాంక్షలు
శ్రేయోభిలాషి, శ్రీకాకుళం.

45వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
నిత్య నూతనం ... సత్య కేతనం ...
ప్రతి అక్షరం ప్రజల
పక్షాన నిలుస్తూ...
'ప్రజాశక్తి' దినపత్రికకు 45వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
45TH ANNIVERSARY ప్రజాశక్తి తెలుగు దినపత్రిక
సూర జగదీశ్వరరావు
ఎం.పి.టి.సి,
కేశవరావుపేట, ఎచ్చెర్ల మండలం.

ప్రజాశక్తికి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
జిల్లా షెడ్యూల్డ్ కులముల సేవా సహకార సంస్థ, శ్రీకాకుళం వారి ద్వారా సాధించిన ప్రగతి
శ్రీ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ గారు
జిల్లా కలెక్టర్, శ్రీకాకుళం
Regani Gaddemma,
Executive Director (FAC),
S.C. Corporation,
Srikakulam
1. PM AJAY: 2024-25 ఆర్థిక సం॥లో ఈ పథకం క్రింద 38 మంది అర్హత కలిగిన SHG గ్రూప్ సభ్యులకు రూ॥ 39.50 లక్షలతో స్వయం ఉపాధి పథకం క్రింద ఉన్నతి DRDA సెర్ప్ ద్వారా లోను రూ॥ 20.01 లక్షల మరియు యస్సీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రూ॥ 19.00 లక్షలతో సదరు లబ్ధిదారులకు తే 08-03-2025దిన అంతర్జాతీయ మహిళా దినోత్సవము సందర్భంగా గౌ॥ జిల్లా ఇన్‌చార్జి మంత్రి వర్యులు, గౌ శాసన సభ్యులు ఆమదాలవలస, టెక్కలి, పలాస, నరసన్నపేట మరియు శ్రీయుత జిల్లా కలక్టర్, శ్రీకాకుళం వారి చేతుల మీదుగా లబ్ధిదారులకు యూనిట్ల పంపిణీ చేయుట జరిగినది.
2. యస్సీ యాక్షన్ ప్లాన్: 2025-26 యస్సీ యాక్షన్ ప్లాన్ 2025-26 క్రింద స్వయం ఉపాధి పథకముల ద్వారా 450 మంది షెడ్యూల్డ్ కులముల వారికి గాను బ్యాంకు ఋణము రూ॥ 1040.55 లక్షలు, సబ్సిడీ రూ॥ 740.56 లక్షలు మరియు లబ్ధిదారుని వాటా రూ॥ 93.74 లక్షలతో కలిపి మొత్తం వెరశీ రూ॥ 1874.85 లక్షలతో బ్యాంకు లింకేజ్ ద్వారా ఋణములు మంజూరు చేయుటకు ప్రభుత్వం నిర్ణయించడమైనది. ఇందులో ట్రాన్స్‌పోర్ట్ సెక్టార్ క్రింద - 137, ISB సెక్టార్ క్రింద - 309 మరియు అగ్రికల్చర్ సెక్టార్ క్రింద - 4 మందికి మొత్తం 450 మందికి ఆర్థిక సహాయం కల్పించబడును.
కార్యనిర్వాహక సంచాలకులు, జిల్లా.షె.కు.సే.స. సంస్థ, శ్రీకాకుళం జిల్లా.

గ్రామీణ, గిరిజన విద్యార్థుల సేవలో బిఆర్‌ఎయు

పలు వినూత్న కోర్సులతో ప్రత్యేక గుర్తింపు

ప్రజాశక్తి - ఎచ్చెర్ల

ఇటీవలే 18వ వసంతంలోకి అడుగిడిన ఎచ్చెర్లలోని డా. బి.ఆర్. అంబేద్కర్ యూనివర్శిటీ - శ్రీకాకుళం జిల్లాలోని గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో ఉన్నత విద్యా వ్యాప్తిలో ఎంతో ముఖ్య భూమిక పోషిస్తుంది. ఎన్నో అవరోధాలను, సవాళ్లను ఎదుర్కొని అంచెలంచెలుగా అభివృద్ధి పథంలో నేడు పయనిస్తుంది. ఆంధ్రా విశ్వవిద్యాలయం పీజీ కేంద్రంగా 1977 - 1978లో తన ప్రస్థానం ప్రారంభించి 2008 జూన్ 25వ తేదీన పూర్తిస్థాయిలో డా. బి.ఆర్. అంబేద్కర్ యూనివర్శిటీగా మారింది. ఈ 17 ఏళ్లలో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్‌ను అందిస్తూ, వారి ఉన్నతకు అన్ని విధాల తోడ్పాటును అందించేందుకు వర్శిటీ ప్రయత్నిస్తోంది.

ప్రస్తుత వైస్ ఛాన్సలర్ ఆచార్య కాళింగి రెమి రజిని మార్గదర్శకంలో నాణ్యమైన ఉన్నత, సాంకేతిక విద్యను అందిస్తూ రాష్ట్రంలో పలు విద్యాసంస్థలకు మార్గదర్శకంగా నిలుస్తున్నది. విద్యార్థి కేంద్రీకృతంగా బోధన, పాలన అందిస్తూనే సామాజిక న్యాయానికి, వర్శిటీ వర్గాల సంక్షేమానికి డా. బిఆర్‌ఎయు నేడు అధిక ప్రాధాన్యత ఇస్తుంది.

జాతీయ స్థాయిలో అత్యుత్తమ నాక్ గ్రేడింగ్‌ను 2021 అక్టోబర్ 5వ తేదీన డా. బిఆర్‌ఎయు సాధించింది. 2017లో ఎన్‌ఐఆర్‌ఎఫ్‌చే ఉత్తమ ర్యాంకింగ్‌ను పొందింది. 2019లో యుజిసిచే 12(బి) గుర్తింపును సాధించింది. అదే ఏడాది ప్రభుత్వ రాష్ట్రస్థాయి విశ్వవిద్యాలయాల కేటగిరిల్లో జాతీయ స్థాయిలో 4వ స్వచ్ఛ క్యాంపస్‌గా నిలిచింది. ఉన్నత భారత్ అభియాన్ అవార్డును 2020 ఆగస్టులో డా. బిఆర్‌ఎయుకు లభించింది. అనతికాలంలోనే వర్శిటీ ఇంజినీరింగ్ కళాశాల ఎఐసిటియు గుర్తింపును పొందింది.

మరోవైపు ఆర్ట్స్, సైన్స్, ఇంజినీరింగ్ కళాశాలల్లో పలు నూతన కోర్సులకు ఈ 17 ఏళ్లలో శ్రీకారం చుట్టారు. 5వ ఎపి సైన్స్ కాంగ్రెస్ సమావేశాలు, దక్షిణ భారత మహిళల ఖోఖో పోటీలు, క్లాస్‌రూం టూ కామన్మేన్ కార్యక్రమం, సామాజిక అనుసంధాన సేవా కార్యక్రమాలు గతంలో విజయవంతంగా నిర్వహించారు. ప్రతిష్టాత్మకంగా డిగ్రీ స్థాయిలో ప్రారంభించిన 'మ్యాండెటరీ ఇంటెర్న్‌షిప్' ప్రోగ్రామ్లో రాష్ట్రంలోనే పూర్తిస్థాయి అమలు జరిపిన తొలి జిల్లాగా శ్రీకాకుళం, తొలి విశ్వవిద్యాలయంగా అంబేద్కర్ యూనివర్శిటీ నిలిచింది. విద్యార్థుల ప్రయోజనార్థం ఆన్‌లైన్ ఫేమెంట్ సిస్టమ్, డిజిటల్ లాకర్ సిస్టమ్ వంటివి అమలు జరపడంలో డా. బిఆర్‌ఎయు ముందుంది. ఈ-ఆఫీస్, ఎస్‌ఆర్‌ఎస్ వంటి ఆధునాధతన పద్ధతులను వర్శిటీ అవలంభించింది. జిల్లా భవిష్యత్ కోసం ఏర్పడిన, ఏర్పడుతున్న పలు పరిశ్రమలు, ప్రాజెక్ట్‌లకు అనుగుణంగా పలు పీజీ డిప్లొమో, సైన్స్ పీజీ కోర్సులను వర్శిటీ ప్రారంభించింది. ఉపాధి, డిమాండ్ ఉన్న మరికొన్ని కోర్సులు భవిష్యత్‌లో ప్రారంభానికి వర్శిటీ ప్రణాళికలు రూపొందించింది.

అదేవిధంగా విద్యార్థులకు సౌకర్య వంతమైన, ఆరోగ్యదాయకమైన, విజ్ఞానదా యకమైన క్యాంపస్ జీవితాన్ని అందించేందుకు డా. బిఆర్‌ఎయు ఎప్పటికప్పుడు మరిన్ని వసతులు, నూతన నిర్మా ణాలు సమకూర్చు కుంటున్నది. విశాలమైన బోధనా తరగతి గదులు, ఆధునాతన కంప్యూటర్ ల్యాబ్‌లు, పరిశోధనలకు అనువైన లేబరేటరీలు, విజ్ఞానపు ప్రపంచాన్ని పరిచయం చేసే గ్రంథాలయాలు విద్యార్థులకు అందుబాటులో ఉన్నాయి. సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులకు వంశధార, నాగావళి, మహేంద్రతనయ తదితర పేర్లతో పలు హాస్టల్స్ వసతి వర్శిటీ కల్పిస్తోంది. అదేవిధంగా సుమారు 350 మందికి వసతి కల్పించేటటువంటి ఆధునాతన బాలుర హాస్టల్ కూడా అందుబాటులోకి వచ్చింది. మరోవైపు ఆధునిక అల్ట్రా మోడరన్ కిచెన్‌ను నాణ్యమైన, రుచికరమైన భోజన సౌకర్యం కలిగి ఉండటం డా. బిఆర్‌ఎయు ప్రత్యేకత. ర్యాగింగ్ ఫ్రీ క్యాంపస్‌గా డా. బిఆర్‌ఎయుకు మంచి గుర్తింపు ఉంది.

మరిన్నివసతులు

కళాశాలల వారీగా ఈ-క్లాస్ రూంలు, ఉద్యోగ సాధన శిక్షణకోసం త్రీడీ ఎక్స్పిరియన్స్, ఎపి స్కిల్ డవలప్‌మెంట్ సెంటర్లు, ఆన్‌లైన్ క్లాసులు మరియు బ్రౌజింగ్ కోసం సొంతంగా వైఫై సదుపాయం. గ్రంథాలయాల్లో డిజిటల్ లెర్నింగ్ సౌకర్యం వంటివి డా. బిఆర్‌ఎయు కలిగి ఉంది. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పలురకాల ఉపకారవేతనాలు, బస్సురాయితీలు వంటి వన్నింటికీ క్యాంపస్ విద్యార్థులు అర్హులే. విద్యార్థుల్లో శారీరక, మానసిక వికాసానికి క్రీడా, యోగా, అవుట్ డోర్, ఇండోర్ జిమ్‌లు తదితర వసతులు విద్యార్థి, విద్యార్థినిలకు వేర్వేరుగా అందుబాటులో ఉన్నాయి. 24 గంటలు వైద్యసేవలు అందించే హెల్త్ డిస్పెన్సెరీ, ప్రభుత్వ బ్యాంక్, గిరిజన సహకార సంస్థ వారి కేంద్రం, విద్యార్థుల క్షేత్రస్థాయి అధ్యయనాల కోసం ప్రత్యేకంగా బస్సు సౌకర్యం వర్శిటీ కలిగి ఉంది. సుమారు రూ.13 లక్షల వ్యయంతో ఇంజినీరింగ్ కళాశాలలోని పలు లేబరేటరీలు ఆధునీకరించారు. హాస్టల్‌లో అదనంగా 150 బెడ్లు అందుబాటులోకి తీసుకురావడమే కాకుండా పూర్తిస్థాయిలో మరమ్మతులు చేశారు.

పలు వినూత్న కార్యక్రమాలు

డా.బిఆర్ ఎయులో ఏడాదిన్నర కాలంలో పలు వినూత్న, ప్రయోజ నకర కార్యక్రమాలకు ఆచార్య కె.ఆర్.రజని విసిగా శ్రీకారం చుట్టా రు. సావిత్రి బాయ్ పూలే మహిళా అధ్యయన కేంద్రం, డా. బిఆర్ అంబేద్కర్ అధ్యయన కేంద్రం, దివ్యాంగుల అధ్యయన కేంద్రం వంటివి డా. బిఆర్‌ఎయులో ఏర్పాటు చేశారు. ఎఎం-ఉషా పథకం కింద కేంద్రం కేటాయిస్తున్న రూ.20 కోట్ల నిధుల వినియోగంపై పలు ప్రగతిదాయక ప్రణాళికలు రూపొందించారు. విద్యార్థుల ప్రయోజనార్థం ఓన్‌నేషన్, ఓన్ సబ్స్క్రిప్షన్ (ఒఎన్.ఒ.ఎన్.) పథకంలో భాగంగా డిజిటల్ లైబ్రరీ విధానాన్ని తీసుకువచ్చారు. పరిశోధనా రంగ ప్రోత్సాహానికి తొలిసారిగా వర్శిటీలో రీసెర్చి ఫోరం, రీసెర్చి అండ్ డెవలప్మెంట్ సెంటర్, సన్రైజ్ సెంటర్, ఇంక్యుబేషన్ సెంటర్లను ఏర్పాటు చేశారు.

గతంలో తొలగించబడిన 22 మంది కాంట్రాక్ట్ అధ్యాపకులను తిరిగి విధుల్లోకి తీసుకొని గౌరవ ప్రదమైన వేతనాలు అందించారు. విద్యార్థినిల్లో ఆత్మరక్షణ, ఆత్మస్థైర్యం పెంపొందించేందుకు కరాటే శిక్షణా తరగతులను ప్రారంభించారు. వర్శిటీలో నాణ్యతాయుతమైన నీటి సదుపాయం అందించేందుకు పలు చోట్ల ఆర్‌ఒ మినీ ప్లాంట్‌లతో పాటు హాస్టళ్లలో మౌలిక సౌకర్యాలు మెరుగుపరిచేందుకు అధిక ప్రాధాన్యత ఇచ్చారు.

క్రమం తప్పకుండా 'డా. బిఆర్‌ఎయు రీక్యాప్' పేరిట న్యూస్ బులిటెన్ విడుదల చేయడం జరుగుతున్నది. రూ.35 కోట్ల వ్యయంతో నిర్మించిన జిం4 భవనానికి 'డా. ఎన్‌టిఆర్ పరిపాలనా భవనం'గా నామకరణం చేశారు. దీని ప్రారంభానికి సన్నాహాలు చేస్తున్నారు. ప్లేస్మెంట్ సెల్‌ను ఏర్పాటుచేసి నిరంతరం ప్రత్యేక డ్రైవ్లను నిర్వహిస్తూ వర్శిటీ విద్యార్థులకు భరోసాగా నిలుస్తున్నది. పరీక్షల నిర్వహణ, ఫలితాలు వెల్లడిలో పారదర్శకతకు పెద్దపీట వేస్తూ వీటి పర్యవేక్షణకు ఒక ప్రత్యేక అధికారిణిని నియమించారు. ఈ దేశానికి ఎనలేని సేవలు, త్యాగాలు చేసిన మహనీయులను వర్శిటీ స్మరించుకోవడమనే కొత్త సంప్రదాయానికి తెరతీశారు. మరోసారి 'నాక్' గ్రేడింగ్ గుర్తింపునకు వర్శిటీని సన్నద్ధం చేస్తున్నారు. అందులో భాగంగా ప్రాథమిక సమాచారం పరిశీలనకు ఐక్యూఎసి కమిటీ సభ్యులు జులై 22, 23 తేదీల్లో క్యాంపస్‌లో పర్యటించారు. మరోవైపు జాతీయ పోటీల్లో పాల్గొని విజేతలైన క్రీడాకారులకు ప్రోత్సాహక నగదు పురస్కారాలు అందజేసే విధానానికి శ్రీకారం చేట్టారు. ఖేల్ ఇండియా భాగస్వామ్యంతో స్పోర్ట్స్ మైదానం నిర్మాణం, రూ.65 లక్షల వ్యయంతో నూతనంగా వర్శిటీకు ప్రధాన ద్వారం నిర్మించనున్నారు. కొత్తగా నిర్మించిన పరిపాలనా భవనానికి స్వర్గీయ ఎన్‌టి రామారావు నామకరణం చేశారు. నూతనంగా ఫార్మశీ కళాశాల ఏర్పాటుకు, పలు కొత్త కోర్సులు ప్రారంభానికి రజని ప్రయత్నిస్తున్నారు.

మరోవైపు ఇన్నోవేషన్ సెంటర్ ఫర్ డ్రోన్ టెక్నాలజీను వర్శిటీలో స్థాపించి విద్యార్థులకు ఈ నూతన రంగంలో శిక్షణా తరగతులు నిర్వహణతో పాటు డ్రగ్స్ రహిత క్యాంపస్‌లో భాగంగా సంకల్పం, స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర 2027 కార్యక్రమాలు క్రమం తప్పకుండా చేపడతున్నారు. అంతేకాకుండా సైబర్ సెక్యూరిటీ మరియు డిజిటల్ అటాక్స్, నీటి ఆదా, ఓటుహక్కు వినియోగం, తల్లికి వందనం పేరిట మొక్కలు నాటే ఏక్ ఫెడ్ మా కి నామ్ మేథసంపత్తి హక్కులు, శక్తియాప్, మత్తుపదార్థాలు అడ్డకట్టు తదితర అంశాల్లో పలు అవగాహనా కార్యక్రమాలు ఆచార్య కె.ఆర్. రజని హాయంలో చేపట్టారు. సామాజిక అనుసంధాన కార్యక్రమాల్లో భాగంగా బిసిడి ఈ-లెర్నింగ్ ఇంప్రూవ్‌మెంట్ ప్రోగ్రాం(ఎల్.ఐ.పి.) అమల్లో డా. బిఆర్‌ఎయు రాష్ట్రంలోనే ఉత్తమ ప్రతిభ కనపరచడం జరిగింది.

2008 నుంచి 15 ఏళ్ల పాటు పెండింగ్‌లో ఉన్న వర్శిటీ ఆర్థిక, పాలనా, పెన్షన్ల సంబంధిత 146 ఆడిట్ అభ్యంతరాలు, సమస్యలు పరిష్కరించారు. వివిధ ప్రవేశ పరీక్షల ఫలితాలు ఇటీవల వెలవడు తుండటంతో, నూతన విద్యాసంవత్సరంలో ప్రవేశాలు కల్పనకు డా.బిఆర్‌ఎయు ఏర్పాట్లు చేస్తుంది.

అవినీతిరహిత వర్శిటీకి అధిక ప్రాధాన్యత

వర్శిటీలో బోధన, పరిశోధనల్లో నాణ్యత పెంచుతూ పాలన, సేవల్లో పారదర్శకతకు పెద్దపీట వేస్తున్నాం. నాక్ ఉత్తమ గ్రేడింగ్‌ను సాధించే దిశగా ప్రణాళిక రూపొందిస్తున్నాం. సామాజిక న్యాయానికి, అవినీతి రహిత వర్శిటీకి అధిక ప్రాధాన్యత ఇవ్వనున్నాం. బోధన, బోధనేతర సిబ్బంది ఖాళీల సమస్య దశాబ్దన్నర కాలంగా వర్శిటీని వేధిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం ఈ సమస్య పరిష్కారిస్తారని ఆశిస్తున్నాం. పూర్వ విద్యార్థులు, స్థానిక ప్రజాప్రతినిధులు వర్శిటీ అభివృద్ధికి సహకరించాలి.

- ఆచార్య కె.ఆర్.రజని, వైస్ ఛాన్సలర్

అంబేద్కర్ వర్శిటీకి తొలి మహిళా విసిగా...

ఉన్నత విద్యా రంగానికి, సామాజిక శాస్త్ర రంగానికి చేసిన విశేష కృషికి గుర్తింపుగా శ్రీకాకుళం - ఎచ్చెర్లలోని డా. బిఆర్ అంబేద్కర్ విశ్వవిద్యాలయానికి వైస్ ఛాన్సలర్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నియమించగా 2024 జనవరి 18న విసిగా బాధ్యతలు చేపట్టారు. డా. బిఆర్‌ఎయుకు తొలి మహిళా వైస్-ఛాన్సలర్‌గానే కాకుండా తత్వశాస్త్ర శాఖ నుంచి దేశంలోనే విసిగా నియమితులైన మొదటి మహిళా విసిగా ఆచార్య రజని రికార్డు సొంతం చేసుకున్నారు. విసిగా తన హయాంలో మహిళా సాధికారికతకు, సామాజిక న్యాయానికి పెద్దపీట వేశారన్న ప్రశంసలు అందుకున్నారు. రిజిస్ట్రార్, ప్రిన్సిపాల్, అకడమిక్ అఫైర్స్, ఒఎస్‌డి, ఎస్ఒలతో పాటు పలు కీలక పోస్టుల్లో మహిళా అధ్యాపకులకు అవకాశం ఇచ్చారు. యూనివర్శిటీ ప్రగతిలో తనదంటూ ప్రత్యేక ముద్రను వేస్తున్నారు. అంతేకాకుండా వర్శిటీలోని అధ్యాపకులందరికీ పాలనాపరమైన కార్యక్రమాల్లో భాగస్వాములు చేశారు.



రాట్నంతో వడుకుతున్న మహిళలు

పొందూరు ఖాదీ ప్రపంచ ఖ్యాతి

దేశ వారసత్వ సంపదలో భాగంగా ప్రంచంలోనే పొందూరు ఖద్దరు వస్త్రాలు ప్రత్యేక గుర్తింపును సొంతం చేసుకున్నాయి. స్వాతంత్రోద్యమ కాలంలో ఈ ప్రాంతాన్ని సందర్శించే సమయంలో బాపూజీ ప్రశంసలే ఇక్కడి కళారూపానికి ప్రస్థానమైంది. ఖాదీ కళాకారుల నైపుణ్యమే సంస్థ అభివృద్ధికి దోహదపడుతుంది. జాతిపిత మహాత్మా గాంధీ మొదలుకొని అగ్రరాజ్యం అమెరికా మాజీ అధ్యక్షుడు బిల్ క్లింటన్‌తో పాటు ఎంతో మంది విదేశీ ప్రముఖులు, రాజకీయ నాయకులు, ప్రముఖ సినీనటులనే కాకుండా యువతను సైతం ఈ ఖాదీ వస్త్రాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. భారతీయ ఖాదీ విఫణిలో పొందూరు ఖద్దరుకు అగ్రస్థానం. పాశ్చాత్య పోకడలతో సాగుతున్న ప్రస్తుత ఆధునిక ప్రపంచంలో పోటీతత్వాన్ని తట్టుకుంటూ ఖద్దరు వస్త్రం నిలదొక్కుకుందంటే ఇక్కడి నేత కార్మికుల నైపుణ్యమే కారణమని చెప్పవచ్చు. ఆధునిక సంప్రదాయాలు, మారుతున్న అభిరుచులతో పొందూరు ఖద్దరు ప్రపంచ నలుమూలలా విస్తరించిందంటే ఖాదీ కార్మికుల కష్టార్జితమేనని చెప్పవచ్చు. పొందూరు ఖద్దరు అంటే మక్కువ చూపని వారుండరు. సుమారు ఏడు దశాబ్దాల క్రితం కుటీర పరిశ్రమగా మొదలై అందుబాటులో ఉన్న పరికరాలను వినియోగించుకుంటూ ఎన్నో కుటుంబాలకు జీవనాధారంగా నిలుస్తూ పొందూరుకు కీర్తి ప్రతిష్టలను తీసుకువస్తూ అగ్రస్థానంలో నిలిపింది.

– ప్రజాశక్తి, పొందూరు

- **దేశంలో ప్రత్యేక స్థానం**
- **2021లో లైఫ్‌టైం అచీవ్‌మెంట్ అవార్డు ప్రదానం**
- **పొందూరు ఖద్దరు తయారీపై వీడియో చిత్రీకరణ పోటీలు**

ఖాదీ వస్త్రాలను విక్రయిస్తున్న సిబ్బంది

1949 ఏప్రిల్ 1వ తేదీన ఆంధ్ర సన్నఖాదీ కార్మికాభివృద్ధి సంఘం ఆవిర్భవించింది. ఆచార్య వినోబాబావే 1955 అక్టోబరు 13న పొందూరులో ఆంధ్రాఫైన్ ఖాదీ కార్మికాభివృద్ధి సంఘం భవనానికి శంకుస్థాపన చేశారు. దేశ వ్యాప్తంగా అత్యున్నత ప్రమాణాలు గల సన్నఖాదీ ఇక్కడే అందుబాటులో ఉంది. దేశంలో సుమారు రెండు వేల సిర్టఫైడ్ ఖాదీ సంస్థలున్నప్పటికీ పొందూరు ఖాదీ పరిశ్రమ అగ్రస్థానంలో నిలుస్తుంది. తెలుగు సంప్రదాయానికి నిలువుటద్దలా నిలుస్తూ తన అస్తిత్వాన్ని నిలుపుకొంటుంది. దేశంలోని పలు మిల్లుల వస్త్రాల నుంచి పోటీని తట్టుకుంటూ తన మనుగడను సాగిస్తుంది.

దేశవ్యాప్తంగా ఆదరణ

పొందూరులో తయారయ్యే జమదానీ చీరలు, జరీ వజా కుప్పడం, బుటాజరీ కుప్పడం చాపులు, వివిధ రకాలైన షర్టింగ్‌లకు దేశమంతటా ఆదరణ ఉంది. ఈ రకాలు విదేశీయులను సైతం ఆకట్టుకుంటున్నాయి. జపాన్, స్వీటన్ నార్వే, డెన్మార్క్, అమెరికా, జర్మనీ తదితర దేశాలకు చెందిన నిపుణులు పలుమార్లు పొందూరులో పర్యటించి ఇక్కడి ఖాదీ వస్త్రాల తయారీ ప్రక్రియను చూసి అబ్బురపోయారు.

పారిశ్రామిక విప్లవం రాకముందు రాట్నంతో తీసిన దారంతో తయారైన వస్త్రాలకు ఎంతో ప్రాముఖ్యం ఉండేది. ఇక్కడ తయారయ్యే నూలు వస్త్రాలను ఈస్టిండియా కంపెనీ మచిలీపట్నం ఓడరేవు నుంచి ఇంగ్లాండ్, యూరప్ దేశాలకు ఎగుమతి చేసేది. ఇక్కడ నూలు వస్త్రాలు అప్పట్లోనే ఎంతో ఖరీదు కావడంతో రాజులు, సంపన్నులు మాత్రమే కొనుగోలు చేసి వినియోగించేవారు.

రూ.7 కోట్లకు పైగా టర్నోవర్

పొందూరులో 1971-72లో రూ.5లక్షల విలువైన వస్త్రాల సామర్థ్యంతో ఆంధ్రా ఫైన్ ఖాదీ కార్మికాభివృద్ధి సంఘం ఉత్పత్తులు ప్రారంభమయ్యాయి. ప్రస్తుతం ఏటా సుమారు రూ.3.04 కోట్లు విలువ చేసే ఉత్పత్తులు చేపడుతుండగా, విక్రయాలు రూ.4.66 కోట్లు పైగా జరుగుతున్నాయి. మొత్తం మీద ఏటా సుమారు రూ.7.70 కోట్లు పైగా టర్నోవర్ జరుగుతుంది. ఆంధ్రా ఫైన్ ఖాదీ కార్మికాభివృద్ధి సంఘం పరిధిలో దాదాపు 40 గ్రామాలకు చెందిన సుమారు వంద మంది నేత కార్మికులు, సుమారు వెయ్యి మంది వడుకు కార్మికులు ఉపాధి పొందుతున్నారు.

తయారీ విధానం

పత్తి నుంచి దారం తయారు చేస్తున్న మహిళా కార్మికులు

కొండ పత్తిని చేపముల్లుతో శుభ్రం చేయడం దగ్గర నుంచి రాట్నంపై దారం తీసి మగ్గంపై నేయడం వరకు వివిధ ప్రక్రియలన్నీ చేతితోనే చేయడం పొందూరు ఖాదీ విశేషం. పొందూరులో ఖాదీ కార్మికులు తమ ఇళ్ల వద్ద కుటీర పరిశ్రమగా పత్తి నుంచి దారం తయారు చేసే ప్రక్రియను చేపడతారు. ఇక్కడ నేత కార్మికులు ఇంటిల్లిపాదీ దారం తీసే వివిధ ప్రక్రియలను చేపడుతూ జీవనం సాగిస్తున్నారు. సంస్థే వీరికి కొండ పత్తిని విక్రయిస్తూ వీరి నుంచి దారం తీసిన చిలపలను కొనుగోలు చేస్తుంది. దారం తయారైన కౌంటు ఆధారంగా దాని ధరను నిర్ణయించి సంస్థ కొనుగోలు చేస్తుంది.

జిల్లాలో విక్రయ కేంద్రాలు

పొందూరు ఆంధ్రా ఫైన్ ఖాదీ కార్మికాభివృద్ధి సంఘం ఆధ్వర్యాన జిల్లాలో పొందూరు పట్టణంలో రెండు, రాజాం పట్టణంలో రెండు, శ్రీకాకుళం పట్టణంలో ఒకటి, పాలకొండ పట్టణంలో ఒకటి, మెళియాపుట్టి పట్టణంలో ఒకటితో పాటు, విజయనగరం జిల్లా చీపురపల్లి పట్టణంలో ఒకటి చొప్పున ఖాదీ వస్త్రాల విక్రయ కేంద్రాలు ఉన్నాయి.

తయారైన ఖాదీ వస్త్రాలు

పొందూరు ఖాదీ బాండార్

ఆంధ్రా ఫైన్ ఖాదీ కార్మికాభివృద్ధి సంస్థ

వస్త్రాన్ని నేస్తున్న కార్మికుడు

పొందూరు ఖద్దరుపై వీడియో చిత్రీకరణ పోటీలు

జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని గతేడాది ఆగస్టు 7వ తేదీన రాష్ట్ర చేనేత, జౌళి శాఖ పొందూరు ఖద్దరు వస్త్రాలు తయారీపై వీడియో చిత్రీకరణ పోటీలను చేపట్టింది. ఇందుకోసం రాష్ట్ర నలుమూలల నుంచి ఎంతో మంది ఉత్సాహంగా పోటీల్లో పాల్గొన్నారు.

ప్రభుత్వ ప్రోత్సాహంతో మరింత అభివృద్ధి

పొందూరు ఎఎఫ్‌కెకె సంఘం అభివృద్ధికి ప్రభుత్వ ప్రోత్సాహం ఎంతో అవసరం. ఒకప్పుడు ఇదే వృత్తిని జీవనాధారంగా స్వీకరించిన ఎందరో కార్మికులు ప్రస్తుతం సరైన జీవనోపాధి లేక గిట్టుబాటు కాకపోవడంతో ఈ వృత్తిని వదిలి వేరే వృత్తుల్లోకి వెళ్లిపోతున్నారు. కార్మికులకు ప్రభుత్వం తగినంత ప్రోత్సాహం అందించడం ద్వారా మరెందరో మరలా ఈ వృత్తిపై ఆకర్షితులయ్యే అవకాశం ఉందని తద్వారా సంస్థ మరింత అభివృద్ధి చెందుతుందని పలువురు పేర్కొంటున్నారు.

2021లో లైఫ్‌టైం అచీవ్‌మెంట్ అవార్డు

మాజీ ముఖ్యమంత్రి వై.యస్. రాజ శేఖర్‌రెడ్డి జయంతిని పురస్కరించుకుని పొందూరు ఆంధ్రా ఫైన్ ఖాదీ కార్మికాభివృద్ధి సంఘానికి 2021లో లైఫ్‌టైం అచీవ్‌మెంట్ అవార్డును ప్రకటించింది. ఖాదీ వస్త్రాలను, తయారీని ప్రోత్సహిస్తూ కార్మికులకు ఉపాధిని కల్పిస్తున్న ఎఎఫ్‌కెకె సంఘానికి ప్రభుత్వం గుర్తింపు నిచ్చింది. ఈ అవార్డు కింద రూ.10 లక్షలు నగదును స్వతంత్ర దినోత్సవం వేడుకల సందర్భంగా సంస్థకు అందజేశారు. ఈ మొత్తాన్ని సంఘం ఆవరణలో ఆరు దుకాణాలతో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టామని అధ్యక్ష, కార్యదర్శులు తెలిపారు.

కళ అంతరించి పోకుండా చూడాలి

పొందూరు ఖద్దరు ప్రపంచ ప్రఖ్యాతి గాంచింది. పొందూరు ఆంధ్రా ఫైన్ ఖాదీ కార్మికాభివృద్ధి సంస్థను గత ప్రభుత్వం లైఫ్‌టైం అచీవ్‌మెంట్ అవార్డుతో ప్రత్యేకంగా గుర్తింపు ఇచ్చింది. ప్రస్తుత ప్రభుత్వం ఖద్దరు ప్రాధాన్యతను తెలియజేసే విధంగా వీడియో చిత్రీకరణ పోటీలను నిర్వహించింది. పత్తి నుంచి దారం తయారయ్యే ప్రక్రియ పూర్తిగా చేతితో చేసే ఈ కళ అంతరించి పోకుండా కాపాడుకోవాల్సిన అవసరం ప్రభుత్వానికి ఉంది.

– గుంటుకు కామేశ్వర ప్రసాద్, అధ్యక్షులు, ఎఎఫ్‌కెకె సంఘం

ప్రభుత్వం ఆదుకోవాలి

గాంధీ సిద్ధాంతాలకు అనుగుణంగా నడుస్తున్న ఈ సంస్థను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలి. చేనేత, ఖద్దరును వేర్వేరుగా చూడాలి. ముఖ్యంగా ఖాదీవస్త్రాల పేరుతో గల నకిలీలను అరికట్టేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలి.

– దండా వెంకటరమణ, కార్యదర్శి, ఎఎఫ్‌కెకె సంఘం

ఆదర్శ స్మారకం... శాలిహుండం

శాలిహుండం కొండపై కాలచక్రం కట్టడం

ప్రజాశక్తి - శ్రీకాకుళం

గార మండలంలోని శాలిహుండం గ్రామం ప్రసిద్ధ బౌద్ధ క్షేత్రంగా విరాజిల్లుతోంది. వంశధార నది ఒడ్డున బౌద్ధ ఆరామాలు, శిథిలమైన దేవాలయాలు, అహ్లాదక రమైన ప్రకృతి అందాలతో ఈ ప్రాంతం పర్యాటక ప్రాంతంగా ఎంతో పేరు తెచ్చుకుంది. ఇక్కడ కనిపించే శిథిలాలు చాలా వరకు చివరి బౌద్ధ కాలానికి చెందినవిగా చెబుతున్నారు. ప్రత్యేక ఇటుక కట్టడాలు, అంతకంటే పురాతనమైనవిగా గుర్తించారు. వీటిని 1919లో గిడుగు రామ్మూర్తి పంతులు కనుగొన్నట్లు, ఎ.హెచ్. లాంగ్వార్ట్స్, టి.ఎన్.రామచంద్రన్, ఆర్.సుబ్రహ్మణ్యన్, తదితరులు తవ్వకాలు జరిపినట్లు సమాచారం. శల్య పేటికలు, నాలుగు స్థూపాలు, చైత్య గృహం, శిల్పాలు అప్పుడే పూర్తిగా బయటపడ్డాయి.. క్రీ.పూ. 2వ నుంచి 12వ శతాబ్దం వరకూ విస్తరించి ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు.

సమకూరనున్న అధునాతన సౌకర్యాలు

దేశంలో ప్రసిద్ధ బౌద్ధ క్షేత్రాల అభివృద్ధి అంచెలంచెలుగా జరుగుతున్న భాగంగానే ఇప్పుడు శాలిహుండం బౌద్ధ క్షేత్రంపై కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించింది. బుద్ధుని కొండపైకి వెళ్లేందుకు పక్కా రహదారులు, మ్యూజియం ముందు భాగంలో సుందరమైన పార్కు ఉన్నాయి. ఇప్పుడు కొత్తగా అత్యాధునిక సౌకర్యాలు రానున్నాయి. వైఫై, ఇంటర్నెట్ సౌకర్యం, ఎగ్జిబిషన్, లైటింగ్ ప్రదర్శనలు ఏర్పాటు చేయడమే కాక ప్రత్యేక క్యాంటీన్ సదుపాయం కల్పించనున్నారు. వీటన్నింటి నేపథ్యంలో ఈ ప్రాంతం మున్ముందు మరింతగా పర్యాటకులను, విదేశీ పర్యాటకులను ఆకట్టు కుంటుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.శాలివాహన చక్రవర్తుల పరిపాలనలో శాలిహుండం'గా పేరొందింది. ఈ కొండ వద్ద నిల్వ చేసిన బియ్యాన్ని సమీప కళింగపట్నం పోర్టు ద్వారా రంగూన్, బర్మా వంటి దేశాలకు ఎగుమతి చేశారనడానికి సాక్ష్యాలు న్నాయి. అపురూప కట్టడాలు.. చుట్టూ ఎనిమిది భాగాలుగా కట్టడాలు, మధ్యలో ఎత్తైన కాలచక్ర నిర్మాణం. దీనిపై సూర్యుని కిరణాలు పడే నీడ ఆధారంగా సమయాన్ని లెక్కించే వారు. ఈ నిర్మాణం ద్వారా నవగ్రహ ధ్యానం చేశారని కూడా చెబుతుంటారు. ఆరామాలు, స్థూపాలు, కాల్చిన ఇటుకల మధ్య రాతిమార్గం ఎంతో ఆకట్టుకుంటాయి. మ్యూజియం ఎదురుగా ఉన్న పార్కు ఆహ్లాదాన్ని పంచుతుంది.

అరుదైన పనితనానికి సజీవ సాక్ష్యం

ఈ క్షేత్రానికి బర్మా, సిలోన్ల నుంచి బౌద్ధ యాత్రికులు వచ్చేవారని చరిత్ర చెబుతోంది. ఇక్కడి కొండ మీద నుంచి చూస్తే వంశధార నది సముద్రంలో కలుస్తూ కనిపించే దృశ్యం ఎంతో మనోహరంగా ఉంటుంది. తక్షశిలలో కనిపించే అరుదైన శిల్పకళ, గచ్చుపని ఇక్కడ మనకు తారసపడతాయి. దక్షిణ భారతదేశంలోనే అరుదుగా కనిపించే పనితనానికి ఇక్కడికు డాలు సాక్ష్యాలు. బౌద్ధులు మహాయానం, హీనయానంగా వీడిపోయిన తరువాత శాలిహుండం మహాయాన పాఠశాలకు వేదికగా మారింది. బౌద్ధంతో పాటు సంస్కృతం కూడా బోధించేవారని తెలుస్తోంది. ఇక్కడి కప్పహుండీలో ఎప్పుడూ నీళ్లు కనిపిస్తుంటాయి.

మ్యూజియంలో పురాతన విగ్రహాలు

మ్యూజియంలో తవ్వకాల్లో దొరికిన పురాతన విగ్రహాలు అనేకం ఉన్నాయి. వీటిలో ధ్యాని బుద్ద. అపరాజిత వజ్రధరతార, విభిన్న రూపాల్లోని మరీచి విగ్రహాలున్నాయి. మూడు తలలతో కాళికా రూపంలో ఉన్న విగ్రహం కింది భాగాన ఏడు రథాలతో పయనించే సూర్యదేవుని విగ్రహం ఉంది. మ్యూజియం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల మధ్యలో తెరచి ఉంటుంది. ఎలాంటి నగదు చెల్లించ క్కర్లేదు. పిక్నిక్ సమయాల్లో శాలిహుండం కొండ సందడిగా ఉంటుంది.

ఇటుకలతో ఎత్తైన గోడల నిర్మాణం మధ్యలో రాతిమార్గం పడే నీడ ఆధారంగా సమయాన్ని లెక్కించే వారు. ఈ నిర్మాణం ద్వారా నవగ్రహ ధ్యానం చేశారని కూడా చెబుతుంటారు. ఆరామాలు, స్థూపాలు, కాల్చిన ఇటుకల మధ్య రాతి మార్గం ఎంతో ఆకట్టుకుంటాయి. మ్యూజియం ఎదురుగా ఉన్న పార్కు ఆహ్లాదాన్ని పంచుతుంది.

ఉద్యోగుల సమస్యలపై దృష్టిపెట్టాలి

ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధికి సమాన ప్రాధాన్యతను ఇస్తుంది. అభివృద్ధి వలన భవిష్యత్‌లో మంచి ఫలితాలు వస్తాయి. రాష్ట్రంలో ఉద్యోగులకు రావాల్సిన రూ.70 వేల కోట్ల బకాయిలు చెల్లించారు. ఇంకా రూ. 25 వేల కోట్ల బకాయిలు రావాల్సి ఉంది. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలపై దృష్టి పెట్టాలి. 12వ పే కమిషన్ ఏర్పాటు చేయాలి. ఉద్యోగులకు రావాల్సిన రాయితీలు అందజేయాలి. ఉద్యోగుల్లో అసంతృప్తి రాకముందే ప్రభుత్వం తేరుకోవాలి. లేదంటే ఉద్యోగవర్గాల్లో ప్రభుత్వంపై అసంతృప్తి వస్తుంది.

- హనుమంతు సాయిరాం,
జిల్లా ఎన్‌జిఒ అసోసియేషన్ అధ్యక్షులు

సూపర్ సిక్స్ హామీల అమలుకు ప్రాధాన్యం

ప్రజాశక్తి- శ్రీకాకుళం సిటీ

రాష్ట్రంలో టిడిపి, జనసేన, బిజెపితో కూడిన కూటమి ప్రభుత్వం సుపరిపాలన అందిస్తుంది. సూపర్ సిక్స్ హామీలకు ప్రాధాన్యతినిస్తోంది. త్వరలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తుంది. సాగునీటి సమస్య లేకుండా ముందుకు సాగుతుంది. గత విధ్వంస పాలన నుంచి ప్రజలకు విముక్తి కలిగించింది. జిల్లాలో ఉన్న సమస్యలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది. సాగునీరు, తాగునీరు, విద్య, వైద్యం వంటి అంశాలకు ప్రాధాన్యతనిస్తుంది. జనసేన అభివృద్ధి, సంక్షేమ పథకాలకు సంపూర్ణ మద్దతు ఇస్తుంది.

- పిసిని చంద్రమోహన్,
ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా జనసేన అధ్యక్షులు

అన్ని రంగాల్లో ప్రభుత్వం విఫలం

ప్రజాశక్తి- శ్రీకాకుళం సిటీ

రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైంది. రైతులకు రూ: 20 వేలు వ్యవసాయానికి సహాయం అందజేస్తామన్నారు. కనీసం అమలు చేయలేదు. సూపర్ సిక్స్ హామీలు గాలికి వదిలేశారు. 20 లక్షల ఉద్యోగాలు అన్నారు, హామీ మర్చిపోయారు. రాజకీయ కక్షలతో కాలం గడుపుతున్నారు. జిల్లాలో వంశధార, ఆఫ్‌షోర్ వంటి ప్రాజెక్టులు అసంపూర్తిగా వదిలేశారు. సాగునీటి ప్రాజెక్టులు మరమ్మతులు చేపట్టలేదు. శివారు భూములకు సాగునీరు అందటం లేదు. సంక్షేమ పథకాల్లో కోతలు అమలు చేస్తున్నారు.

- చాపర వెంకటరమణ, సిపిఐ జిల్లా కార్యదర్శి

హామీలు అమలు చేయాలి

ప్రజాశక్తి- శ్రీకాకుళం సిటీ

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం రెండింటిలోనూ విఫలమైంది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి పరిగణలోకి తీసుకోకుండా హామీలు ఇచ్చారు. సూపర్ సిక్స్ హామీలు నెరవేర్చలేక పోతున్నారు. నిరుద్యోగ సమస్య పెరుగుతుంది. స్వయం సహాయ సంఘాలు నిర్వీర్యం అవుతున్నాయి. మహిళలకు ఎప్పటికి ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తారో తెలియని పరిస్థితి కొనసాగుతుంది. జిల్లాలో అభివృద్ధి నిలిచిపోయింది. శివారు భూములకు సాగునీరు అందటం లేదు. రోడ్లు గోతులమయంగా మారాయి. జలజీవన్ మిషన్ పనులు నిలిచి పోయాయి. పూర్తిగా జిల్లా ప్రగతి కుంటుపడుతుంది. పాలనలో రాజకీయ జోక్యం పెరుగుతుంది. ఇది ప్రజాస్వామ్యానికి ప్రమాదం.

- కె.వి.ఎల్.ఎస్ ఈశ్వరి, డిసిసి ఉపాధ్యక్షులు

స్వాతంత్ర్య సమరంలో సిక్కోలు

ప్రజాశక్తి - శ్రీకాకుళం

బ్రిటీష్ వలస పాలన నుంచి భారతదేశం విముక్తి పొంది 65 ఏళ్ళు అయింది. నాటి త్యాగధనులంతా దాదాపుగా కీర్తిశేషులయ్యారు. తరం మారింది. తీరు మారింది. ఫలితంగా నాటి త్యాగాలతో సాధించుకున్న రాజకీయ స్వాతంత్ర్యానికి నేడు ముప్పు ముంచుకొచ్చింది. బ్రిటీష్ సామ్రాజ్యవాదుల కబంధహస్తాల నుంచి బయట పడిన భారతదేశం మళ్ళీ ఇప్పుడు అమెరికా సామ్రాజ్యవాదుల కబంధ హస్తాల్లోకి జారుకుంటోంది. నాటి వారసత్వ స్ఫూర్తితో దేశభక్తి, మతశక్తులు, మరో స్వాతంత్ర్యోద్యమానికి ముందుకు సాగే ప్రయత్నం చేస్తున్న శక్తులకు సంపూర్ణ సహకారం అందించాల్సిన సమయం ముందుకొచ్చింది. అలాంటి తరుణంలో నాడు జిల్లాలో సాగిన ప్రధాన ఘట్టాలను పాత్రధారులు, సూత్రధారులను స్మరించుకోవడం, నిరంతర కర్తవ్యంగా ఉండాల్సిన అవసరం ఏర్పడింది. జిల్లాకు సంబంధించి జాతీయోద్యమ చరిత్ర సమగ్ర గ్రంథరూపంలో ఇప్పటి వరకూ రాలేదు. ఇరవై ఏళ్ళ కిందట జిల్లాలోని స్వాతంత్ర్యోద్యమ నేతల చరిత్ర, జైలు జీవితాల గురించి, స్వాతంత్ర్యోద్యం మొదలు జిల్లా సంఘం రెండు భాగాలను ప్రచురణలను తీసుకొచ్చి మంచి ప్రయత్నం చేసింది. కానీ ఆ ప్రచురణలకు సమగ్రరూపాన్ని తీసుకురాలేకపోయింది. పింఛన్లు అందించేందుకు జాతీయోద్యమంలో కారాగార జీవితం అనుభవించిన వారి జాబితా మాత్రమే వెలుగుచూసింది. పోలీసుల నిర్బంధాలకు, చిత్రహింసలకు గురైన వారెందరో ఉన్నారు. ఉద్యమానికి వెన్నుదన్నుగా నిలిచి నేతల అజ్ఞాత జీవితాలకు సంపూర్ణ సహకారం అందించిన త్యాగధనుల కుటుంబాలు అనేకం ఉన్నాయి. జమిందారీ వ్యతిరేక పోరాటాలు రైతాంగ ఉద్యమాలు, జాతీయోద్యమంలో అంతర్భాగంగానే సాగాయి. సామాన్య ప్రజలను కదిలించాయి. తెలుగు ప్రజలు నివసించే జాతీయోద్యమ నాటి భౌగోళిక పరిస్థితులు జిల్లా ఆవిర్భావం నాటి భౌగోళిక పరిస్థితులకు స్వరూప స్వభావాలే మారిపోవడంతో సమాచార సేకరణలో నేటి జిల్లా భౌగోళిక పరిస్థితిని దాటాల్సి వచ్చింది.

నేటి శ్రీకాకుళం జిల్లాలో అత్యధిక భాగం ఒడిశాలోని గంజాం జిల్లాలో ఉండేది. ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలోని గంజాం జిల్లాలో ఇచ్ఛాపురం, సోంపేట, టెక్కలి పాతపట్నం, నరసన్నపేట శ్రీకాకుళం తాలుకాలుండేవి. ఆ తర్వాత కొంతకాలం ఉత్తర విశాఖ జిల్లాలో చేరాయి. 1950 ఆగస్టు 15వ తేదీన ఉత్తర విశాఖ జిల్లా నుంచి వీడి శ్రీకాకుళం కేంద్రంగా కొత్త జిల్లా ఏర్పడింది. 1979లో విజయనగరం జిల్లా ఆవిర్భావంతో శ్రీకాకుళం జిల్లా భౌగోళిక స్వరూపం మరోసారి మారిపోయింది.

1857 ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామం తర్వాత జాతీయోద్యమ స్వరూప, స్వభావాల్లో వచ్చిన మార్పు ఫలితంగానే 1885లో భారత జాతీయ కాంగ్రెస్ సంస్థ ఏర్పడింది. కాంగ్రెస్ సంస్థ శాఖలు దేశవ్యాప్తంగా విస్తరించాయి. అతివాదులు, మితవాదులకు తోడు వామపక్ష భావాలున్న వారూ ఆ సంస్థ రూపొందించే కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావడంతో శ్రీకాకుళం జిల్లాకు ప్రత్యేక స్థానం ఉంది. తొలి రోజుల్లో జాతీయోద్యమం కార్యక్రమాలు పట్టణాలకే పరిమితమయ్యాయి. 1905 విదేశీ వస్త్ర బహిష్కరణకు పిలుపు రావడంతో జిల్లాలోని పలు పట్టణాల్లో ప్రధానంగా నాటి తాలుకా కేంద్రాల్లో ప్రజలు తమ ఇళ్లల్లో ఉన్న విదేశీ బట్టలను రోడ్డుపై తగులబెట్టారు. ఆ పిలుపు దేశభక్తిని పెంచడంతో పాటు ప్రజలను భాగస్వామ్యం చేసింది. విదేశీ వస్త్ర బహిష్కరణ పిలుపు అమలు చేసిన వందలాది మందిపై బ్రిటీష్ పాలకులు కేసులు పెట్టి అరెస్టు చేశారు. జైళ్లలో పెట్టారు. ఆ కాలంలోనే స్వదేశీ వస్త్ర వినియోగం పిలుపుతోనే ఖాదీల బట్ట తయారీ ఒక ఉద్యమంలా సాగింది. పొందూరు, బొంతల కోడూరు, మెళియాపుట్టి, నరసన్నపేట, బుడితి, సోంపేట, తదితర ప్రాంతాల్లో ఖాదీ బట్ట ఉత్పత్తి, విశేష ఆదరణ కనిపించింది. నాటి కాంగ్రెస్ అగ్ర నాయకుల్లో ఒకరైన బిపిన్ చంద్రపాల్ బరంపురం నుంచి నేటి చెన్నై అయిన చెన్నపట్నం వరకూ జిల్లా మీదుగానే పర్యటించారు. దీంతో ఉత్తేజం చెందిన పలువురు చదువుకు స్వస్తి చెప్పి జాతీయోద్యమంలోకి వచ్చారు. స్వదేశీ వస్తువుల వ్యాపారాలు, స్వదేశీ విద్య ముఖ్యంగా తెలుగు బోధించే పాఠశాలలు మొదలయ్యాయి. బిపిన్ చంద్రపాల్ ప్రసంగంతోనే విజయనగరంలో విద్యనభ్యసిస్తున్న గరిమెళ్ళ సత్యన్నారాయణ ఉద్యమంలోకి వచ్చారు. సరుబుజ్జిలి మండలం గోనెపాడు అగ్రహారం ఆయన జన్మస్థలం. ఆయన రచించిన **మా కొద్దూ ఈ తెల్లదొరతనమూ దేవా...** గీతం ఆ రోజుల్లోనే ప్రాచుర్యం పొందింది. ప్రజల నోట వినిపించింది. నాడు విజయనగరం సంస్థానంలో ఉంటూ తెలుగుకు వెలుగు ప్రసాదించిన గురజాడ అప్పారావు 1910లోనే **దేశమును ప్రేమించుమన్న** అన్న గీతాన్ని అందించి జాతీయోద్యమానికి స్ఫూర్తినిచ్చారు. దక్షిణాఫ్రికాలో బారిష్టర్ చదువు పూర్తి చేసుకుని భారతదేశానికి గాంధీ తిరిగి వచ్చిన నాటికే దేశంలో జమీందారీ వ్యతిరేక పోరాటాలు రైతాంగ ఉద్యమాలు తీవ్రతరమయ్యాయి. 1917లో లెనిన్ నాయకత్వంలో జార్జ్ చక్రవర్తికి వ్యతిరేకంగా రష్యా సాధించిన విప్లవ ప్రభావం జాతీయోద్యమంపై పడింది. శ్రీకాకుళంలోనూ వందలాది మందికి స్ఫూర్తినిచ్చింది. ఆ తర్వాతనే కాంగ్రెస్ కోరుతున్నట్లు అణచివేసి ప్రతిపత్తి కాదు సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని కమ్యూనిస్టులు పిలుపునిచ్చారు. అప్పటికే జిల్లాలో వామపక్ష భావజాలం వ్యాపింపజేసి నేతలు ముందుకొచ్చారు. 1922లో మద్యపాన నిషేధం అమలు చేయాలని కాంగ్రెస్ పిలుపునిచ్చింది. కల్లు వ్యాపారాన్ని వేలం వేయాలని బ్రిటీష్ పాలకులు నిర్ణయించారు. వేలం పాటలు నిలిపివేయాలని జిల్లాలోనూ ఉద్యమం సాగింది. నిషేధాజ్ఞలు ఉల్లంఘించారన్న కారణంతో పలుచోట్ల పోలీసులు లాఠీఛార్జి జరిపారు. అరెస్టులు చేసి వారాల తరబడి జైల్లో పెట్టారు. 1920 నుంచి బరంపురం, నరసన్నపేట కేంద్రాలుగా ఉద్యమం సాగేది. విద్యాసంస్థలను వదిలి ఉద్యమంలోకి రావాలని జాతీయోద్యమ నాయకత్వం పిలుపునకు జిల్లా నుంచి మంచి స్పందన వచ్చింది. చదువులే కాదు ఉద్యోగాలు వదిలి వచ్చిన వారూ ఉన్నారు. అటువంటి వారిలో ఇచ్ఛాపురం నుంచి పుల్లెల శ్యామసుందరరావు, టెక్కలి నుంచి అట్టాడ కృష్ణమూర్తి, శ్రీకాకుళం నుంచి పూడిపెద్ద వెంకటరావు, మెళియాపుట్టి నుంచి దుక్క రాజన్నరెడ్డి, నరసన్నపేట నుంచి గరిమెళ్ళ సత్యన్నారాయణ, తదితరులున్నారు. మల్లా కృష్ణమూర్తి పంతులు, వరాహగిరి వెంకటగిరి (మాజీ రాష్ట్రపతి) నిష్టల సుబ్రహ్మణ్యం, సోమయాజులు, మరికొందరు న్యాయవాద వృత్తిని వదిలి జాతీయోద్యమ స్రవంతిలో కలిశారు. 1921 అక్టోబరులో ఆంధ్రా కాంగ్రెస్ ఆధ్వర్యంలో బరంపురంలో సభ జరిగింది. ఆ సభలో నేతలను జనం మధ్యన అరెస్టు చేయడానికి బ్రిటీష్ పాలకులు సాహసించలేకపోయారు. తిరిగి రైల్లో వస్తున్న సమయంలో ఆ సభకు అధ్యక్షత వహించిన గుంపల గూడేం జమీందార్‌ను దూసి రైల్వేస్టేషన్ చేరుకునే ముందుగా పోలీసులు అరెస్టు చేశారు. 1923 కళింగపట్నంలో జిల్లా రాజకీయ సభ జరిగింది.

ఆహ్వాన సంఘం అధ్యక్షులు కప్పగంతుల రామయ్య, బొలుసు సాంబమూర్తి, చెరకువాడ వెంకటనరసింహం వంటి వారు ఆ సభకు హాజరయ్యారు. అప్పట్లోనే బిపిన్ చంద్రపాల్ వందేమాతర ఉద్యమం జిల్లాను తాకింది. 1927లో జిల్లాలో గాంధీజీ పర్యటించారు. ఆనాడు ప్రధానంగా హరిజనోద్ధరణ పిలుపుతో వచ్చారు. అందుకోసం ధనం, బంగారాన్ని విరాళాలివ్వాలని గాంధీ పిలుపునిచ్చారు. విరాళాలు సేకరించారు. బొంతలకోడూరులో తయారవుతున్న సన్నఖాదీ బట్టను గాంధీ పరిశీలించారు. తిలారు, సారవకోట, పర్లాకిమిడి, మెళియాపుట్టి, పూండీ, పలాస, ఇచ్ఛాపురంలో పర్యటించారు. ఆ పర్యటనలో హజరిజనోద్ధరణకు వేల రూపాయలు అందించే వారి ఇళ్లకు వస్తానని ప్రకటించిన గాంధీ అలానే వెళ్లారు.

ఉప్పు సత్యాగ్రహం

గాంధీ పిలుపుతో జిల్లాలో ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని వందలాది మంది పోలీసుల నిర్బంధానికి గురయ్యారు. శిక్షలు వేయించి కడలూరు, తిరువేలు, బరంపురం జైళ్లలో పెట్టారు. 1930లో దండి సత్యాగ్రహంగా పేరుగాంచిన ఉప్పు సత్యాగ్రహంలో కోటబొమ్మాళి రైల్వేస్టేషన్ వద్ద టంకాల రంగన్న ఇంటి ముందు ఉప్పు తయారు చేసి, శాసనోల్లంఘనకు సిద్ధపడ్డారు. న్యాయవాది నిష్టల సోమయాజీ పంతులు, టంకాల వెంకటరాజు, అంధవరపు లక్ష్మణమూర్తి తదితరులు వందేమాతర గీతాన్ని ఆలపిస్తూ ప్రజలతో సముద్రానికి ఊరేగింపుగా వెళ్ళారు. సముద్రపు నీటిని తెచ్చి ఉప్పును పండించేందుకు ఉపక్రమించారు. 1930 ఏప్రిల్ 19న ఉన్నం రామలింగం మాస్టారి ఆధ్వర్యంలో నౌపడలో ఉప్పు కుప్పల లూటీకి సిద్ధమయ్యారు. ఆ లూటీ విషయాన్ని రామలింగం మాష్టారు, పుల్లెల శ్యామసుందరరావు, టిఎన్ గుప్త నరసన్నపేటలో బస చేసి ఉన్న గంజాం జిల్లా కలెక్టర్‌కు లిఖితపూర్వకంగా తెలియజేయడం జాతీయోద్యమ ప్రత్యేకత. దాంతో మరునాడు ఏం జరుగుతుందో అన్న ఆందోళనలో పెద్ద సంఖ్యలో ప్రజలు నౌపడ చేరుకున్నారు. బ్రిటీష్ పాలకుల వ్యతిరేక నినాదాలతో ఆ ప్రాంతం మార్మోగింది. రామలింగం మాష్టారు, న్యాయపతి నారాయణమూర్తి, పుల్లెల శ్యామసుందరరావు, అంధవరపు లక్ష్మణమూర్తి, ఊణ్ణ రామ్మూర్తి, టంకాల వెంకటరాజు, నిష్టల సోమయాజులు తదితరుల న్యాయకత్వాన ఉప్పు కుప్పలను కొల్లగొట్టడానికి ప్రజలు దేశభక్తి నినాదాలు చేసుకుంటూ బయలుదేరారు. మధ్యలో పోలీసులు అడ్డుపడి తుపాకులను ఎక్కిపెట్టినా ఎవరూ బెదరలేదు. అక్కడున్న పురాణం వేణమ్మ హాలులో చాలా మంది భోజనాలు చేశారు. పోలీసులకు భోజనం పెట్టడానికి నిరాకరించారు. దాంతో పోలీసులు రాయబారాలు నడిపారు. వారూ భారతీయులే గనుక సివిల్ డ్రెస్సుల్లో భోజనాలకు రావడానికి ప్రజలు అంగీకరించారు. అక్కడే సత్యాగ్రహం శిబిరం మొదలైంది. శిబిరంలో ఉన్న వారిని ప్రతిరోజూ పోలీసులు తమ వాహనాల్లో తీసుకుపోయి అప్పట్లో మెళియాపుట్టి అడవుల్లో విడిచిపెట్టి వచ్చేవారు. శిబిరం ఎక్కువ రోజులు సాగడంతో రాష్ట్రస్థాయి నేతలు వచ్చి అభినందిస్తూ ప్రసంగాలు చేసి వెళ్ళేవారు. కాకినాడ నుంచి వచ్చిన కమలాదేవి ప్రసంగిస్తూ పోలీసుల చర్యలపై విరుచుకుపడ్డారు. దాంతో ఆగ్రహించిన పోలీసులు విచక్షణారహితంగా లాఠీఛార్జి చేశారు. అయినా శిబిరాన్ని కొనసాగించి పండించిన ఉప్పును వేలం వేశారు. శిబిరం నిర్వహించినప్పుడు ప్రజలు బియ్యం, కూరగాయాలు ఇతర వంటసామాగ్రి అందించారు. ఆ శిబిరంలో గరిమెళ్ల సత్యన్నారాయణ పాల్గొని 'మాకొద్దీ తెల్లదొరతనమూ' అంటూ గేయాన్ని ఆలపించి ప్రజలను ఉత్తేజపరిచారు. 1930-34 మధ్యలో శాసనోల్లంఘన ఉద్యమం సాగింది. వందలాది మంది నిర్బంధాలకు గురయ్యారు. 1935లో బాబూ రాజేంద్రప్రసాద్, 1936లో జవహర్‌లాల్ నెహ్రూ ఈ ప్రాంతానికి రావడం జాతీయోద్యమానికి ఊపునిచ్చింది

జమిందారీ వ్యతిరేక పోరాటం

40వ దశకంలో జాతీయోద్యమంతోపాటు జమిందారీ వ్యతిరేక పోరాటం తీవ్రతరమైంది. 1937లో చారిత్రాత్మకమైన రైతు రక్షణయాత్ర ఇచ్ఛాపురం నుంచి మాద్రాసు వరకూ సాగింది. కామారెడ్డి సత్యనారాయణ, చలసాని ప్రసాదరావు, పుల్లెల శ్యామసుందరరావు, పుండరీకాక్షాచారి, గౌతు లచ్చన్న తదితరులు యాత్రకు నాయకత్వం వహించారు. జాతీయోద్యమం జరుగతున్న సమయంలో 1940 మార్చి 26, 27 తేదీల్లో తీవ్ర నిర్బంధాల మధ్య పలాసలో ఐదో అఖిలభారత కిసాన్‌సభలు జరిగాయి. సభకు రావాల్సిన నాయకులు, ప్రతినిధులు అజ్ఞాతవాసానికి వెళ్లారు. మహాసభ సందర్భంగా నిర్వహించిన ప్రదర్శనకు ప్రభుత్వం అనుమతివ్వలేదు. కిసాన్‌సభకు అధ్యక్షులుగా ఎన్నికైన రాహుల్‌సాంకృత్యాయన్‌ను అప్పటికే అరెస్టు చేశారు. ఆయన స్థానంలో గదర్ పార్టీ వ్యవస్థాపకుడు బాబాసాహెబ్ సింగ్ బక్సాన్‌ను ఎన్నుకున్నారు. ఆ సభలను నిర్బంధాల మధ్య పుల్లెల శ్యామసుందరరావు, గౌతు లచ్చన్న, మార్పు పద్మనాభం, చెంబాళం గవరయ్య, గానుగుల తరుణాచారి తదితరుల నాయకత్వంలో విజయవంతంగా నిర్వహించగలిగారు. కిసాన్‌సభ స్ఫూర్తితో మందస జమిందారీ పోరాటం తీవ్రతరమైంది. ఆ పోరాటంలో ముఖ్యపాత్ర పోషించిన మార్పు పద్మనాభం, గానుగుల తరుణాచారి, చెంబాళం గవరయ్యను పోలీసులు అరెస్ట్ చేసి కడలూరు జైల్లో పెట్టారు. అక్కడే వారు ఎ.కె గోపాలన్ సహచరులతో మార్క్సిజం ప్రాథమిక పాఠాలను వంటపట్టించుకున్నారు. జైలు నుంచి వచ్చిన తర్వాత మరింత ఉత్సాహంతో పోరాటాల్లో పాల్గొన్నారు. బ్రిటీష్ ప్రభుత్వ ఆజ్ఞలు పాటించరాదని, జమిందారుకు పన్నులు చెల్లించరాదని ప్రజలు నిర్ణయించుకున్నారు. పోలీసులు ఏడుగురుని అరెస్టు చేశారు. ఒకొక్కరికీ ఇద్దరు జామీనుగా రావాలని కోరినా గ్రామస్తులు తిరస్కరించారు. బేషరతుగా విడిచి పెట్టాలని డిమాండ్ చేశారు. అందుకు నిరాకరించిన పోలీసులు వారిని తీసుకుపోవడానికి సిద్ధం కాగా ప్రజలు అడ్డుకున్నారు. ఆగ్రహించిన పోలీసులు 1940 ఏప్రిల్ 1న కాల్పులు జరపడంతో వీరనారిగా పిలువబడుతున్న సాసుమాను గున్నమ్మతోపాటు గుంటబుడి మూడు, గొర్లె జగ్గయ్య, కర్రి కలిమాడు, గుంట చిననారాయణ మరణించారు. ఆ ఘటన తర్వాత పోలీసులు వందలాది మందిని అరెస్టు చేశారు. ఆ కేసులో 32 మంది ఏడాది జైలుశిక్ష అనుభవించారు. ఆ సమయంలోనే గౌతు లచ్చన్న అజ్ఞాతవాసంలోకిపోయి తోటాడలోని బెండి శ్రీరామ్మూర్తి ఇంటిలో ఉన్నారు. మందస కాల్పుల తర్వాతనే ఇచ్ఛాపురంలో పుల్లెల శ్యామసుందరరావును గృహనిర్బంధం చేశారు. 1940 జూన్ 16న గృహ నిర్బంధలోనే ఆయన మరణించారు.

క్విట్ ఇండియా ఉద్యమం

1942 ఆగష్టులో బొంబాయి జరిగిన అఖిల భారత కాంగ్రెస్ సభ క్విట్ ఇండియా ఉద్యమానికి పిలుపునిచ్చింది. అప్పటికే అజ్ఞాతంలో ఉన్న గౌతు లచ్చన్న జిల్లాలోనే కాదు రాష్ట్రంలో ఇతర ప్రాంతాల్లోనూ పర్యటించి ఉద్యమంలో పనిచేశారు. కిల్లి అప్పలనాయుడును కలిసి పోలీసులకు పట్టుబడిన తర్వాత 1945 వరకూ జైల్లోనే ఉన్నారు. 1942 సెప్టెంబరులో జిల్లాలో లుకలాపు లక్ష్మణదాసు, కొమ్మసరియాపల్లి కొండల్లో రహస్య సమావేశం జరిగింది. బొంబాయి సభ నిర్ణయాన్ని అమలు చేసేందుకు ఏర్పాటైన సమావేశానికి అప్పటికే అజ్ఞాతంలో ఉన్న గౌతు లచ్చన్న, కిల్లి అప్పలనాయుడు హాజరయ్యారు. పొట్నూరి సోంబాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో కాంగ్రెస్‌లోని అతివాదులు కీలక నిర్ణయాలు తీసుకునేలా చేశారు. ఒకే రోజున ఏకకాలంలో జిల్లాలోని వంతెనలను కూల్చాలని, ట్రెజరీలను కొల్లగొట్టాలని, తాలుకా ఆఫీసులు, పోలీస్‌స్టేషన్ల స్వాధీనం, పోస్టాఫీసుల లూటీ చేయడం వంటి విధ్వంసకర కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించారు. ఆయుధాలు సమకూర్చుకోవడానికి ప్లాన్ చేశారు. నిర్ణయాల అమలుకు సిద్ధమయ్యారు. శిల్లా రాజులరెడ్డి నాయకత్వాన వంద మంది యువకులు కళింగపట్నం పోస్టాఫీసుపై దాడి చేశారు. ఆ ఘటనలో 70 మందిపై పోలీసులు కేసులు పెట్టి జైలుకు పంపారు. బారువ వద్ద మిలటరీ ఉన్న రైలుపట్టాలను తప్పించారు. పలుచోట్ల ప్రభుత్వాస్తులను తగులబెట్టారు. ఆ పరిస్థితుల్లోనే లచ్చన్న, అప్పలనాయుడు పట్టుబడడంతో రాజమండ్రి కోర్టులో శిక్ష వేసి బళ్లారి జైలుకు తరలించారు. ఆ సమయంలోనే రెహమాన్, మల్లబెట్టి కృష్ణమూర్తిని ప్రభుత్వం అరెస్టు చేసి జైలుకు పంపింది. రెండో ప్రపంచ యుద్ధ సమయంలోనే నేతాజీ సుభాష్ చంద్రబోస్ జర్మనీ చేరుకుని హిందూఫౌజ్‌ను ప్రారంభించారు. అప్పటికే జిల్లావాసులు రంగూన్‌లో ఉన్నారు. బర్మా మీదుగానే ఇండియా రావడానికి నేతాజీ సిద్ధపడ్డారు. ఆయన రంగూన్‌లో చేసిన ప్రసంగాలకు ఉత్తేజం పొంది హిందూఫౌజ్‌లో చేరారు. అలా చేరిన వారిలో మడ్డు కృష్ణమూర్తి, తెప్పల నారాయణ తదితరులున్నారు. ఆ తర్వాత వారిని సింగ్‌పూర్ జైల్లో పెట్టారు. హిందూఫౌజ్‌లో చేరిన వారిలో నరసన్నపేట దరి హుస్సేన్‌పురానికి చెందిన లాలిశెట్టి అప్పారావు, బారువాకు చెందిన పోడిపల్లి సూర్యనారాయణ, మార్పు కృష్ణమూర్తి, మైలపల్లి సూర్యనారాయణ, చిన్నవెంటాపురానికి చెందిన బొడ్డేపల్లి సీతారాములు తదితరులు యుద్ధ ఖైదీలుగా పట్టుబడి శిక్షలు అనుభవించారు. 40వ దశకం చివరిలో విజయనగరం, పర్లాఖిమిడిలో విద్యనభ్యసిస్తున్న జిల్లాకు చెందిన అనేకమంది యువకులు కమ్యూనిస్టు ఉద్యమంలోకి వచ్చారు. చదువుకు స్వస్తి చెప్పి కార్యకర్తలుగా వచ్చిన వారూ ఉన్నారు. అలాంటి వారిలో గంతి రాజేశ్వరరావు, దారపు గోవిందరాజులు తదితరులు ముందుకొచ్చి ఉద్యమ నిర్మాణంలో పనిచేశారు.

మహిళల పాత్ర

జిల్లా ఉద్యమంలో మహిళల పాత్ర గుర్తించదగిందిగానే ఉంది. జిల్లాలో సాగిన అన్ని పోరాటాల్లోనూ వారికి భాగస్వామ్యముంది. నిర్భందాలకు, చిత్రహింసలకు గురైన వారున్నారు. జిల్లాలో గాంధీజీ చేపట్టిన హరిజనోద్ధరణ పర్యటనలో పలువురు మహిళలు తమ ఆభరణాలను విరాళంగా అందజేశారు. జమీందారీ వ్యతిరేక పోరాటాల్లో మహిళలు భాగస్వామ్యం ఎక్కువగా ఉంది. మద్యపాన నిషేధ ఉద్యమంలో కప్పగంతుల ఆదిలక్ష్మి ఉన్నారు. మందస జమీందారీ వ్యతిరేక పోరాటంలో గున్నమ్మ మరణించగా, ముందు నిలిచిన పున్నమ్మ జైలు జీవితం అనుభవించింది. నరసన్నపేటకు చెందిన టంకాల సుందరమ్మ అన్ని ఉద్యమాల్లోనూ ఉన్నారు. విదేశీ వస్త్ర బహిష్కరణలో నెల్లూరు కన్ననూరు జైలు జీవితం అనుభవించిన మహిళలున్నారు. జైలు జీవితం అనుభవించిన మహిళల పేర్లు మాత్రమే గ్రంథస్థమై ఉన్నాయి.

జాతీయోద్యమంలో వేల సంఖ్యలో పాల్గొనగా అతి కొద్ది మంది పేర్లే గ్రంథస్థమయ్యాయి. త్యాగధనులందరి పేర్లనూ ఈ వ్యాసంలో స్థలాభావం దృష్ట్యా పొందుపరచడం సాధ్యం కాలేదు. అనేక ఘటనలను పొందుపరచలేకపోయాం. శ్రీకాకుళం మున్సిపల్ మైదానంలో గిరిజనోద్యమకారుడు తాటిరాజును బ్రిటిష్ పోలీసులు ఉరి తీశారు. నాటి స్మృతి చిహ్నంగానే పలు గ్రామాల్లో వేస్తున్న తాటిరాజు వేషం కొనసాగుతోంది. ఆ యోధుని జీవితం చరిత్రలో నమోదు కాలేదు. జాతీయోద్యమ దీక్షతో కోర్టులు జరిమాన విధించినా చెల్లించకుండా శిక్షను అనుభవించిన త్యాగధనులు ఎందరో ఉన్నారు. జాతీయ ఉద్యమ లక్ష్యాలు ఆశయాలగానే మిగిలాయి. బహుళజాతి సంస్థలు, ప్రపంచబ్యాంకు, అంతర్జాతీయ ద్రవ్య సంస్థ రూపంలో ముందుకొచ్చిన అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా మరో స్వాతంత్ర్య పోరాటం సాగించాల్సిన కర్తవ్యం నేటితరం ప్రజల ముందుంది.

అభివృద్ధికి నోచని

గిరిజన గూడేలు

- సమస్యలు పరిష్కారం కాక ఇబ్బందులు పడుతున్న ఆదివాసీలు
- మౌలిక వసతులకు నోచుకోని గిరిజనులు
- సరిహద్దు సమస్యలు, భూముల ఆక్రమణ సమస్యలతో సతమతం
- ప్రభుత్వానికి పట్టని గిరిజనుల వేదన

ప్రజాశక్తి – శ్రీకాకుళం ప్రతినిధి

గిరిజన సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేస్తున్నామంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గొప్పలు చెప్తున్నా... క్షేత్రస్థాయిలో పరిస్థితులు చూస్తే అంతా డొల్లతనమే కనిపిస్తోంది. ఏజెన్సీ ప్రాంతంలో నేటికీ చాలా ప్రాంతాల్లో రోడ్డు సౌకర్యం లేని దుస్థితి నెలకొంది. తాగునీటి కోసం బోర్లపైనే ఆధారపడాల్సి వస్తోంది. గిరిజనులు పండించిన పంటలను వ్యాపారులు, దళారులు చాలా తక్కువ ధరకే కొనుగోలు చేస్తూ దోపిడీ చేస్తున్న పరిస్థితులు గిరిజన గూడేల్లో కనిపిస్తున్నాయి. వారసత్వంగా గిరిజనులు సాగు చేస్తున్న భూములను గిరిజనేతరులు ఆక్రమించుకుంటున్నా, వారికి రక్షణ కల్పించే 1/70 చట్టానికి దిక్కు లేకుండా పోయింది. పాలకులకు పట్టడం లేదు. తమ సమస్యలను చెప్పుకునేందుకు వినే నాథుడే కరువయ్యాడు. అధికార, ప్రతిపక్ష పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులను కలిసి వినతిపత్రాలను అందజేసినా ఫలితం కనిపించడం లేదు. గిరిజన ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలపై ఎపి గిరిజన సంఘం ప్రజా చైతన్య యాత్రలు చేపట్టి అనేక సమస్యలను గుర్తించింది. వాటి పరిష్కారం కోసం పలురూపాల్లో పోరాటాలు సాగిస్తోంది.

జిల్లాల పునర్విభజన ఆదివాసీలకు కొత్త సమస్యను తెచ్చిపెట్టింది. ఉమ్మడి శ్రీకాకుళం జిల్లాలో ఉన్న సీతంపేట ఐటిడిఎ పార్వతీపురం మన్యం జిల్లాకు తరలిపోయింది. సీతంపేట ఐటిడిఎ ఎప్పటి మాదిరిగానే తన పరిధిలోని మండలాలకు సేవలందిస్తుందని ప్రభుత్వం చెప్పినా, వాస్తవ పరిస్థితులు అందుకు విరుద్ధంగానే ఉన్నాయి. దీంతో జిల్లాలోని ఐటిడిఎ పరిధిలోని సబ్‌ప్లాన్ మండలాలు, గిరిజన ప్రభావిత మండలాల ఆదివాసీలను పట్టించుకునే వారే కరువయ్యారు. సీతంపేట కేంద్రంగా పనిచేస్తున్న ఐటిడిఎ, పార్వతీపురం మన్యం జిల్లాలో ఉండడంతో, జిల్లాకు చెందిన గిరిజనులు రెండింటికీ చెడ్డ రేవడిలా మారారు. గిరిజన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పథకాల అమల్లోనూ సమస్యలు తలెత్తుతున్నాయి. ఐటిడిఎ లేకపోవడంతో గిరిజనులు తమ సమస్యలను చెప్పుకునే వేదిక లేకుండా పోయింది. దీంతో ఏజెన్సీ ప్రాంతంలో అనేక సమస్యలు ముసురుకున్నాయి.

కనీస మౌలిక వసతులు కరువు

జిల్లాలో ఇప్పటికీ కొన్ని గిరిజన గ్రామాలు కనీస మౌలిక వసతులకు నోచుకోవడం లేదు. కొత్తూరు మండలం గొట్టిపల్లి, ఇరపాడు, మామిడిగూడ, కోతంగూడ తదితర గ్రామాల్లో సిసి రోడ్లు, డ్రైనేజీ సౌకర్యాలు లేవు. ఇరపాడును ప్రత్యేక పంచాయతీగా గుర్తించినా కార్యాలయానికి సొంత భవనం, అంగన్‌వాడీ, పాఠశాల ఏర్పాటు చేయలేదు. కొత్తూరు మండలం కోతంగూడ, ముల్లమామిడి గూడకు కనీసం రోడ్డు సౌకర్యమూ లేదు. అదేవిధంగా మందస మండలం బుడార్సింగి పంచాయతీ పాతకోటలో బోరు సౌకర్యం లేకపోవడంతో బావి నీళ్లపై ఆధారపడాల్సిన దుస్థితి నెలకొంది. టెక్కలిలో జక్కరపేటలో రోడ్లు, మంచినీటి సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారు.

గిరిజనుల భూములు ఆక్రమణ

తమ తాతలు, తండ్రుల నుంచి వారసత్వంగా సంక్రమించిన సాగు చేస్తున్న భూముల్లో గిరిజనులు వరి, కంది, జీడి, మామిడి పంటలను సాగు చేస్తున్నారు. అధికారులతో కుమ్మక్కై ఇవి తమ భూములంటూ గిరిజనేతరులు ఆక్రమించుకుంటున్న పరిస్థితి నెలకొంది. కంచిలి మండలం నౌగూడలోని 15 గ్రామాలకు చెందిన గిరిజనులు సుమారు 500 ఎకరాల్లో పలురకాల పంటలను సాగు చేస్తున్నారు. గిరిజనులకు పట్టాలు ఇవ్వడానికి ఇష్టపడని అధికారులు... సోంపేట, కంచిలికి చెందిన గిరిజనేతరులు, మాజీ సైనికోద్యోగుల పేరుతో పట్టాలు జారీ చేస్తూ వారికి తీవ్ర అన్యాయం చేస్తున్నారు. మందస మండలం కొండలోగాంలోనూ అవే పరిస్థితులు నెలకొన్నాయి. కొన్నిచోట్ల గిరిజనుల శ్మశాన స్థలాలను సైతం ఆక్రమించుకుంటున్నారు. మందస మండలం బలియాసాయి గ్రామంలో 1984లో అప్పట్లో ఐటిడిఎ అధికారులు గిరిజనులకు శ్మశానం కోసం ఐదెకరాల భూమిని కేటాయించారు. గిరిజనేతరుడు ఒకరు అవి తన భూములే అంటూ ప్రభుత్వ అధికారులతో సర్వే చేయించి ఆక్రమించుకున్నాడు.

పెత్తందారుల పాలనలో గిరిజన గ్రామాలు

జిల్లాలోని పలు గ్రామాల్లో అధిక శాతం గిరిజనులున్న పంచాయతీల్లో పెత్తందారులే పాలన సాగిస్తున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం 500 మంది జనాభా ఉన్న గిరిజన గూడేలను ప్రత్యేక పంచాయతీలుగా గుర్తిస్తామని ప్రభుత్వం ప్రకటించినా, కార్యరూపం దాల్చడం లేదు. పెత్తందారుల రాజకీయ పలుకుబడితో గిరిజన గూడేలు తమ పంచాయతీ నుంచి విడిపోకుండా అడ్డుకుంటున్న పరిస్థితి పలుచోట్ల నెలకొంది. మందస మండలం బుడార్సింగి పంచాయతీలో 19 గ్రామాలు ఉన్నాయి. వీటిలో 11 గ్రామాల్లో పూర్తిగా, మరో రెండు గ్రామాల్లో పాక్షికంగా ఎస్‌టి జనాభా ఉంది. ఎస్‌టి ప్రాంతాలకు కేటాయించిన నిధులను తమ గ్రామాలకు కేటాయించకపోవడంతో అభివృద్ధి జరగడం లేదని, కనీస సౌకర్యాలు కల్పించడం లేదనే ఆవేదన వారిలో నెలకొంది. పాతకోట కేంద్రంగా పంచాయతీని ఏర్పాటు చేయాలని చాలాకాలంగా గిరిజనులు కోరుతున్నా ప్రభుత్వం గానీ అధికారులు గానీ పట్టించుకున్న దాఖలాలు లేవు. జిల్లాలో ఐటిడిఎ ఏర్పాటు, ఏజెన్సీ గ్రామాలను ఐదో షెడ్యూల్‌లో చేర్చడం, 1/70 చట్టాన్ని పటిష్ఠంగా అమలు చేయడం ద్వారానే గిరిజనుల సమస్యలకు పరిష్కారం లభిస్తుంది. ఆ దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టాల్సి ఉంది.

నిర్వాసితుల గోడు పట్టదా?

పోర్టు కోసం సొంత ఇల్లు, భూములు, జీవనాధారమైన గెడ్డలు, తోటలు.. సర్వస్వం త్యాగం చేసిన నిర్వాసితులకు కొత్త ఊరిలో ఇబ్బందులు తప్పడం లేదు. కనీస సదుపాయాలు కూడా కల్పించకుండా వారిని ఆబరా గాబరాగా పునరావాస కాలనీకి తరలించారు. ఇప్పుడు తమ గోడు పట్టించుకునే వారే లేకపోవడంతో నిర్వాసిత కాలనీ వాసులు కుమిలిపో తున్నారు. తరతరాలుగా జీవిస్తున్న ఇళ్లు, భూములను.. వదులుకుని ఇక్కడ వచ్చి ఇక్కట్లు పడుతున్నామని మండలంలోని విష్ణుచక్రం గ్రామస్తులు ప్రభుత్వం తీరుపై మండిపడుతున్నారు.

ప్రజాశక్తి– సంతబొమ్మాళి

మండలంలోని మూలపేట పోర్టు నిర్మాణానికి భూములతో పాటు గ్రామాన్నే త్యాగం చేసిన విష్ణుచక్రం గ్రామస్తులు తమకు కేటాయించిన పున రావాస కాలనీలో కనీస స్థాయిలో కూడా మౌలిక వసతులు లేకపోవడంతో తీవ్ర ఆందోళన చెందుతున్నారు. తాగునీరు, మురుగు కాలువలు, మరుగుదొడ్లు నిరుపయోగంగా ఉండటం. ఇతర సమస్యలతో సతమతమవుతున్నారు. అధికారులకు ఎన్నిసార్లు విన్నవిస్తున్నా పట్టించుకోకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పోర్టు నిర్వాసిత గ్రామమైన విష్ణుచక్రం గ్రామానికి నౌపడలో పునరావాస కాలనీని ఏర్పాటు చేశారు. ప్రతి కుటుంబానికీ ఐదు సెంట్ల భూమి ఇచ్చారు. ఇందులో తాత్కాలిక షెడ్లను వేసుకొని జీవనం సాగిస్తున్నారు. 57 రేషన్ కార్డులు ఉండగా, 45 మందికి మాత్రమే తాత్కాలిక షెడ్లు ఏర్పాటు చేయడంపై మిగిలిన వారు అందోళన వ్యక్తంచేస్తున్నారు.

అధ్వానంగా ఉన్న విష్ణుచక్రం నిర్వాసిత కాలనీ

- మౌలిక వసతులు లేక ఇబ్బందులు
- సొంత ఊరిని వదిలి వచ్చి కష్టాలు

లాటరీ ద్వారా ప్లాట్లు కేటాయింపు

మూలపేట పోర్టు నిర్వాసిత కాలనీలో ఒకవైపు విష్ణుచక్రం మరోవైపు మూలపేట గ్రామానికి కేటాయించా రు. ముందుగా విష్ణుచక్రం గ్రామానికి లాటరీ ద్వారా ప్లాట్లు కేటాయించారు. కాలనీలో ఒకవైపు పనులు జరుగుతూ ఉండగానే పాత గ్రామాన్ని తొలగించారు. కాలనీలో వారికి కేటాయించిన ఐదు సెంట్ల స్థలంలోనే ఒక పక్కన తాత్కాలిక షెడ్లు నిర్మించారు. ఆ స్థలంలోనే షెడ్లులో నివాసం ఉంటూ ఇళ్ల నిర్మాణం చేసుకోవాలని అధికారులు సూచించారు. దీంతో వారికి మరికొంత కాలం ఇక్కట్లు తప్పవు.

రోడ్డు, కాలువలు, మరుగుదొడ్లు అన్నీ అస్తవ్యస్తమే

నిర్వసిత కాలనీలో మౌలిక వసతులు కొరవడంతో గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాగునీటి పథకం నిర్మాణంలో ఉండటంతో తలగాం నుంచి పైపులైన్ ద్వారా వస్తున్న నీరు ఎప్పుడు వస్తుందో తెలియక ఇబ్బందులు పడుతున్నారు. పునరావాస కాలనీలో ఎర్త్ ఫిల్లింగ్ పూర్తిస్థాయిలో చేయకుండా వదిలేయడంతో చిన్నపాటి వర్షాలకు నీరు నిల్వ ఉండి చెరువులను తలపిస్తున్నాయి. మురుగునీరు ప్రవహించేందుకు కాలువలు లేకపోవడంతో వాడుక నీరు ఎక్కడికక్కడే నిలిచిపోతోంది. దీంతో రోడ్డు బురదమయంగా తయారై దోమలకు నిలయంగా మారింది. మరుగుదొడ్ల నిర్వహణ లేకపోవడంతో నిరుపయోగంగా ఉన్నాయి. దీంతో కాలకృత్యాలు తీర్చుకోవడానికి ఆరు బయటకు వెళ్లాల్సిన పరిస్థితి వస్తోంది. రాత్రి వేళల్లో పాములు సంచరించడంతో బిక్కుబిక్కుమంటూ జీవనం సాగించాల్సి వస్తోందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నారు.

విద్యార్థులకు తప్పని ఇబ్బందులు

విష్ణుచక్రంలో చదువుకుంటున్న విద్యార్థులు ఇంకా పాఠశాల ఏర్పాటు చేయలేదు. సుమారు 30 మంది విద్యార్థులు ఉన్నారు. ప్రస్తుతానికి నౌపడలో చదివించుకోమని తర్వాత పాఠశాల ఏర్పాటు చేస్తామని అధికారులు చెబుతున్నట్టు తెలిపారు. శుభకార్యాలకు ఇబ్బందులు తప్పడం లేదు. నిర్మాణానికి అవసరమైన మెటీరియల్ వేసేందుకు రహదారి మార్గం అనువుగా లేదు. నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉన్న లింగూడు సచివాలయానికి వెళ్లడానికి ఇబ్బందులు పడుతున్నాం. రేషన్ కు వెళ్లాలన్నా ఇబ్బందులు తప్పడం లేదు. అన్ని అరకొర ఏర్పాట్లేనని వారు వాపోతున్నారు.

ఇంకా తేలని పరిహారం

గ్రామంలోని మరిడమ్మ తల్లి అలయానికి, అయ్యప్పస్వామి ఆలయానికి సంబంధించిన పరిహారం ఇంతవరకు చెల్లించలేదు. పోర్టు రైల్వే లైన్, రోడ్డు మార్గానికి మధ్యన ఉన్న 40 ఎకరాల గ్యాప్ ఏరియాకి ఇంతవరకు పరిహారం అందజేయలేదని గ్రామస్తులు చెబుతున్నారు.

డ్రైనేజీ వ్యవస్థ లేదు

పునరావాస కాలనీలో వసతులు లేవు. డ్రైనేజీ వ్యవస్థ లేక వాడుక నీటితో పాటు చిన్నపాటి వర్షాలకు ఎక్కడికక్కడే నీరు నిలిచిపోతోంది. ఇల్లు చుట్టూ నీరు చేరి బురదమయంగా మారుతోంది. ఈగలు, దోమలకు నిలయంగా మారడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. పునరావాస కాలనీలో ఆలయం నిర్మాణం చేపట్టాలి. ఇప్పటికైనా అధికారులు స్పందించాలి.

- గిన్ని శ్యామసుందరరావు, విష్ణుచక్రం

ఇబ్బందులు పడుతున్నాం

పునరావాస కాలనీలో వసతులు లేక ఇబ్బందులు పడుతున్నాం. మరుగుదొడ్లు నిరుపయోగంగా మారాయి, కాలకృత్యాలు తీర్చుకోవడానికి ఆరు బయటకు వెళ్లాల్సిన పరిస్థితి. మట్టి వేసి ఎత్తు చేయకపోవడంతో చిన్నపాటి వర్షాలకే ఇళ్ల చుట్టూ నీరు నిల్వ ఉండి చెరువులను తలపిస్తున్నాయి. అధికారులు స్పందించి సమస్యలు పరిష్కరించాలి.

- గిన్ని ముత్తమ్మ, విష్ణుచక్రం

తెలుగు దినపత్రిక
ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
చదవండి.. చదివించండి...
www.prajasakti.com

700+ Students Globally Certified
Join the Success Story!
24 Years of Excellence in CREATING ENGINEERS
An Autonomous Institution
Your Journey To
EXCELLENCE begins here...
*5 start ups incubated through
Aitam Rise Incubator
COURSES OFFERED
B.Tech M.Tech MBA MCA BBA BCA Diploma
Empowering Students with Industry-Ready Skills and Global Certifications.
State-of-the-Art Labs Established in Collaboration with NSDC:
VLSI Lab-Microsoft Lab-Autodesk Lab-Apple Lab-Schneider-Electric Lab-AR/VR Lab-
AICTE IDEA Lab at AITAM
Additive Manufacturing
Internet of Things (IoT)
Laser-Based Manufacturing
Subtractive Manufacturing
aitam
ADITYA INSTITUTE OF TECHNOLOGY AND MANAGEMENT
TEKKALI - 532 201, SRIKAKULAM DIST., A.P.
Cont. 9440195534
Counseling Code
ADIT
ADMISSIONS (2025-26)
OPEN
A/c Hostel Facility Available
100% ADMISSIONS
NSDC Centre for Future Skills now @aitam
1250 Placements offers
10.65 LPA HIGHEST PACKAGE
Service Now 215 students certified
₹60 Lakh Worth of Scholarships
Amazon Web Services (AWS) 280 certified professionals
Mongo DB 125 certifications Achieved
Sales force 90 future-ready experts
80% Placements
To Know More About Eligibility & Admissions Contact us
92466 57908, 92466 57913
Email: info@adityatekkali.edu.in
www.adityatekkali.edu.in

ప్రజాశక్తికి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
కేవలం 10రూ॥ ల ఖర్చుతో..
120km
ప్రయాణం చేయవచ్చు...
PLASMA X
Top Speed 65 kmph*
Motor Power 1500 w
Range upto 120 kms*
Acceleration 0-40 kmph in 7.5 secs
Top Speed 60 kmph*
Motor Power 2000 w (Peak)
Wheels 12" Tyres
Range 120 KM
Bziness XP
Quantum eScooters
HK AGENCIES
పెద్దపాడు రోడ్, సూరిబాబు కాంప్లెక్స్,
రఘురాం ఆగ్రో వర్క్స్ ఎదురుగా, శ్రీకాకుళం.
ఫోన్: 9676761433, 9985992777
పి. హరిక్రిష్ణ, మేనేజింగ్ పార్టనర్

ప్రజాశక్తి
45వ
వార్షికోత్సవ శుభాకాంక్షలు
"ప్రతి అక్షరం - ప్రజల పక్షం"
అనే నినాదంతో ప్రజల సమస్యలపై
నిరంతరం పోరాడుతున్న
ప్రజాశక్తి దినపత్రికకు
45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు...
శ్రీ గొండు శంకర్ గారు
ఎమ్మెల్యే,
శ్రీకాకుళం నియోజకవర్గం
తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు -శ్రీకాకుళం నియోజకవర్గం